Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 86, పేజీలు - 12

ఆదివారం, జూన్ 11, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



# బీజేపీపై అస్త్ర సన్యాసం

## బీజేపీకి మైనస్‌గా కేసీఆర్ తీరు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కొన్ని తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇప్పటి వరకు మూడు జిల్లాల్లో పర్యటించారు. ఈ సంరర్భంగా బహిరంగా సభలు నిర్వహించారు. ఈ సభల్లో ఎక్కడా భారతీయ జనతా పార్టీ ప్రస్తావన తీసుకు రాలేదు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలో మాట్లాడుతూ 'ప్రధాని నరేంద్రమోదీగారు' అంటూ గౌరవంగా సంబోధించారు. కాంగ్రెస్‌ను బంగాళా ఖాతంలో కలుపుదాం అని పిలుపునిస్తున్నారు కానీ బీజేపీని పల్లెత్తు మాట అనడం లేదు.

### బీజేపీ నేతల్లో టెన్షన్

ఒక్కసారిగా మారిన కేసీఆర్ వైఖరి తెలంగాణ బీజేపీ నేతలను టెన్షన్ పెడుతోంది. కేసీఆర్ ఏదో కుట్ర చేస్తున్నారని గొణుక్కుంటున్నారు. కానీ పైకి ఏమీ అనలేని పరిస్థితి. తెలంగాణలో బీజేపీకి బాగా హైప్ రావడానికి ప్రధాన కారణం కేసీఆర్. అదే పనిగా టార్గెట్ చేసి తెలంగాణలో బీజేపీనే ప్రధాన ప్రత్యర్థి అనే భావన ఎక్కువ ఎక్కువగా పంపించారు. ఉపఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లోనూ బీజేపీనే టార్గెట్ చేశారు. ఫలితంగా బీజేపీ బీఆర్ఎస్ మధ్య పోటీ జరుగుతున్న వాతావరణం ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ మూడో పక్షంగా మారిపోయింది. రెండు పార్టీలు హోరాహోరీ తలపడుతూంటే కాంగ్రెస్‌ను ఎవరూ పట్టించుకోలేదు. అందుకే బీజేపీ ఎదుగుదలలో కేసీఆర్ పాత్ర ఉందని చెబుతూ ఉంటారు.

### మారిన సీన్

ప్రస్తుతం తెలంగాణలో పొలిటికల్ సీన్ మారింది. బీజేపీపై యుద్ధం ప్రకటించి హఠాత్తుగా ఎందుకు అస్త్ర సన్యాసం చేశారు. బీజేపీని విమర్శించడం లేదు. ఆ పార్టీని పల్లెత్తు మాట అనడం లేదు. ఓ వైపు బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందాలని ప్రచారం మరో వైపు బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని కాంగ్రెస్ విమర్శలు చేస్తూండటంతో చేరికలు కూడా లేకుండా పోయింది. కారణం ఏదైనా కేసీఆర్‌కు పోయేదేమీ లేదు. కానీ బీజేపీకి మాత్రం ఇప్పటి వరకూ వచ్చిన హైప్ అంతా కరిగిపోతోంది.

### అంతుచిక్కని కేసీఆర్ వ్యూహం

మొన్నటి వరకు బీజేపీని బంగాళాఖాతంలో కలుపుదాం అని పిలుపునిచ్చిన కేసీఆర్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీని పట్టించుకోవడంలేదు. ఇప్పుడు దృష్టి మొత్తం కాంగ్రెస్‌పై పెట్టినట్లు కనిపిస్తోంది. కూతురు కవిత ఢిల్లీ లిక్కర్ స్కాంలో చిక్కుకోవడం, త్వరలో అరెస్ట్ ఉండే అవకాశం ఉందన్న ప్రచారం నేపథ్యంలోనే కేసీఆర్ బీజేపీతో రాయబేరానికి వెళ్లినట్లు తెలుస్తోంది. బీజేపీ

మిగతా 8లో

# కేంద్రానికి రెజ్లర్ల అల్టిమేటం

- సమస్యలు తీరితేనే ఏషియన్ గేమ్స్‌లో ఆడతాం
- మానసికంగా కుంగిపోయామన్న రెజ్లర్లు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వానికి రెజ్లర్లు అల్టిమేటం జారీ చేశారు. లైంగిక వేధింపుల కేసులో బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోకపోతే.. ఈ ఏడాది జరిగే ఏషియన్ గేమ్స్‌ను బాయ్‌కాట్ చేస్తామని స్పష్టం చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే పోటీల్లో పాల్గొనేదే లేదని

మిగతా 8లో

# ఏపీలో పాలనను గాలికొదిలేసిన జగన్ సర్కార్

- శ్రీకాళహస్తి బహిరంగ సభలో జేపీ నడ్డా ప్రసంగం
- ఏపీలో ల్యాండ్ స్కాం, లిక్కర్ స్కాం జరుగుతోందని ఆరోపణలు
- శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయని విమర్శలు
- ఏపీకి మోదీ ఏంచేశారో రాష్ట్ర నేతలు వివరించాలన్న నడ్డా



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆరోపించారు. రాష్ట్రంలో ల్యాండ్ స్కామ్, లిక్కర్ స్కామ్ జరుగుతోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శ్రీకాళహస్తిలో బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జేపీ నడ్డా మాట్లాడుతూ ఏపీలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా లోపించాయని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పరిపాలనను పూర్తి గాలికి వదిలేసిందన్నారు. అనేక ప్రాజెక్టులకు రాష్ట్ర వాటా ఇవ్వడం పోవడం వల్లే పనులన్నీ నిలిచిపోయాయని నడ్డా విమర్శించారు. ఇక, ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పుడూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేయరని జేపీ నడ్డా అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలను బాధ్యతాయుత పాలిటిక్స్ వైపు మళ్లించారని తెలిపారు. దేశమంతా అభివృద్ధి జరగాలనే విధానం వైపు ప్రధాని మోదీ మొగ్గు చూపారని పేర్కొన్నారు. పేదలు, ఎస్సీలు, రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మోదీ ప్రధాన మంత్రి అయ్యే నాటికి దేశంలో విద్యుత్ లేని గ్రామాలు 19 వేలు ఉండేవని వివరించారు. ఇవాళ దేశంలో విద్యుత్ సౌకర్యం లేని గ్రామమే కనిపించదన్నారు. గతంలో 59 గ్రామాలకు

మిగతా 8లో

# వాళ్లిద్దరి వల్లే ఏపీ బొక్క బోర్లా పడింది

- ఏపీపై మరోసారి మంత్రి హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు
- జగన్, చంద్రబాబుపై పరోక్ష విమర్శలు



సంగారెడ్డి (ప్రశ్న న్యూస్) మంత్రి హరీశ్ రావు మరోసారి ఏపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంతకముందే ఏపీ గురించి మంత్రి హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. మళ్లీ ఇప్పుడు కూడా అదే రకంగా కామెంట్లు చేసి మరో వివాదానికి తెరలేపారు. ఇద్దరు నేతల వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బొక్కబోర్లా పడిందంటూ చంద్రబాబు, జగన్‌మోహన్ రెడ్డిపై పరోక్షంగానే కీలక వ్యాఖ్యలు చేశారు. వాళ్లది ప్రచారం ఎక్కువ పని తక్కువ అని కేసీఆర్‌ది మాత్రం చేతల ప్రభుత్వం అంటూ చెప్పుకొచ్చారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఓ సీఎం ఉండేవారని ఆయన హైటెక్ హైటెక్ అంటే, మరొకరు మాట్లాడితే సుపరిపాలన అంటూ హడావిడి చేశారని ఎద్దేవా చేశారు. వాళ్లిద్దరి వల్లే ఏపీ పరిస్థితి ఈరోజు ఇలా మారిందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డిలో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవంలో మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక లాంటి రాష్ట్రాలకు వెళ్లి చూస్తే కేసీఆర్ ప్రభుత్వ గొప్పతనం తెలుస్తుందని చెప్పుకొచ్చారు. కొత్త రాష్ట్రం అయినా మంచి పాలన అందించి తెలంగాణ ప్రజలను తలఎత్తుకునేలా చేశారని తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తోన్న పథకాలను కేంద్రం కాపీ కొడుతోందంటే ఎంత మంచి పాలన అందజేస్తున్నామో అర్థం చేసుకోవచ్చుంటున్నారు. తెలంగాణ వస్తే మళ్లీ నక్సలైట్ల రాజ్యం వస్తుందని హైదరాబాద్ మొత్తం కర్ఫ్యూతోనే ఉంటుందని రాష్ట్రమంతా చీకటిమయం

మిగతా 8లో

# డిసైడింగ్ ఓట్ బ్యాంక్ పై జగన్ పట్టు

## - చంద్రబాబు మౌనం వెనుక ఇదేనా కారణం.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. వరుస నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం పైన ఉద్యోగులు గుర్రుగా ఉన్నారనే అభిప్రాయంతో ఉన్న ప్రతిపక్షాలకు షాక్ ఇచ్చారు. ఒకే ఒక్క కేబినెట్ భేటీతో ఉద్యోగులను తన వైపు తిప్పుకున్నారు. ఉద్యోగుల డిమాండ్ల మీద మద్దతిస్తూ మాట్లాడిన ప్రతిపక్షాలు తాజా నిర్ణయాల తరువాత స్పందించ లేదు. నిర్ణయాలు వ్యతిరేకించ లేదు. ఉద్యోగ సంఘాల నేతలు సీఎం జగన్ పై ప్రశంసలు కురిపించారు.

### ఉద్యోగులపై జగన్ నిర్ణయాలు

ముఖ్యమంత్రి జగన్ అన్ని వర్గాలను దగ్గర చేసుకొనే ప్రయత్నాలు ముమ్మరం చేసారు. అధికారంలోకి వచ్చిన సమయం నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఓట్ బ్యాంక్ లపైన గురి పెట్టారు. అన్ని పథకాల అమల్లో నూ ప్రాధాన్యత ఇచ్చారు. అందునా అన్ని పథకాలు మహిళలకే అమలు చేస్తున్నారు. నవరత్నాలు మహిళలకే అందిస్తున్నారు. రైతులకు ప్రత్యేక పథకాలతో వారిని తన వైపు తిప్పుకున్నారు. ఈ నాలుగేళ్ల కాలం లో కరువు రాకపోవటం ముఖ్యమంత్రికి కలిసొచ్చింది. ఇప్పుడు ఉద్యోగుల పైన ఫోకస్ చేసారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ఒక్క కేబినెట్ సమావేశంలో నిర్ణయాలతో పరిష్కార మార్గం చూపించారు. తాజాగా తీసుకున్న నిర్ణయాల పైన ఉద్యోగ సంఘాల నేతలు

మిగతా 8లో

# రైతులను ఆదుకోవడానికి ఆలోచనలు ఉన్నాయి

- రాజంపేట నియోజకవర్గంలో లోకేశ్ పాదయాత్ర
- 122 రోజులు పూర్తి చేసుకున్న లోకేష్ యువగళం
- 11 కిమీ పాటు లంకమల అభయారణ్యంలో నడిచిన లోకేశ్
- అట్లూరు క్రాస్ వద్ద లోకేశ్ కు స్వాగతం పలికిన బద్వేలు నేతలు



బద్వేలు (ప్రశ్న న్యూస్) టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర బద్వేలు నియోజకవర్గంలో శనివారం ఉత్సాహంగా సాగింది. 122వ రోజు యువగళం పాదయాత్ర రాజంపేట

# అబ్బాయ్‌కి షాకిచ్చిన బాబాయ్

- కీలక పదవికి మొండిచేయి



ముంబై (ప్రశ్న న్యూస్) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) చీఫ్ శరద్ పవార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా తన కూతురు సుప్రియా సూలే, సీనియర్ నేత ప్రఫుల్ పటేల్ ను నియమించారు. పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ ప్రకటన చేశారు. ఈ సమయంలో

మిగతా 8లో

# భూమి సమస్యలను పరిష్కరించే బ్రహ్మాస్త్రం ధరణి

## - కేటీఆర్ నోట కేసీఆర్ మాట



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భూమి సమస్యలను పరిష్కరించే బ్రహ్మాస్త్రం ధరణి వెబ్ సైట్ అని తెలంగాణ ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య ధరణి వెబ్ సైట్ పై ఆరోపణలు, సవాళ్ల పర్వం కొనసాగుతోంది. ఈ క్రమంలో ధరణి వెబ్ సైట్ గురించి సీఎం కేసీఆర్ చెప్పిన మాటల్ని మంత్రి కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఈ-గవర్నెన్స్‌లో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు.

హైదరాబాద్ హైటెక్స్‌లో జీహెచ్ఎంసీ వార్డు అధికారులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌజ్ కే పరిమితం అవుతారని, ప్రజల్ని కలవడం లేదనే విమర్శలపై కేటీఆర్ స్పందించారు. ప్రజాప్రతినిధులు ఉద్యోగ వ్యవస్థ విఫలమైనప్పుడే ఏ సమస్య అయినా తన వరకు వస్తుందని కేసీఆర్ చెప్పారని కేటీఆర్ ప్రస్తావించారు. పరిపాలనలో సంస్కరణలు తీసుకొచ్చి, అన్ని వర్గాల వారి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం

మిగతా 8లో

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

## - సర్వేల ఆధారంగా టిక్కెట్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. ఇందుకు కర్ణాటకలో మంత్రి పదవి దక్కించుకున్న బోసురాజు మంచి ఉదాహరణ అన్నారు. ఆరు

మిగతా 8లో

# అధ్యక్ష బాధ్యతల నుంచి బండి అవుట్.?

### బీజేపీలో ఏం జరుగుతోంది.?





హైదరాబాద్ / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో బీఆర్ఎస్ ను ఎదుర్కొనేందుకు అవలంబించాల్సిన వ్యూహంపై గత కొద్ది నెలలుగా ఢిల్లీ బీజేపీ అగ్రనేతలతో జరుగుతున్న చర్చలు ఒక కొలిక్కి వచ్చాయి. బండి సంజయ్‌ను నాయకత్వ బాధ్యతల నుంచి తప్పించి బయటి నుంచి వచ్చిన ఈటల రాజేందర్, డీకేఅరుణ వంటి నేతలకు పార్టీ సారథ్యం అప్పగించి ఎన్నికల బరిలో ఉధృతంగా దిగితేనే రాష్ట్రంలో బీఆర్ఎస్ కు

మిగతా 8లో

# దగాపడ్డ అన్నదాత

### ఆరుగాలంపంట అత్తెసరు ధరకు
### రూ.1600 క్వింటాలుకు
### అమ్ముకుంటున్నరైతు
### చేతులెత్తేసిన ప్రభుత్వం
### అధికారులు మిల్లర్లు కుమ్మక్కు



మంథని( ప్రశ్న న్యూస్) అకాల వర్షాలు అధికారుల అలసత్వం ప్రభుత్వం చేతగానితనం రైతులు బంగారం లాంటి చేతికొచ్చిన పంటను అత్తెసరు ధరకు బహిరంగ మార్కెట్ లో దళారులకు అమ్ముకుంటున్నారు. క్వింటాలుకు 1500 నుంచి 1600 వరకు రైస్ మిల్లర్లకు బ్రతిమాలి ఇచ్చుకునే పరిస్థితి దాపురించింది. చీడపీడలను, అతివృష్టి, అనావృష్టిని తట్టుకొని తాను తినక దేశానికి ఆహారాన్ని అందిస్తున్న అన్నదాత పరిస్థితి రోజురోజుకు తీసికట్టు నాగం బొట్లు అన్న చందంగా తయారైంది. వర్షాకాలం నెత్తి మీదకు తరుముకొస్తుండడంతో రైతులు దిక్కు తోచని దీన పరిస్థితిలో అమ్మబోతే అడవి కొనుకొనబోతే కొరవి అన్న విధంగా రాని కాడికి రాయి అని బంగారం లాంటి కష్టార్జితాన్ని మిల్లర్లకు అప్పగించి తమ దీనస్థితికి ఎవరిని ఏమనాలో తోచక దిగాలు పడుతున్నాడు. అష్ట కష్టాలకోర్చి రాజనాలు పండించిన రైతులకు దాన్యం కొనుగోలు కేంద్రాలు శాపంగా పరిణమించాయి. మంథని మండలంలో 32 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇవి కూడా ఇక్కడి ప్రారంభం నత్తకు నడక నేర్పించిన చందంగా నెల రోజులపాటు ప్రారంభోత్సవాలకే పరిమితమైంది. ప్రారంభోత్సవాల తాత్సారంవల్ల ధాన్యం ఒక్కసారిగా కొనుగోలు



కేంద్రాలకు చేరింది. ఒక దశలో ధాన్యం పోసుకోవడానికి స్థలం లేక రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ప్రాథమిక సహకార వ్యవసాయ పరపతి సంఘం త్వరితగతిన కాంటాలు నిర్వహించకపోవడంతో రైతులు బలగం సినిమాలో లాగా పిట్టకు పెట్టిన పక్షికి ఎదురుచూసినట్టు కళ్ళల్లో వత్తులు వేసుకుని చూశారు. అరిష్టాలు గట్టెక్కి కాంటాలు పెట్టిన సమయంలో తరుగు పేరిట బస్తాకు 4 కిలోలు, క్వింటాలుకు 8 కిలోల వరకు తీసి తమను దగా చేస్తున్నారని రైతులు ఆందోళనకు దిగారు. అదే సమయంలో ప్రకృతి పగబూని వడగళ్ళ వాన రూపంలో దాపురించి పంట పొలాలు నేల కొరగగా కల్లాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. బాలారిష్టాలు దాటి పంట అంతా మార్కెట్ యార్డుకు చేరగా మరోసారి వడగళ్ల వాన రైతులపై విరుచుకుపడి బక్క రైతు వెన్ను విరిచింది. ధాన్యం



కల్లాల్లో వరద పాలై రైతులు కన్నీరు మున్నీరయ్యారు. కాంటాలు త్వరగా సాగుతున్న తరుణంలో కాలి చుట్టూ పై రోకలి పోటులా లారీల కొరత ఏర్పడింది. రైతులు మూడోసారి రోడ్డెక్కి ఆందోళన చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్టిఏ అధికారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది, పీఏసీఎస్ సిబ్బంది రహదారిపై మకాం వేసి వచ్చిన లారీని వచ్చినట్లు ఆపి లారీలను సమకూర్చారు. ఇక్కడే రైస్ మిల్లర్లు సిండికేట్ గా ఏర్పడి
తమ ప్రణాళికలు రూపొందించుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం అలాట్ చేసిన రైస్ మిల్లులకు ధాన్యం తరలించగా తమ వద్ద స్థలం లేదని అన్ లోడింగ్ కు మిల్లర్లు మోకాలు అడ్డుపెట్టారు. రైతులకు అడుగడుగున ఆటంకాలు సృష్టిస్తూ కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, మిల్లర్లు కుమ్మక్కై రైతులను ముంచేందుకు ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నారన్ విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ చేతగానితనంతో రైతులు వ్యవసాయం చేయాలంటేనే వెనకడుగు వేసే పరిస్థితి నెలకొని ఉంది. పంటలు వేస్తే ఒక బాధ వేయకుంటే ఒక బాధ అనే విధంగా రైతుల పరిస్థితి తయారైంది. ప్రభుత్వం ముందుచూపుతో రైతులకు విత్తనాలు మొదలుకొని ఎరువులు, పురుగు మందులు,రైతు బంధు తదితర ఏర్పాట్లను సకాలంలో ధాన్యం కొనుగోలు వరకు ముందస్తు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

## 5 కిమీ నడిచిన కూడ అందని కనీస ఉపాధి హామీ దినసరి కూలి.

### వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా కార్యదర్శి బూడిద గణేష్.



మంథని( ప్రశ్న న్యూస్) ముత్తారం మండల కేంద్రం నుండి 5 కిమీ దూరంలో అడవిలో నడుస్తున్న ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం బృందం కాలినడకన వెళ్లి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ.ఉపాధి కూలీలు ముత్తారం మండల కేంద్రం నుండి పొను 5 కిలోమీటర్లు రాను 5 కిలోమీటర్లు మొత్తం 10 కిలోమీటర్లు కాలినడకన నడుస్తూ మండుటెండల్లో పనిచేసిన శ్రమకు తగ్గ దినసరి కూలీ పడడం లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొలతల వాళ్ళనే ఉపాధి కూలీలకు దినసరి కూలి పడడం లేదని అన్నారు. రోజురోజుకు కూలీల సంఖ్య తగ్గిపోతుందని దీనికి కారణం కేంద్ర ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు. కూలీలకు వేసవికాలం చార్జీలు, ట్రావెలింగ్ చార్జీలు ఇవ్వడం లేదని పని ప్రదేశంలో నీటి సౌకర్యం, మెడికల్ కిట్టు, అందుబాటు లేవని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మెట్లను, గ్రూప్ లను ఏర్పాటు చేయాలనీ,పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని, అదేవిధంగా ముత్తారం గ్రామానికి పర్మినెంట్ గా ఫీల్డ్ అసిస్టెంట్ ను నియమించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కూలీలు అంత కలిసి ఐక్య ఉద్యమాలు చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు బీమక్కా,చిన్న లక్ష్మి,కిష్టయ్య ,ధర్మారాజు ,రామస్వామి ,బీమయ్య తదితర కూలీలు పాల్గొన్నారు.

## మంథని కోర్టులో మెగా లోక్ అదాలత్



మంథని (ప్రశ్న న్యూస్) మంథని కోర్టు హాలులో మెగా లోకాదాలత్ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు లోక్ అదాలతో కు హాజరైన వారిని ఉద్దేశించి మెజిస్ట్రేట్, లోక్ అదాలత్ చైర్మన్ భారతి పలు న్యాయ సంబంధమైన విషయాలపై మాట్లాడారు.ఈ సందర్భంగా భార్య భర్తల మధ్య వివాదం ఒకదాన్ని పరిష్కారం చేసి కేసును మినిస్ట్రీస్ స్వాతి గౌడ్ కొట్టి వేశారు. అలాగే మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్ మంథని యూనియన్ బ్యాంకులో వన్ టైం సెటిల్మెంట్ కింద అప్పును తగ్గించి సెటిల్మెంట్ చేసిన మెజిస్ట్రేట్ భారతి

## నూతన ప్రభుత్వ పాఠశాల ను ప్రారంభించిన దాతలు.

### ప్రభుత్వ పాఠశాలలో నే నాణ్యమైన విద్య



శంషాబాద్.(ప్రశ్న న్యూస్) దాతల సహకారంతో నిర్మించిన నూతన పాఠశాల.భవనాన్ని పిల్లో ని గూడా గ్రామం లో దాతలు గ్రామ సర్పంచ్ తదితరులతో కలిసి ప్రారంభించారు.శంషాబాద్ మండల పరిధి లోని పిల్లో నీ గూడ.గ్రామం లో గత కొన్ని నెలల క్రితం ప్రభుత్వ పాటశాల దాతలు స్వయంగా.నిధులు.కేటాయించి పాఠశాల భవన నిర్మాణం చేపట్టారు.ఆ భవనం కాస్తా పూర్తి కావడం తో శనివారం గ్రామ సర్పంచ్ తదితరులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పిల్లోనిగూడ గ్రామ లో ఇండియా రౌండ్ టేబుల్ సమావేశం చైర్మన్ అభిషేక్ దనుక . మయూరి దనుక . అనుప్ గోయల్ . కిరణ్ పాస్వాల్. రోషిని అడికా. సందీప్ రెడ్డి. నిషిమ. జోగర్ గ్రామ సర్పంచ్ బుచ్చమ్మ తో సమావేశంనిర్వహించారు. పాటశాల. పరిస్థితుల పై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ రాధాకృష్ణ ఉప సర్పంచ్ కృష్ణ . అంగన్వాడి టీచర్ అనిత పంచాయతీ కార్యదర్శి భాస్కర్ మహిళా అధ్యక్షురాలు రాఘవ . వార్డ్ మెంబర్స్ పి సుధాకర్. భాగమణీ. అనసూయ. స్కూల్ చైర్మన్ యాదయ్య. పార్టీ నాయకులు కే నరసింహా జుర్కి రమేష్ పటేల్ . బి వెంకటేష్. కే మహేష్. వెంకటయ్య. గోపాల్ కిష్టయ్య. శంకరయ్య. మల్లయ్య. సత్తయ్య. కరోబార్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## రషీద్ గూడా లో ఘనంగా వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రారంభం.

### పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజాప్రతినిధులు.





శంషాబాద్ ( ప్రశ్న న్యూస్) మండల పరిధిలోని రషీద్గూడా లో వీరాంజనేయ స్వామి దేవాలయ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. శంషాబాద్ మండల పరిధిలోని రషీద్గూడా గ్రామంలో శనివారం వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రారంభం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీలు ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ గారు, అధ్యక్షులు చంద్రారెడ్డి , కొలను మహేందర్ రెడ్డి , దవణాకర్ గౌడ్ , మోహన్ రావు , రవి, సతీష్ గారు, ఎం మహేందర్ రెడ్డి ,బుచ్చి రెడ్డి , శ్రీకాంత్ గౌడ్ , జగన్మోహన్ రెడ్డి గ, మల్లారెడ్డి మరియు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈనెల 12 నా మెదక్ పట్టణంలో 2కె రన్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 12 న సోమవారం మెదక్ ప ట్ట ణ ం లో తెలంగాణ2కెరన్నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు,యువజన క్రీడల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ 2 కె సోమవారం ఉదయం సరిగ్గా 6 గంటలకు రాం దాస్ చౌరస్తా నుండి బయలుదేరి ఇందిరాగాంధీ స్టేడియం వద్ద ముగుస్తుందని అన్నారు. అక్కడ చిన్నపాటి సభ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇట్టి ర్యాలీలోప్రజాప్రతినిధులతోపాటుక్రీడాకారులు,వ్యాయమఉపాధ్యాయులు, యువజన సంఘాలు, యువత, అధికారులు, వివిధ శాఖల సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసువలసినదిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## నేడు ఘన్సిమియా గూడ కు బీఎస్పీ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ కుమార్ రాక

### గోల్డ్ స్టోన్ బాధితుల సమస్యలు వినడానికి
### బీఎస్పీ నాయకులు రచమల్ల జయసింహ



శంషాబాద్ (ప్రశ్న న్యూస్) నేడు అనగా ఆదివారం బీఎస్పీ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్.ఘాన్సీమియా గూడా.గ్రామానికి రానున్నారని రాజేంద్ర నగర్ బీఎస్పీ అధ్యక్షులు రాచమల్లు జయసింహ అన్నారు. శంషాబాద్ పురపాలక పరిధి లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జయసింహ .మాట్లాడుతూ నేడు ఆదివారం ఉదయం 11 గంటలకు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఘాన్సీమియా గూడ లోని రైతులు గోల్స్టోన్ సంస్థ వల్ల ఎదురుకుంటున్న భూముల సమస్యలు తెలుసుకోవటానికి వస్తున్నారు అని అన్నారు. ఆ తరువాత మీడియా సమావేశంలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సమస్యల పై మాట్లాడటం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలి అన్నారు.



## ధర్మా రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




శంషాబాద్ (ప్రశ్న న్యూస్) రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మైలార్ దేవులపల్లి టిఆర్ఎస్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని ఉప్పరపల్లి డివిజన్లో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మైలార్ దేవులపల్లి డివిజన్ అధ్యక్షులు పో రెడ్డి ధర్మారెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని రాజధాని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలుగుచెరువు మహేష్ ప్రేమ్ గౌడ్ రాఘవేంద్ర యాదవ్ గుమ్మడి కుమార్ జాన్ పాల్ దేవి తదితరులు పాల్గొన్నారు.



## రామాయంపేట బంద్ కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

### రెవెన్యూ డివిజన్ ఏర్పాటయ్యే వరకు ఆందోళనలు చేస్తాం
### తెలంగాణా పీసీసీ ప్రతినిధి మ్యాడం బాలక్రిష్ణ




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) రామాయంపేట 48 గంటల పట్టణ బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఉంటుందని,రామాయంపేట కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ప్రకటించేంత వరకు ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళనలు చేపడుతామని తెలంగాణా పీసీసీ ప్రతినిధి మ్యాడం బాలక్రిష్ణ ప్రకటించారు. ఈ మేరకు ఆయన శనివారంనాడు రామాయంపేట బంద్ కు మద్దతు తెలుపుతూ జరిగిన ర్యాలీలో పాల్గొని విలేఖర్లతో మాట్లాడుతూ రామాయంపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దివంగత టంగుటూరి అంజయ్యను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రిని చేసిందన్నారు. ఆయన ప్రాతినిథ్యం వహించిన అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఎత్తేసిన పాలకులు, రామాయంపేటను మరింత అన్యాయం చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలను అర్హత లేకున్నా రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేశారని ఆరోపించారు. రామాయంపేట పట్టణ మనోభావాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నా పాలకులను గద్దె దించితేనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు అధికార పార్టీ నేతలను నిలదీయడానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రమేష్ రెడ్డి, పోచమ్మల అశ్విని, దోమకొండ యాదగిరి, సురేష్ నాయక్, నరేష్, శంకర్ గౌడ్, నవత్ రాజు, %హ% వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నర్సింగ్ మండల అధ్యక్షులు గోవర్ధన్, చిన్న శంకరంపేట్ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, శేరిపల్లి ఎంపీటీసీ గొండ స్వామి, రామాయంపేట కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు డాకి స్వామి, చింతల స్వామి, దండు శివ కుమార్, అల్లాడి వెంకటేష్, బోట్ల బాబు, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు నాగేందర్, శ్రీకాంత్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాయిలర్ పేలి ముగ్గురికి గాయాలు



ఓజిలి ( ప్రశ్న న్యూస్) ఓజిలి మండలం పెద్ద పరియ గ్రామ సమీపంలో ఉన్న నెల క్యాస్ట్ ఓ ప్రైవేట్ కంపెనీలో శనివారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు బాయిలర్ పేలి ముగ్గురికి గాయాలయ్యాయి. ఓజిలి పోలీసులు తెలిపిన వివరాలు మేరకు బాయిలర్ లో పేరుకుపోయిన చెత్తను తొలగించే క్రమంలో అక్కడే పనిచేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందినా గుర్వబెస్ర, రాజేంద్ర సింగ్ , వికాష్ వారన్, అను ముగ్గురు వ్యక్తులు డ్యూటీ నిమిత్తం పై కంపెనీ లో బాయిలర్ లోని చెత్తను తీస్తున్నాసమయంలో ప్రమాదవశాత్తు బాయిలర్ పేలి ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆ ప్రైవేట్ కంపెనీ సిబ్బంది సొంత అంబులెన్స్ లో చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేస్తున్నారు. ఓజిలి ఎస్ ఐ డి ఆదిలక్ష్మి నెల కాస్ట్ కర్మాగారంలోకి వెళ్లి సమాచారాన్ని సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


# సంపాదకీయం

## బిగ్ ప్లాన్ లో బీజేపీ, కాంగ్రెస్

2024 ఎన్నికలకు బీజేపీ బిగ్ ప్లాన్ సిద్ధం చేసుకుంటోంది. అటు కాంగ్రెస్ విపక్షాలను ఒక్కటి చేసే పనిలో బిజీగా ఉంది. అయితే...బీజేపీ ప్లాన్ కాస్త భారీగా ఉన్నట్టుగానే తెలుస్తోంది. దేశంలోనే అత్యధిక ఎంపీ సీట్‌లు ఉన్న యూపీపై స్పెషల్ ఇంట్రెస్ట్ పెడుతోంది కాషాయ పార్టీ. యూపీలో 80 ఎంపీ స్థానాలున్నాయి. ఇక్కడి ఓటర్లను ప్రసన్నం చేసుకుని అత్యధిక సీట్లు సాధిస్తే బీజేపీకి పట్టు దొరుకుతుంది. అందుకే...ఇక్కడ కుల సమీకరణలపై దృష్టి పెట్టింది. ఓబీసీ ఓటర్లను ఆకట్టుకోవాలని భావిస్తోంది. అందుకు తగ్గ బ్రహ్మాస్త్రం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే ఓబీసీ వర్గానికి చెందిన కీలక నేతలు, ఓటర్లతో ప్రత్యేకంగా చర్చించనుంది. బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ వర్గంలో వెనకబడిన వాళ్లకు సంక్షేమ ఫలాలు అందేలా వ్యూహాలు రచించనుంది. వీటితో పాటు ఓబీసీ మోర్చా నేతృత్వంలో "థాంక్యూ మోదీ" కాన్ఫరెన్స్ ఏర్పాటుచేయనుంది. యూపీలోని మొత్తం 17 మున్సిపల్ కార్పొరేషన్లలో ఈ కాన్ఫరెన్స్ నిర్వహించాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది. అన్ని జిల్లాల్లోనూ విస్తృతంగా ప్రచారం చేస్తూ...ఓబీసీ ఓటర్లకు దగ్గరవ్వాలని బీజేపీ భావిస్తోంది. బీజేపీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించనున్నారు కార్యకర్తలు. ఓబీసీ వర్గానికి చెందిన డాక్టర్లు, సాధువులు, సైంటిస్ట్‌లు, ఆఫీసర్లు, టీచర్లు..ఇలా అందరితోనూ చర్చలు జరిపి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనుంది. ఓబీసీ కాన్ఫరెన్స్‌లో మోదీ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించడంతో పాటు ఈ వర్గ ప్రజలకు ఉన్న హక్కులపైనా అవగాహన కల్పించనుంది. నీట్ ఎగ్జామ్‌లో ఓబీసీ విద్యార్థులకు 27% రిజర్వేషన్‌లు కల్పిస్తామని హామీ ఇవ్వనుంది. అంతే కాదు. మోదీ కేబినెట్‌లోనూ ఓబీసీ నేతలే ఎక్కువ మంది ఉండేలా జాగ్రత్త పడనుంది. ప్రస్తుత మోదీ కేబినెట్‌లో 35% మంది ఈ వర్గానికి చెందిన వాళ్లే కావడం గమనించాల్సిన విషయం. జూన్ 14 నుంచి 20వ తేదీ వరకూ ఈ మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని హైకమాండ్ రెడీ అవుతోంది. కర్ణాటక ఎన్నికల తరవాత బీజేపీ ఆత్మపరిశీలనలో పడింది. అటు ఆర్‌ఎస్‌ఎస్ కూడా బీజేపీకి కీలక సలహాలిచ్చింది. ఫలితంగా..అధిష్ఠానం అప్రమత్తమైం ఇప్పటి నుంచే ఓటర్లను ప్రసన్నం చేసుకోవాలని చూస్తోంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బీజేపీకి కీలక సలహా ఇచ్చింది. "ఆత్మపరిశీలన" చేసుకోండి అని సూచించింది. అంతే కాదు. లోకల్‌గా క్యాడర్ పెంచుకోకుండా ఏ రాష్ట్రంలోనైనా గెలవడం కష్టమేనని తేల్చి చెప్పింది. ప్రధాని నరేంద్ర మోదీ చరిష్మా, హిందుత్వ రాజకీయాలు అన్ని చోట్లా పని చేయవని స్పష్టం చేసింది. ఎన్నికల్లో గెలవడానికి ఇవి మాత్రమే సరిపోవని వెల్లడించింది. ఆలోచనా విధానాన్ని మార్చుకోవాల్సిన అవసరాన్నీ గుర్తు చేసింది. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం సాధించడానికి గల కారణాలనూ ప్రస్తావించింది ఆర్‌ఎస్‌ఎస్ .కర్ణాటకలో బీజేపీ జాతీయ రాజకీయాల గురించి పదేపదే ప్రస్తావించిందని చెప్పిన ఆర్‌ఎస్‌ఎస్..కాంగ్రెస్ పూర్తిగా స్థానిక సమస్యలపై దృష్టి పెట్టిందని వివరించింది. కాంగ్రెస్ ఘన విజయం సాధించడానికి ఇదే కారణమని తెలిపింది. ఇక్కడ కుల రాజకీయాలతో ఓట్లు రాబట్టుకోవాలని చూశారని...కానీ కర్ణాటక ఓటర్లు దాన్ని పెద్దగా పట్టించుకోలేదని స్పష్టం చేసింది సంఘ్. మరో వైపు కాంగ్రెస్ సీనియర్ నేత,స్టార్ క్యాంపెయినర్ ప్రియాంక గాంధీ 2024 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండనున్నారు. విశ్వసనీయ వర్గాలు ఇదే విషయం చెబుతున్నాయి. సీనియర్ నేతలంతా సమావేశమయ్యాక...హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సోనియా గాంధీ ఈ నిర్ణయాన్ని ప్రకటించినట్టు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి బదులుగా...ఆమె విస్తృతంగా ప్రచారం చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తున్నారట. దేశవ్యాప్తంగా స్టార్ క్యాంపెయినర్‌గా ఆమె ప్రచారం చేస్తారట. కేవలం యూపీలో ప్రచారానికి పరిమితం కాకుండా..రాజ్యసభలోనూ ఆమె ఎంట్రీ ఇస్తారని తెలుస్తోంది. హిమాచల్ ప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎంపీగా ఆమెకు హైకమాండ్ అవకాశం కట్టబెడతారని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని ఓ రాజ్యసభ ఎంపీ రాజీనామా చేయడం వల్ల ఆ సీటుని భర్తీ చేసేందుకు ప్రియాంక గాంధీకి అవకాశమివ్వనుంది అధిష్ఠానం. ఎన్నికల్లో పోటీ చేస్తే..ప్రచారంపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టడం సాధ్యం కాదని భావిస్తోంది హైకమాండ్. అయితే..కొందరు నేతలు మాత్రం "ప్రియాంక గాంధీ పోటీ చేస్తే బాగుంటుంది" అన్న అభిప్రాయం వ్యక్తం చేసినట్టు సమాచారం. యూపీ ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచీ ఆమె తప్పుకుంటారని మరో సమాచారం. కాంగ్రెస్‌కి గెలిచే అవకాశం ఉన్న రాష్ట్రాల్లో ఆమె భారీ ఎత్తున ప్రచారం చేయనున్నారు. అమేథీ నియోజకవర్గంపై ఏ మాత్రం ఇంట్రెస్ట్ చూపించడం లేదు కాంగ్రెస్. అంతే కాదు. అసలు అక్కడ ఏ అభ్యర్థినీ నిలబెట్టకూడదని నిర్ణయం తీసుకున్నట్టు కూడా తెలుస్తోంది. ప్రధాని అభ్యర్థిని ప్రకటించకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించాలని కాంగ్రెస్ భావిస్తోంది. అలా అయితే...మిత్రపక్షాలకూ ఎలాంటి ఇబ్బంది ఉండదని కొందరు సలహా ఇచ్చారట. చాలా రోజులుగా ప్రియాంక గాంధీ తన క్యాంపెయినింగ్ స్టైల్ మార్చేశారు. గతంలో కన్నా చాలా వాడిగా విమర్శలు చేస్తున్నారు. మోదీ సర్కార్‌పై మండి పడుతున్నారు. గతేడాది జరిగిన గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో హిమాచల్‌లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఈ విజయం వెనక ఉన్నది ప్రియాంక గాంధీయే అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కీలక నేతలందరితోనూ కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రజల్ని ఆకట్టుకున్నారు. బీజేపీ నేతలు పదేపదే "పరివార రాజకీయాలు" అని విమర్శిస్తున్నా...అందుకు తగ్గ కౌంటర్ ఇస్తూ వస్తున్నారు ప్రియాంక గాంధీ. ముఖ్యంగా ప్రధాని మోదీని టార్గెట్ చేసుకుని గట్టిగానే బదులు చెబుతున్నారు.

# కవయిత్రికి కవిరత్న బిరుదు

- పేరు:ఎస్.కె. అమీనా కలందర్
- లిలిపుట్టిన తేదీ: 30
- లిజన్మ స్థలం:గుడి మల్క పుర్
- విద్యార్హతలు:డిగ్రీ బీ కామ్
- తల్లిదండ్రులు:సలీమా బేగం. (లేట్)బీమహమ్మద్ ఖాజా (లేట్)
- భర్త:కలందర్ (జర్నలిస్ట్)
- సంతానం:మహ్మద్ అయాజ్ (ఒక బాబు)
- నివాసం:హైదర్ నగర్,జేఎన్టీయూ,కూకట్ పల్లి,హైదరాబాద్





- రచనలు:కథలు,కవితలు,పంచపదులు రాయడం,వందకు పైగా కవితలు, 106 పంచ పదులు రాశాను. లిహాబీ:చదరంగం ఆడటం, పాటలు పాడటం.
- సాహిత్య సేవ:జై భారత్ సేవాసమితి సమూహం అడ్మిన్ గా సాహిత్య సేవలు చేస్తున్నాను.(అమ్మానాన్నల గుర్తుగా ఏర్పాటు చేసిన ఈ సముహంలో సాహితి సేవలు నేనే స్వయంగా నిర్వహించి ప్రోత్సాహక ప్రశంస పత్రాలు అందిస్తున్నాను) లిఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఉత్సవ కమిటీ సంయుక్త అధ్వర్యంలో జాతీయ స్థాయి కవితా పోటీలు నిర్వహించాను.

లిలిసుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నవ భారత నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కవి సమ్మేళనం చేశాను.

అమ్మనాన్నల గుర్తింపుగా అనాధ ఆశ్రమాలు,వృద్ధాశ్రమాలలో అన్న దాన కార్యక్రమాలు,ఒంటరిగా నిరాశ్రులై పుత్ పాత్ పై కాలం గడిపే వారికి అన్నదానం,పళ్లు పంపకాలు చేస్తూ ఉంటాను.

**వృత్తి- జర్నలిస్ట్**

ప్రవృత్తి:కవయిత్రి,రచయిత్రి,సంఘ సేవకురాలు




మీరు సాధించిన విజయాలు :3వ తరగతిలోనే జన్మభూమి కార్యక్రమంలో పాటల పోటీ,ఉపాన్యాస పోటీలలో మండల స్థాయిలో మొదటి బహుమతి అందుకున్నాను.

లిలి7వ తరగతిలో గ్రంథాలయ వారోత్సవాల్లో ఉపన్యాస పోటీల్లో పాల్గొని నాటి ఎమ్మెల్యే పులి వీరన్న చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నాను.

లి9,10 తరగతుల్లో జన్మభూమి వారోత్సవాల్లో నృత్య ప్రదర్శనలు చేశాను.9వ తరగతిలో జన్మభూమి వారోత్సవాల్లో ఉపన్యాస పోటీలో,కవితల పోటీలో,మొదటి బహుమతి అందుకున్నాను.వ్యాస రచన,పాటల పోటిల్లో రెండవ బహుమతి అందుకున్నాను.క్విజ్ పోటీలో మా టీం.మొదటి బహుమతి అందుకుంది.ఇంటర్ మొదటి సంవత్సరంలో వందేమాతరం శతదినోత్సవ వేడుకల్లో ఉపన్యాస పోటిల్లో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి అందుకున్నాను.ఇంటర్లో ఎన్.ఎస్.ఎస్ క్యాంపులో పాల్గొన్నాను.అనంతరం ఎన్.ఎస్.ఎస్ ప్రశంసా పత్రం అందుకున్నాను.ప్రభుత్వ బాలికల కళాశాల మహబూబ్ నగర్ వారు ముద్రించిన తొలకరి చినుకులు పుస్తకంలో నేను 9వ తరగతిలో రాసిన గ్రేటెస్ట్ అనే కవితను ముద్రించారు.అనేక కవి సమ్మేళనాలలో పాల్గొని సత్కారం అందుకున్నాను. కొండ లక్ష్మణ్ బాపూజీ జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో రెండు వందల కవులు కవితలు రాశారు. అందుకు గాను కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి రోజు రవీంద్ర భారతిలో మంత్రి గంగుల కమలాకర్ ఘనంగా సన్మానించారు

లిలిముద్రించిన పుస్తకాలు:మాటే మంత్రం (ప్రముఖుల సుక్తులతో రాసిన పుస్తకం).ఎదగాలి అంటే ముందుగా మంచి మాట అవసరం అనే ఉదేశంతో రాసిన పుస్తకం ఇది.

లిలిఅవార్డులు రివార్డులు:గాంధీ గ్లోబల్ వారు అందించిన జల కవిరత్న అవార్డ్,సావిత్రిబాయి పూలె నిర్వాహకులు అందించే పులే అవార్డు అందుకున్నాను,మహిళా సేవారత్న అవార్డ్,ప్రపంచ శాంతి అవార్డులు అందుకున్నాను.

లిపంచపదులపై(పంచపది,బాల పంచపది తెలుగు/హిందీ, సప్తవర్ణ సింగిడి,పంచాక్షరి పంచపదులు)మీ అభిప్రాయం విపులంగా అందించండి:

పంచపది అంటే నాకు ఏమీ తెలియదు.అలాంటి నాతో 100కుపైగా పంచపదులు రాయించింది పంచపది సమూహం.ఎంతో మంది కవులను పరిచయం చేసింది.తెలుగుదనానికి వన్నె తెచ్చింది ఈ సమూహం.కవి వేమనలాగా నా పేరు చివరన రాసే కవిత రాయాలి అని ఆలోచించే దానిని.వేమన అంతగొప్పగా రాయలేనని తెలుసు,కానీ మానవుని కోరికలు అపరిమితం కదా!అందుకే అలా కోరుకునే దాన్ని.నా కోరికను పంచపది ఇట్టే తీర్చింది.అందుకు పంచపది నిర్వాహకులకు కృతజ్ఞతలు.కొన్ని అనివార్య కారణాల వల్ల పంచపదులు రాయడం నిలిపి వేశాను.ఇప్పుడిప్పుడే మళ్ళీ మొదలు పెట్టాను.పంచపదులతో ఒక పుస్తకం రాయాలి అనే నా కోరికను తీర్చుకోవడానికి నిరంతర విద్యార్థిలా కృషి చేస్తాను.పంచపది నిర్వాహకులు విఠల్ గురువు,నాగరాజు గురువు నిరంతరం శ్రమించడం బాగుంది.ఏ రోజుకు ఆరోజు విశిష్టతను తెలుసుకుని దానిని అంశంగా ఇవ్వడం చాలా కష్టతరమైనదే,అయినా వారు తెలికగా కష్టంతో కాకుండ ఇష్టంతో ఆ పనిని చేస్తున్నారు.వారు చేసే ఈ సాహితీ సేవకు నేను ముగ్ధురాలినయ్యానని చెప్పాలి.పంచపదుల్లో నా గురువు విఠల్ వారిని చూసిన ప్రతి సారి నాకు తాతయ్య ఉంటే బాగుండేది అనిపిస్తుంది.అన్ని రకాల ప్రేమలకు నేను దూరమే.విఠలు గురువు నా తప్పులను చెప్పిన ప్రతిసారి నాకు ఎందుకో చాలా సంతోషంగా ఉంటుంది.పంచపదులు, తేనియాలు,గజెల్స్,అబాబీలు నేను ఎప్పుడు ప్రయత్నించలేదు కానీ పంచపదులు మొదటి రోజే ప్రయత్నం చేశాను.కారణం విఠల్ గురువే! అందుకే గురువుకి రుణపడి ఉంటాను.ఈ సముహం నాకు చాలా నేర్పింది.దీని ద్వారా ఎన్నో ముఖ్యమైన రోజులు నేను తెలుసుకున్నాను.నాలాంటి వారు చాలామందే ఉండవచ్చు ఈ సమూహంలో.భావ సమన్వయంతో,అంత్యానుప్రాస యుక్తంగా రాయడం ఎంత బాగుంటుందో!నాకు చాలా నచ్చిందనే చెప్పాలి!

నా గురించి

నేను చిన్నప్పుడే అన్ని ప్రేమలకు దూరమైన అభాగ్యురాలిని.చిన్నప్పుడు అమ్మమ్మ,నాన్నమ్మలతో పాటు తాతలు కూడా లేరు.నాన్నమ్మకు మా అత్తమ్మ వాళ్లే ఇష్టం.మేము ఆరు మంది ఆడపిల్లలమే కావడంతో విస్సుక్కునేది.అత్తమ్మ వాళ్ల పిల్లలు ఏడు మంది,అయినా ఇష్ట పడేది.ఎంతైనా కూతురు కదా!కొంత మంది తల్లులకు,పెళ్లి అయ్యాక కొడుకు శత్రువవుతాడేమోనని నేను అప్పుడప్పుడు బాధపడుతూ ఉంటాను.ఇది ఇలా ఉంటే అమ్మానాన్నల ప్రేమలకు కూడా చిన్నప్పుడే దూరమైన దురదృష్టవంతురాలిని.పెద్దక్కే మా అలన లాలన పాలన చేసింది,చేస్తుంది. ఆడ పిల్ల సొంత అన్నతో మాట్లాడితే తప్పు అని చెప్పే వంశం మాది. మేము బయటికి వెళ్లి పని చేస్తున్నామని మా బంధువులు దూరం పెట్టే వారు ఇప్పుడు మా స్థాయిని గుర్తించి స్వయంగా వచ్చి మాట్లాడుతున్నారు. కాలం వేగంగా తిరుగుతుంది అనేది నిజమే.. అమ్మ చనిపోతే ఆడపిల్ల నరకం చూస్తోంది. ఈ ప్రపంచం పాపం అంటూనే శాపం పెడుతుంది. జాలీ చూపుతూనే జోల కడుతుంది. అందుకే అంత త్వరగా నేను అందని అని ఎవరికి చెప్పాను. ఈ పరిస్తితి ఎవరికి రాకూడదు. సమాజంలో మార్పు అని ప్రతిలిపి లో నేను రాసిన కథ నా అనుభవాలే అన్ని. మేము ఆరు మంది అక్క చెల్లెలం.నా కుటుంబం....నలుగురు అక్కవాళు ,,ఒక చెల్లి,అన్న వదినలు,నా భర్త,కొడుకు.అందరు నాకు ఆత్మీయులుగా, అమ్మానాన్నలుగా,అవ్వ తాతలుగా, తోబుట్టువులుగా అనిపిస్తే,నా మనో భావాలను వ్యక్తపరచాలని అనిపించింది. మా కుటుంబంలో కానీ వంశంలో కానీ సాహిత్య పరంగా అనుభవం ఎవరికి లేదు. మా కుటుంబంలో నేనే మొదటి కవిని, మా నాన్న, అమ్మలు మాత్రం అప్పుడప్పుడు సామెతలు వాడే వారు. నాన్న ఖురాన్ మొత్తాన్ని కంఠస్థం చేసేవాడు. నేను కానీ అక్కవారు కానీ చదువుతూ ఉంటే తప్పులు విని వెంబడే గంభీరమైన కంఠంతో తప్పు చదివిన పదాన్ని మళ్ళీ చదివించే వారు. బహుశా అందుకే కాబోలు నేను బాగా చదవాడానికి ప్రయత్నం చేస్తాను. మాటే మంత్రం పుస్తకం నేను మొదటి పుస్తకాన్ని అమ్మానాన్నలకు ఇవ్వలేను కాబట్టి మా గురువులకు అందజేశాను. వారు ప్రస్తుతం వారు పని చేసే పాఠశాలలకు వెళ్లి ఇవ్వటమే కాకుండా మళ్ళీ ఒకసారి తెలుగు పుస్తకాన్ని విద్యార్థిగా నిలబడి మా గురువుల ముందు చదివాను.. అది మరచిపోని అనుభూతిని ఇచ్చింది.. ఎంతో మంది పెద్దల గురించి మాకు చెప్పిన మా గురువులు ఆ రోజు నా గురించి చిన్నారులకు చెప్పడం ఆనందదాయకం జీవితంలో అవి మరచిపోని జ్ఞాపకాలు.

పంచ పదులకు ఏ రకమైన ఖ్యాతిని కలిగించవచ్చు: పంచపదుల గూర్చి,ఇందులో వున్న మాధుర్యం,సులభమైన విధానం నాకు చాలా నచ్చింది.పంచపదులు రాస్తేగాని తెలియదు.దాన్ని చవిచూసిన వారు విడిచి పెట్టలేరు,రాస్తూనే వుంటారు.అందుకు తార్కామే,చక్కగా రాస్తూ కొందరు నెలల వ్యవధిలోనే త్రిసహస్ర మైలు రాయికి చేరువలో వున్నారు.. నాకు తెలిసి నేను రాసిన పంచపదుల్లో ఏ ఒకటో లేక ఒక పదో మిగిలి పోయాయి కానీ,దాదాపు అన్నింటికి నాకు బిరుదులు వచ్చాయి. నాలాగే అందరికీ అవగాహన కలిగించి, అందరం సమూహంలో కొత్తవారిని చేర్పించి,సమూహాన్ని,తెలుగు భాషని,సుసంపన్నం చేద్దాము.నేను వ్రాసిన పంచపదులను,నాకు 8 నుంచి 10 వరకు తెలుగు బోధించిన గురువర్యులకి పంపించాను,అదే విధంగా నేను ఈ సముహంలో పొందిన రోజువారీ బిరుదలను పంపించాను.వారందరు కూడా వాటిని చూచి చాలా బాగున్నాయని,పోగడి,నా కృషిని అభినందించారు.అందుకే నేను కొరేదేమిటంటే,అందరం ఈ పంచపదులను ఇంకొందరు రాసేలా నిరంతరం ప్రయత్నం చేయాలి, ప్రయత్నాలకు చేయూత నివ్వాలి.

ఏ ఏ గ్రూపులలో భాగస్వాములై ఉన్నారు:కొండా లక్ష్మణ్ బాపూజీ గ్రూప్ అడ్మిన్,సుభాష్ చంద్రబోస్ సమూహ అడ్మిన్,జై భారత్ సేవా సమితి సమూహ అడ్మిన్ గా వున్నాను.

తెలుగు వెలుగు,సావిత్రిబాయి పూలే,ముస్లిం రచయితల సంఘం, అబాబీల్ సముహ నిర్వాహకురాలిని.

గాంధీ గ్లోబల్,వాల్మీకి,సేవ,గోదావరి రచయితల సంఘం,తెలుగు సాహితీ,చినుకు లాంటి చాలా సమూహాలలో ఉన్నాను. శ్రీ శ్రీ కలావేదిక, వాగ్దేవి, అక్షరాయన్, గంధర్వ లహరి, ఇస్బీఎన్ కవి పత్రిక, ఉదయం తదితర సమూహాలలో ఉన్నాను.జై భారత్, జయహో హిందూ ముస్లింల ఐక్యతకు రాష్ట్ర కార్యదర్శి గా పని చేస్తున్నాను.

రచనానుభవము ఎన్ని సంవత్సరాలు:9వ తరగతిలో మొదలు పెట్టాను.కానీ అనంతరం వదిలేశాను. మళ్ళీ నా భర్త ప్రోత్సాహంతో పత్రికలకు రాయడం మొదలు పెట్టాను. అలా ఒక కవి సమ్మేళనానికి వచ్చిన పిలుపుతో ఇలా మీ అందరి ముందు నీతోటి కవయిత్రిగా కవితలు రాస్తున్నాను. నేను ఈ స్థాయిలో ఉన్నాను అంటే దానికి నా భర్త కర్త, కర్మ క్రియ.. ప్రత్యేక్షంగా, పరోక్షంగా నా ప్రతిభను గుర్తించ వ్యక్తి నా భర్తతో, స్కూల్ లో గిరిజ రమణ తెలుగు పండిట్ , ఇప్పుడు నా భార్త. భర్త అంటే పెత్తనం చేసేవాడు కాదు ప్రేమ పంచేవాడు అని నేర్పించిన వ్యక్తి అతను. అందుకే అతనికి ప్రత్యేక కృతజ్ఞతలు 3సంవత్సరాలు అవుతున్నాయి.

చివరగా చిన్న కోరిక : నేను చేసే సేవలకు యుట్యూబ్ కానీ, ఫొటోస్ కానీ లేవు. ఒక సారి ఒక చిన్న పాపకు హార్ట్ సర్జరీ కోసం నేను సహాయం అడగగా ఇలాంటి ప్రశ్నలు ఎదురయ్యాయి. అప్పటి నుంచి ఫొటోస్ మాత్రం తీసుకుంటున్నాను. మీకు నా పై నమ్మకం ఉంటే మీ పెళ్లి రోజులకు, పుట్టిన రోజులకు లేదా ఏదైనా సందర్భంలో సహాయం చేయాలి అనుకుంటే నాకు చేయగలరు.. మీ పేరుతో నేను పేదలకు సహాయం చేస్తాను నమ్మండి. అవసరం అనుకుంటే మీకు ఏవీ కూడా చేసి ఇస్తాను.

పంచపదులు నేర్పించిన తాత
నా తప్పొప్పులను దిద్దిన తాత
ఒర్పుతో మాట్లాడే విఠల్ తాత
సహనం నేర్పిన మంచి తాత
దేవుడిచ్చిన గురువే మా తాత అమీనా!(బాల పంచపది)

నా పంచపదులను మెచ్చిన రాజు
ఈ పంచ సమూహాలకు మారాజు
నిర్వాహకునిగా శ్రమ జీవి రాజు
అందరికీ పంచపదుల రారాజు
పంచపదుల గురువు నాగరాజు అమీనా!(బాల పంచపది)

పంచపది సమూహ అభిప్రాయం

శ్రీమతి ఎస్ కె అమీనా కలందర్ గారు బాల్యంలోనే సాహిత్యంలో రాణించి,బహుమతులు అందుకున్నారు.జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,కష్టాలు,కన్నీళ్లు ఓర్చుకొని,ఎదుగుతూ వచ్చారు.అక్కయ్య సంరక్షణలో పెరిగి,జీవితంలో ఎదిగి,సాహిత్యంలో రాణించి, పంచపదులను ప్రేమించి,సమూహంలో అందరి పట్ల ప్రేమ,స్నేహ భావాన్ని వర్షించి గొప్ప సహృదయత చాటుకున్నారు. పంచపదులతో పుస్తకాన్ని ముద్రించాలనుకోవడం మీ మనస్సులో పంచపదుల పట్ల వున్న అభిమానాన్ని చాటి చెబుతున్నది.ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ,పంచపదులు రచిస్తూ,మీలా మరికొందరిని సాహిత్యంలో మార్గనిర్దేశం చేయాలని కోరుచున్నాను.తల్లిదండ్రుల పట్ల అపారమైన ప్రేమ,వారి కొరకు చేసే సమాజ సేవ నిరంతరం కొనసాగాలని,భవిష్యత్తులో పంచపది సహస్ర కవిరత్నగా ఎదగాలని,అందుకు ఆ పైవాడు సదా మీ పట్ల,మీ కుటుంబం పట్ల దయా వర్షం కురిపించాలని, పంచపది కవన వేదిక తరపున మనసారా కోరుకొనుచున్నాము.




విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

# అప్సర హత్య రిమాండ్ రిపోర్ట్

**గత ఏడాది క్రితం**
**ఇద్దరి మధ్య పరిచయం**
**వాట్సప్ ద్వారా అప్సర కు**
**లవ్ ప్రపోజల్ పెట్టిన సాయి కృష్ణ**
**ఎక్స్‌క్లూజివ్ షాకింగ్ విషయాలు**
**వెలుగులోకి.**



శంషాబాద్ (ప్రశ్న న్యూస్)హైదరాబాద్‌లోని శంషాబాద్‌లో జరిగిన అప్సర హత్య కేసు పెను సంచలనమైంది. నగరంలో ఇప్పుడు ఏ ఇద్దరు కలిసినా ఈ హత్య గురించే చర్చించుకునేంత పరిస్థితి వచ్చింది అప్సరను సాయికృష్ణ ఎందుకు హత్య చేయాల్సి వచ్చింది..? హత్యకు ముందు ఏం జరిగింది..? హత్య తర్వాత అసలేం జరిగింది..? పోలీసు విచారణలో సాయి ఏం చెప్పాడు..? అనే విషయాలు తెలుసుకోవడానికి జనాలు తెగ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. అయితే ఈ కేసులో గంటకో ట్విస్ట్ వెలుగుచూస్తోంది. ఇప్పటికే పెను సంచలన విషయాలు బయటికి రాగా.. తాజాగా అప్సర హత్య



రిమాండ్ రిపోర్టులో పలు కీలక విషయాలుఖు వెలుగుచూశాయి. ఆ వివరాల విశయాని కి వస్తె

**రిమాండ్ రిపోర్టు**

**యథావిధిగా..**

'గత ఏడాది ఏప్రిల్ నుంచి సాయికృష్ణ -అప్సర మధ్య పరిచయం ఏర్పడింది. బంగారు మైసమ్మ గుడి కేంద్రంగానే ఇద్దరి మధ్య ప్రేమ చిగురించింది. అని తరచూ అప్సరకు వాట్సాప్ ద్వారా సందేశాలు చేశాడు సాయి కృష్ణ నవంబర్‌లో గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయం, ద్వారక గుడిని ఇద్దరూ కలిసి సందర్శించారు. నవంబర్‌లో గుజరాత్ వెళ్లిన తర్వాత ఇద్దరి మధ్య బంధం మరింత బలపడింది. వాట్సాప్ ద్వారా అప్సరకు సాయి లవ్ ప్రపోజ్ చేశాడు. కొద్దిరోజుల తర్వాత పెళ్లి చేసుకోమని అప్సర.. సాయిపై ఒత్తిడి తెచ్చింది. తనను పెళ్లి చేసుకోకపోతే సాయిని రోడ్డుకు ఈడుస్తానని అప్సర బ్లాక్ మెయిల్ చేసింది. అప్సరను అడ్డు తొలగించుకునేందుకే సాయి హత్య చేశాడు. హత్యకు వారం రోజుల ముందుహౌ టు కిల్ వుమెన్ బీయింగ్ అని కొట్టి గూగుల్‌లో సాయి వెతికాడ%శీ%. తనను కోయంబత్తూర్‌కు తీసుకెళ్లాలని పలుమార్లు సాయిని అప్సర కోరింది. అప్సరను చంపేందుకు కోయంబత్తూర్ టూర్‌ను అడ్డుపెట్టుకున్నాడు.



జూన్-3న రాత్రి 9 గంటలకు కోయంబత్తూర్‌కు టికెట్ బుక్ చేశానని అప్సరను సాయి నమ్మించాడు. ప్రియుడి మాటలు నమ్మి సరూర్‌నగర్ నుంచి కారులో అప్సర వెళ్లింది. అదే రోజు 8:15 గంటలకు సరూర్‌నగర్‌లో ఇద్దరూ కారులో బయల్దేరి వెళ్లారు. రాత్రి 9 గంటలకు శంషాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం దగ్గరికి చేరుకున్న తర్వాత టికెట్ బుక్ చేయలేదని అప్సరతో చెప్పాడు. అక్కడి నుంచి గోశాలకు వెళున్నట్లు అప్సరకు సాయి చెప్పాడు. డిన్నర్ కోసం రాళ్లగూడ వద్ద ఒక ఫాస్ట్ ఫుడ్ సెంటర్ దగ్గర సాయి కారు ఆపాడు. అప్పటికే ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో అప్సర వాంతులు చేసుకుంది. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో ఇద్దరూ కలిసి డిన్నర్ చేశారు. 12 గంటలకి సుల్తాన్‌పల్లిలో ఉన్న గోశాలకు చేరుకున్నారు. 3:50 గంటలకు వెంచర్ వైపు ఇద్దరూ వెళ్లారు. అప్సర నిద్రలో ఉండగా సాయి హత్య చేశాడు' అని రిమాండ్ రిపోర్టులో ఉంది..

# అభివృద్ధికి ఆదర్శంగా నిలిచింది తెలంగాణ రాష్ట్రం

**రాష్ట్రంలో పండుగలా దశాబ్ది ఉత్సవాలు**
**ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అనన్య**
**సామాన్యమైనది.**
**తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కులానికి**
**ఆత్మగౌరవం తీసుకొచ్చింది కేసీఅర్**
**నాలుగో వార్డ్ కౌన్సిలర్ జాంగిర్ ఖాన్.**







శంషాబాద్ (ప్రశ్న న్యూస్) దేశంలో అభివృద్ధికి ఆదర్శంగా నిలిచింది మన తెలంగాణ రాష్ట్రమని రాష్ట్ర అవతరణలో దశాబ్ది ఉత్సవాల భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొందని ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర అభ్యున్నతి కోసం చేస్తున్న కృషి అనన్యసామాన్యమైనదనీ శంషాబాద్ పురపాలక నాలుగో వార్డ్ కౌన్సిలర్ జాంగిర్ ఖాన్ అన్నారు. శంషాబాద్ పురపాలక పరిధిలో శనివారం వార్డు సభ్యులు జహంగీర్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ముందంజలో ఉందని రాష్ట్రం దేశంలో అభివృద్ధికి గీటురాయిగా మారిందని ఆయన అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొందని. మన చెరువులు మన గ్రామాలు పరిపాలన దినోత్సవం హరితహారం కలలు సంస్కృతి వాటిపై దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రతి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఇది ఎంతో ఆనందదాయకమని జహంగీర్ ఖాన్ తెలిపారు. గత ప్రభుత్వాలకి తెలంగాణ ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ఎంతో మార్పు వచ్చిందని ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తర్వాతనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల వారికి అన్ని కులాల వారికి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న ఘనత ఆయన అన్నారు.

మిషన్ కాకతీయ మిషన్ భగీరథ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ఒంటరి మహిళ ఆసరా పింఛన్లు దళిత సాధికారత పథకం సీఎం రిలీఫ్ ఫండ్ ఇలాంటి పథకాలు రాష్ట్రంలో ఎంతో మార్పు తీసుకొచ్చేయని ప్రజల అభిశానికి అనుగుణంగానే ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతున్నారని ఆయన అన్నారు. రైతుబంధు రైతు బీమా ఇలాంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని రైతు ప్రభుత్వం అని రైతు సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఎంతో కురిచేస్తుందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముఖ్యమంత్రి అన్ని చర్యలు చేపడుతున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం లో కోట్ల నిధులు వెచ్చించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దే అన్నారు.

# మానవ హక్కుల కౌన్సెలిన్ రౌండ్ టేబుల్ సమావేశం

హైదరాబాద్( ప్రశ్న న్యూస్) జాతి, వర్ణ, లింగ, కుల, మత, రాజకీయ ఏవిధమైన వివక్షకు గురికాకుండా ఉండే హక్కు. సరైన కారణం లేకుండా ఏ మానవున్ని నిర్బంధించబడకుండా ఉండేహక్కు. స్వేచ్ఛగా స్వదేశంలో లేదా విదేశాల్లో పర్యటించే హక్కు అని మానవ హక్కుల కౌన్సిల్ సమావేశంలో అడ్వకేట్ కౌన్సిల్ కార్యదర్శి సంప్రసాద్ సన్నారు. మానవ హక్కులు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలకు సంబంధించిన అంశమే కాదు. అనేవి సార్వత్రిక, సమసమాజ శైలికి చెందినవి. అటువంటి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. మానవ హక్కుల ఉద్యమం 1970వ దశకంలో పశ్చిమ ఐరోపాలోని మాజీ సమాజవాదులతో ప్రధానంగా ఐక్యరాజ్యసమితి, లాటిన్ అమెరికాల తోడ్పాటుతో ప్రారంభమైంది. ప్రభుత్వాలలో నిరంకుశ ధోరణులు ఉన్నప్పుడే ఈ ఉద్యమాలు ప్రారంభమవుతాయి. భారత్‌లో మానవ హక్కుల పరిరక్షణ చట్టాన్ని 1993లో ఆమోదించారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు 1993 అక్టోబర్ 12న మానవ హక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేశారు.అని ప్రముఖ వ్యాపారవేత్త భారత్ పెట్రోల్ అధ్యక్షుడు అశోక్ అన్నారు. ఈ కమిషన్ చట్టబద్ధమైన, స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థ. కానీ దీనికి రాజ్యాంగబద్ధతలేదు. ఆ తర్వాత ఈ చట్టాన్ని 2006లో సవరించి కొన్ని మార్పులు చేశారు. మానవుడు తన మనుగడను సజావుగా సాగించడానికి అనేక హక్కులు తోడ్పడుతాయి. మానవుని జీవనాభివృద్ధికి ఈ హక్కులు దోహదపడతాయి. మానవ హక్కుల పరిరక్షణకు సంబంధిత కమిషన్ బాధ్యత వహిస్తుంది అని సమావేశానికి హాజరైన కౌన్సిల్ మెంబర్ అద్వకేట్ అన్నారు ఈకార్యక్రమంలో మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు సుభాషిణి.స్వప్న, సిరిసిల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమం ముసుగులో వైసిపి పేదలపై భారం

**పేదలపై పన్నుల భారం వైసీపీ ఘనత**
**మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**

నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) సంక్షేమం ముసుగులో పేదలపై భారం మోపుతున్న వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు.సామాన్య, పేద,మధ్య తరగతి ప్రజలపై భారం మోపుతూ పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.పేదలకు ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, పన్నుల భారం మోపి వారి పరిస్థితి మరింత దిగజార్చుతోందని అన్నారు. ప్రభుత్వం చెప్పే కల్లబొల్లి కబుర్లను ప్రజలు గమనిస్తున్నారన్నారు.గత ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న ఈ ముఖ్యమంత్రి గారు ఊరూరా తిరుగుతూ అప్పుడు ముఖ్యమంత్రి గా ఉన్న మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారి హయాంలో విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, పెట్రోల్ చార్జీలు బాదుడే బాదుడు అంటూ తప్పుడు ప్రచారం చేశారని అన్నారు.అధికారం చేపట్టినప్పటి నుండి మీ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు ,ఆర్టీసీ చార్జీలు ,పెట్రోల్, డీజిల్ ధరలు నిత్యావసర ధరలు ఇంటి పన్నులు, చెత్త పన్నులతో ప్రజల నుండి బాదుడే బాదుడుగా వసూలు చేస్తున్నారు.గత ఎలక్షన్ ప్రచారంలో బాదుడే బాదుడు అంటూ మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారి మీద ప్రచారం చేసి అబద్దాలతో గద్దెనెక్కి ఇప్పుడు మీరు చేస్తున్నది ఏమిటి అని అన్నారు.ఈ వేసవి కాలంలో ఎండల తీవ్రతను ఆసరాగా తీసుకుని,9వ సారి కరెంట్ ఛార్జీలు పెంచడమే కాక , ట్రూ అప్ ఛార్జీలు, సర్ ఛార్జీలు ,ఇతరత్రా ఏవేవో అర్ధంకాని ఛార్జీలు, 3 సర్దుబాటు ఛార్జీలు ఒకే సారి కలిపి విధించి వసూలు చేస్తున్నారని అన్నారు.అసలు ఛార్జీలు కంటే కొసరు ఛార్జీలు ఎక్కువగా ఉన్నాయని, అసలు ఛార్జీ 99 రూపాయలైతే కొసరు 150 నుండి 400 వరకు వసూలు చేస్తున్నారని అన్నారువెంటనే ఈ అదనపు చార్జీలు వసూళ్ళు ఎత్తివేయాలని లేనిచో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలసి విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు తాతపూడి ఇశ్రాయల్ కుమార్, మాజీ కౌన్సిలర్ వాటంబేటి శివకుమార్,నియోజకవర్గ %బాజ% సెల్ అధ్యక్షులు ఏసుపాక పెంచలయ్య,పట్టణ %దీజ% అధ్యక్షులు రావుల శివప్రసాద్ గౌడ్, నియోజకవర్గ యువత అధికార ప్రతినిధి వేముల సునీల్, పట్టణ యువత ప్రధాన కార్యదర్శి గుండాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్ విమానాశ్రయంలో యువతి హల్చల్

**- డిపార్చర్ నుంచి హత్మహాత్య యత్నానికి పాల్పడిన యువతి**





శంషాబాద్ (ప్రశ్న న్యూస్) రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో శుక్రవారం రాత్రి ఓ యువతి హత్మ హత్య యత్నానికి పలపడిన యువతి.వివరాల్లోకి వెళితే శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమాన ఆశ్రయం లో బెంగుళూరు కు చెందిన యువతిగత రాత్రి ఎయిర్పోర్టులో ఆత్మహత్యయత్నంకు చేసిన బెంగళూరుకు చెందిన యువతిని రక్షించిన సిఐఎస్ఎఫ్ అధికారులు.డిపార్చర్ నుండి కిందికి దూకేందుకు యత్నించిన మహిళ ఎయిర్ పోర్ట్ అధికారులకు అప్పజెప్పిన సిఐఎస్ఎఫ్ అధికారులు.

## నేనున్నా మీ వెంట అంటూన

**టి ఎస్ ఆర్ టి సి చైర్మన్,ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్**



దర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండలం కేంద్రంలో టిఎస్ఆర్టిసి చైర్మన్ నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ధర్పల్లి నుంచి రేకులపల్లి వరకు ఆటవి ప్రాంతంలో ప్రజలందరికీ అవసరమైన రోడ్డు సౌకర్యవంతంగా ఉంటుందని దానికి అటవీ శాఖ అనుమతి తప్పనిసరి కావాలి కాబట్టి డిఎఫ్ఓ ను వెంటనే పెట్టుకుని వచ్చి అడవికి ఎటువంటి హాని లేదు అడవిలో ఉన్న చెట్లను నరికి వేసే రోడ్డు కాదు ఉన్న పాత రోడ్డే కానీ దాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజల సౌకర్యార్థం చేయాలని

**ఆకస్మికంగా అటవీశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు**

అన్నా మాకు సమస్య అంటే నేనున్నా మీ వెంట అంటూ సమస్యకు పరిష్కారం చూస్తానని మన రూరల్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా తీర్చేయడమే నా అభిమతం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు, ధర్పల్లి జడ్పిటిసి, జిల్లా ఆర్థిక ప్రణాళిక బోర్డు సభ్యుడు, జిల్లా ఒలంపిక్ సంఘ ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైపాల్ యాదవ్, టిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు నల్ల హనుమంత్ రెడ్డి అరుగుల రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కొత్వాల్ గూడ లో ఘనంగా కిట్టు పుట్టినరోజు వేడుకలు.

**పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపిన స్నేహితులు.**





శంషాబాద్ (ప్రశ్న న్యూస్) పురపాలక పరిధిలోని కొత్వాల్ గూడ గ్రామానికి చెందిన కిట్టు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శంషాబాద్ పురపాలక పరిధిలోని కొత్వాలు గూడ చెందిన కిట్టు పుట్టినరోజు వేడుకలు స్నేహితుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పుట్టినరోజు వేడుకలు సందర్భంగా స్నేహితులు బంధుమిత్రులు పుష్పగుచ్చాల అందజేసి కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. సృష్టిలో స్నేహం ఎంతో మధురమైనదని స్నేహం జీవితాంతం వరకు ఉంటుందని వారు అన్నారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మంచెర్ల శ్రీనివాస్ రాజేందర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో స్కూల్ బస్సు దగ్ధం



ఖమ్మం( ప్రశ్న న్యూస్) ఖమ్మం నుండి కోదాడ వెళ్తున్న స్కూల్ బస్సు షార్ట్?సర్క్యూట్ తో నేలకొండపల్లి మండల కేంద్రంలో దగ్ధమైంది. దగ్ధమైన బస్సు కోదాడ కు చెందిన తేజ టాలెంట్ స్కూల్ బస్సుగా గుర్తించారు. అయితే ఈ బస్సు ఖమ్మంలోని ముస్తఫానగర్ లో శనివారం జరిగిన ఓ పెళ్లి రిసెప్షన్ కార్యక్రమంకు హాజరై కోదాడకు వస్తుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆ సమయంలో ముప్పై మంది పెళ్లి బృందం సభ్యులు అందులో ఉన్నారు. బస్సులో మంటలు రావడాన్ని గమనించిన డ్రైవర్ అప్రమత్తమై బస్సు ను పక్కకి ఆపి వెంటనే పెళ్లి బృందం సభ్యులను వేరే బస్సు ఎక్కించి పంపారు. అందరూ దిగిన కొద్ది సేపట్లోనే మంటలు పెరిగి బస్సు పూర్తిగా దగ్ధమైంది. డ్రైవర్ ఆ సమయంలో అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రామ శివారులో ఈ ప్రమాదం జరగటంతో చుట్టూ పక్కల ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వాటర్ ట్యాంక్ లతో మంటలను ఆర్పి వేశారు. సమయానికి స్థానికంగా ఫైర్ ఇంజన్ కూడా లేదు.

# తొమ్మిదేళ్లలో మరే రాష్ట్రం సాధించని అభివృద్ధి తెలంగాణలో జరిగింది

**హైదరాబాద్** తెలంగాణా రాష్ట్రం అవతరణ తొమ్మిదేళ్ల పూర్తి కాలంలో దార్శనికులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకత్వంలో దేశంలో మరే రాష్ట్రం సాధించని రీతిగా తెలంగాణ అభివృద్ధి చెందిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు తెలంగాణా సుపరిపాలన దినోత్సవంగా పాటించారు. ఈ సందర్భంగా ఎంసీఆర్ హెచ్చార్డీ లో ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమానికి సి.ఎస్ శాంతి కుమారి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. డీజీపీ అంజనీ కుమార్, ప్రిన్సిపల్ సిసీఎఫ్ డొబ్రీయల్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, హెచ్ ఓడీ లు, పోలీస్ అధికారులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, నీటి పారుదల, వ్యవసాయం, ఐటి, పరిశ్రమలు, విద్యా, ఆరోగ్యం, సంక్షేమం, సుపరిపాలన, శాంతి భద్రతల పరిరక్షణ ఇలా ఏ రంగాన్ని తీసుకున్నా ఆయా రంగాల్లో రికార్డు స్థాయిలో పురోగతి ఉందని వివరించారు. 2014 కు ముందు హైదరాబాద్ లోని జూబ్లీ హిల్స్ ప్రాంతంలో వేసవిలో తీవ్ర నీటి ఎద్దడి ఉండి, వాటర్ ట్యాంక్ లకు కూడా పెద్ద ఎత్తున పైరవీలు చేయాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయిందని తెలియచేసారు. గతంలో వేసవి కాలం వచ్చిందంటే జిల్లా కలెక్టర్లతో సహా ప్రభుత్వం సమ్మర్ యాక్షన్ ప్లాన్ లు రూపొందించే విధానం ఉండేదని, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవని అన్నారు. ఈ తొమ్మిదేళ్లలో ఎన్నో అద్భుతాలు సృష్టించామని, దీనికి ప్రధానకారణం సి.ఎం కేసీఆర్ ప్రణాళికలేనని స్పష్టం చేశారు. తెలంగాణా రాష్ట్రంలో గ్రీన్ రెవల్యూషన్ అనేది ఒక గొప్ప కార్యక్రమమని, హరితహారంలో నాటిన మొక్కల్లో దాదాపు 90 శాతం మొక్కలు మనుగడ సాధించడం ఒక అద్భుతం అని అన్నారు. రాష్ట్రంలో ప్రసూతి మరణాలలో గణనీయమైన తగ్గుదల సాధించామని, ఇమ్యూనైజేషన్ పెరిగిందని, వైద్య ఆరోగ్య రంగంలో అద్భుతాలు చవిచూశామని సి.ఎస్ తెలియ చేశారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను 21 రోజులు నిర్వహించేందుకై రూపకల్పన చెయ్యగా ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలకు ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తోందని అన్నారు. తన 34 ఏళ్ల సర్వీసులో తెలంగాణా రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్నా అభివృద్ధి గతంలో చూడలేదని, దీనికి కారణం, ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి అంకిత భావంతో పనిచేయడమేనని అన్నారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పలువురు కార్యదర్శులు తమ తమ శాఖలు సాధించిన విజయాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. వైద్య ఆరోగ్య రంగంలో సాధించిన విజయాలు, మార్పులపై వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి, వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాత్మ మార్పులపై వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, మున్సిపల్ పరిపాలన లో ప్రవేశ పెట్టిన టీ.ఎస్. బీ.పాస్ పై మున్సిపల్ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్విందే కుమార్, విధ్యుత్ రంగంలో సంస్కరణలపై ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, రాష్ట్రంలో ఆర్ధిక రంగ సంస్కరణలపై ఆర్థిక, ప్రణాళికా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, విద్య రంగంలో మార్పులపై విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఉన్నత విద్య, ధరణిలపై రెవెన్యూ శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్, ఐటి, పరిశ్రమల అభివృద్ధిపై ఐటి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ లు పవర్ పాయింట్ ద్వారా వివరించారు.

## కోటి 60 లక్షల 89 వేల 744 మందికి కంటి పరీక్షలు పూర్తి

**హైదరాబాద్** ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “కంటి వెలుగు' కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి 60 లక్షల 89 వేల 744 మందికి కంటి పరీక్షలు చేసారు. దృష్టి లోపం ఉన్నవారిని గుర్తించి 22 లక్షల 44 వేల 267 మందికి ఉచితంగా కళ్లద్దాలు, మెడిసిన్స్ అందజేసారు. ఇందులో 75లక్షల 62 వేల 259 మంది పురుషులు, 85 లక్షల 06 వేల 175 మంది స్త్రీలు, 11,584 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారు. కోటి 20 లక్షల 42 వేల 218 మందికి ఎలాంటి కంటి సమస్యలు లేవని నిర్ధారణ అయ్యింది. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి కంటి సమస్యతో బాధ పడకూడదని కంటి వెలుగు పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మారిన జీవన విధానం, వివిధ రకాల పని ఒత్తిళ్ల వల్ల కంటి సమస్యల పై ప్రజలు దృష్టి పెట్టాలని, అవగాహన లోపం వల్ల ఎక్కువ మంది దృష్టి లోపానికి గురవుతున్నందున ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మార్గదర్శనంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా గత జనవరి 18 నుంచి జూన్ 15 వరకు వంద రోజుల కార్యక్రమంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు 98.11 శాతం కంటి పరిక్షలు పూర్తి అయ్యాయి.ఇప్పటి వరకు 94 రోజుల పనిదినాలల్లో ఒక కోటి 60 లక్షల 89 వేల 744 మందికి కంటి పరీక్షలు పూర్తి చేసుకొని అనుకున్న లక్ష్యానికి మించి రెండు కోట్లకు చేరుకునే దిశగా ఈ కార్యక్రమం కొనసాగుతున్నది. డీఎంహెచ్వోలు, డిప్యూటీ డీఎంహెచ్వోలు, ప్రోగ్రాం ఆపీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, కంటి వైద్యులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, డీఈవోలు సహా, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు.సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు కంటి వెలుగు పథకాన్ని తెచ్చింది. ఈ పథకాన్ని జనవరి 19 నుంచి జూన్ 15 వరకు 100 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. జిల్లాలో కార్యక్రమం విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పలు శాఖల అధికారులు విశేష కృషి చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముందస్తు ప్రణాళికలతో, నిరంతర పర్యవేక్షణ, రోజువారి సమీక్షలు, విశ్లేషణ, వీడియో కాన్ఫరెన్స్, సమావేశాలతో ఎప్పటికప్పుడు లోటుపాట్లు సవరించుకుంటూ కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు.నివారించదగ్గ అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రారంభించిన రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్రంలో విజయవంతంగా కొనసాగుతున్నది. 2018లో నిర్వహించిన, మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా, కోటి 50 లక్షల మందికి ఉచితంగా కంటి పరీక్షల నిర్వహించి, 50 లక్షల కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగింది, ఈ సారి 100 పని దినాల్లోనే రాష్ట్ర ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యం నిర్దేశించుకోవడం జరిగింది.

ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం పురోగతిపై రోజువారీగా ముఖ్యమంత్రి సమీక్ష చేస్తున్నారు. ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు, ఎంత మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు అనే అంశాలు ప్రతి రోజు తెలుసుకుంటున్నారు. స్క్రీనింగ్ పూర్తి చేసిన తర్వాత వెంటనే రీడింగ్ గ్లాసెస్, నాలుగు వారాల్లోగా ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ తప్పకుండా అందేలా చూస్తున్నారు. క్యాంపుల నిర్వహణ ప్రణాళికతో నిర్వహిస్తున్నారు. సిబ్బందికి అవసరమైన భోజన, వసతి, వాహన సదుపాయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి చదరంగం 3వ రోజు పోటీలను పర్యవేక్షిస్తున్న ఆంధ్ర చెస్ సంఘం అధ్యక్షులు కే వి వి శర్మ..

నంద్యాల

స్థానిక నంద్యాల పట్టణం లోని రామకృష్ణ పి. జి డిగ్రీ కాలేజీలో జరుగుతున్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి అండర్ 19 స్టేట్ ఓపెన్ ఛాంపియన్షిప్ లో శనివారం మూడవ రోజు పోటీలు కొనసాగాయని టోర్నమెంట్ డైరెక్టర్ రామసుబ్బారెడ్డి తెలిపారు.6వ రౌండ్ ముగిసే సమయానికి తిరుపతి జిల్లా కి చెందిన క్రీడాకారుడు విశాల్ చౌదరి 5.5/6పాయింట్స్, కోనసీమజిల్లా కి చెందిన సాత్విక్ 5.5/6 పాయింట్స్ తో ముందంజలో ఉన్నారని ఆంధ్రా చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. వి. వి. శర్మ తెలిపారు.నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ ఆదివారంతో ఈ పోటీలు ముగుస్తాయని,ఆదివారం సాయంత్రం బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని తెలిపారు.

## ప్రభుత్వ స్థలాలలో కట్టిన ఇళ్ల క్రమబద్ధీకరణ సదుపాయం

**బద్వేలు** ప్రభుత్వ స్థలాలలో కట్టిన ఇల్లు క్రమబద్ధీకరణ సదుపాయం కల్పించేందుకు శనివారం బద్వేల్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ ఆకుల వెంకటరమణ ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లు ఆ ముఖ్య నాయకులు కలసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ పట్టణం అత్యంత వేగంగా విస్తృతంగా విస్తరిస్తుంది కాబట్టి నకిలీ పట్టాల జోరు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వివిధ సందర్భాలలో ప్రభుత్వం పేదలకు డికెటి పట్టాలు ఇవ్వడం జరిగిందని ఈ నేపథ్యంలో సోమశిల మరియు బ్రహ్మ సాగర్ ముంపు ప్రాంత వాసులు చేరికతో బద్వేల్ పట్టణంలో ఇళ్ల స్థలాలకు గిరాకీ ఏర్పడిందని అన్నారు. పేద ప్రజలు పెద్ద ఎత్తున డికెటి స్థలాలు కొనుగోలు లేదా ప్రభుత్వ భూముల ఆక్రమణ ద్వారా గృహాలను నిర్మించుకొని స్థిర ఏర్పరచుకున్నారని అన్నారు.

కానీ కొంతమంది స్వార్థపరులు ఇదే అదునుగా అక్రమంగా సొమ్ము చేసుకోవాలని మోసపూరిత ఉద్దేశంతో పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన డీకేటి పట్టాల వలె నకిలీ అనుబంధ పత్రాలు నకిలీ దువా పత్రాలు తయారుచేసి పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ దందా లు నిర్వహిస్తూ శాంతి భద్రతల సమస్యను సృష్టించడం వలన రెవెన్యూ మరియు సివిల్ కోర్టులో వ్యాజ్యాలు పెరుగుతున్నాయని అన్నారు. దీనిని పరిష్కరించేందుకు డికేటి స్థలాలలో నిర్మించిన గృహాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ చొరవమేరకు ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు రెండు సెంట్లు స్థలం లోపల ఉన్నవారికి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించడం జరుగుతుందని, నాలుగు సెంట్లు లోపల వరకు స్థలం ఉన్నవారికి సబ్ రిజిస్టార్ కనీసం మార్కెట్ విలువలో ఒకటి బై రెండవ వంతు రుసుము వసూలు చేయడం జరుగుతుందని అన్నారు. నాలుగు నుండి ఆరు సెంట్లు లోపల స్థలం ఉన్నవారికి మార్కెట్ విలువ సమానంతో వసూలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఆరు సెంట్లు నుండి 10 సెంట్లు లోపల ఉన్నవారికి కనీస్ మార్కెట్ విలువకు 1.5 రెట్లు రుసుము వసూలు చేయడం జరుగుతుందని అన్నారు. క్రమబద్ధీకరణ రుసుము చెల్లించిన అర్హులైన వారికి వారి స్థలానికి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వగలరని అన్నారు చెరువులో రహదారులు స్మశానాలు ఆక్షేపణ గల భూములు నిర్మించిన గృహాలకు చెల్లుబాటు కావు అన్నారు.

# స్టార్‌బక్స్‌లో కూర్చొని.. రూ.400 కాఫీని రూ.190కే తాగాడు.. ఎలా అంటే..?

యూఎస్ కాఫీ చైన్ స్టార్‌బక్స్ గురించి తెలియని వారు ఉండరు. ఇందులో కాఫీ తాగితే ఆ టేస్ట్ వేరే లెవెల్ అని చెప్పాలి. అయితే, దాని ఖరీదు కూడా చాలా ఎక్కువే. ఇందులో సాధారణ కాఫీ ధరే రూ.300 నుంచి రూ.400 వరకు ఉంటుంది. అయినా సరే కొందరు ఆ టేస్ట్‌ను వదులుకోలేక ఎంత ఖరీదైనా సరే స్టార్‌బక్స్‌కు వెళ్లి కాఫీ తాగుతుంటారు. అయితే తక్కువ ధరకు స్టార్‌బక్స్ కాఫీ తాగాలంటే ఏం చేయాలో సందీప్ మాల్ అనే వ్యక్తి తెలియజేశాడు. ఈ మేరకు ఓ ఆసక్తికరమైన కథనాన్ని నెటిజన్లతో పంచుకున్నాడు. స్టార్‌బక్స్‌కు వెళ్లిన సందీప్ రూ.400 ఖరీదైన కాఫీని కేవలం రూ.190కే తాగాడు. ఇందుకోసం అతడు ఫుడ్ డెలివరీ యాప్‌ను ఉపయోగించుకున్నాడు.



అది కూడా స్టార్‌బక్స్ షాప్‌లో కూర్చొనే. స్విగ్గీ, జొమాటో వంటి ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్స్‌లో అప్పుడప్పుడు ఆర్డర్లపై ఆఫర్లు వస్తుంటాయన్న విషయం తెలిసిందే. అలాంటి ఆఫర్ సాయంతో జొమాటో నుంచి స్టార్‌బక్స్ కాఫీని ఆర్డర్ చేశాడు సందీప్. డిస్కౌంట్ పోను రూ.400 కాఫీ.. రూ.190కే వచ్చింది. డెలివరీ బాయ్ స్టార్‌బక్స్ కేఫ్‌కు వచ్చి కాఫీని డెలివరీ తీసుకొని అక్కడే టేబుల్ వద్ద కూర్చున్న సందీప్‌కు ఇచ్చి వెళ్లిపోయాడు. ఇలా చేయడం వల్ల డబ్బు ఆదా అవడంతోపాటుగా, కెఫెలోని ఆర్డర్ కౌంటర్ వద్దకు వెళ్లడం వల్ల కలిగే అసౌకర్యాన్ని కూడా నివారించుకోవచ్చని సందీప్ అభిప్రాయపడ్డాడు.

# ఇదో అద్భుతం.. అమెజాన్ అడవుల్లో విమానం కూలిన 40 రోజుల తర్వాత సజీవంగా చిన్నారులు

దక్షిణ అమెరికాలోని కొలంబియా లో గల అమెజాన్ అడవుల్లో అద్భుతం జరిగింది. 40 రోజుల క్రితం తప్పిపోయిన నలుగురు చిన్నారులు సజీవంగా కనిపించారు. వివరాల్లోకి వెళితే.. అమెజాన్ అటవీ ప్రాంతం పరిధిలోని అరారాక్వ్యారా నుంచి శాన్‌జోస్ డెల్ గ్వావియారే ప్రాంతానికి మే 1వ తేదీన ఓ విమానం బయలుదేరింది. అందులో పైలట్, గైడ్ సహా నలుగురు చిన్నారులు, వారి తల్లి ఉన్నారు. అయితే, విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపం కారణంగా అమెజాన్ అడవిలో కూలిపోయింది. ప్రమాదం గురించి తెలుసుకున్న అధికారులు 'ఆపరేషన్ హోప్' పేరుతో సహాయక చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలో ప్రమాదం జరిగిన రెండు వారాల తర్వాత మే 16వ తేదీన విమాన శకలాలను గుర్తించారు. అందులో పైలట్,చిన్నారుల తల్లి, గైడ్ మృతదేహాలు కనిపించాయి. వారితోపాటు విమానంలో ప్రయాణించిన 13, 9, 4, ఏళ్ల చిన్నారులతోపాటు 11 నెలల పసిబిడ్డ ఆచూకీ మాత్రం వారికి కనిపించలేదు. దీంతో వారి కోసం దట్టమైన అడవుల్లో విస్తృతంగా గాలింపు చేపట్టారు. దాదాపు 150 మంది సైనికులు అమెజాన్ అడవిని జల్లెడపట్టగా.. మే 18వ తేదీన చిన్నారులు క్షేమంగా ఉన్నట్లు తెలియజేసే కొన్ని ఆధారాలు వారి కంటపడ్డాయి. దీంతో చిన్నారుల కోసం గాలింపు ముమ్మరం చేశారు. ఎట్టకేలకు ప్రమాదం జరిగిన 40 రోజుల తర్వాత శుక్రవారం చిన్నారులను సజీవంగా గుర్తించారు. చిన్నారులను సురక్షితంగా గుర్తించిన విషయాన్ని కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో తెలిపారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. 'దేశమంతటికీ సంతోషకరమైన వార్త..! 40 రోజుల క్రితం కొలంబియా అడవిలో గల్లంతైన నలుగురు పిల్లలు సజీవంగా కనిపించారు. ఇది చరిత్రలో మిగిలిపోతుంది' అంటూ పెట్రో సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం క్రూరమృగాలు తిరిగే ఈ దట్టమైన అమెజాన్ అడవిలో చిన్నారులు ఇన్ని రోజులు బతికుండటం విశేషం. ఇదో అద్భుతమనే చెప్పాలి.



## కాలేజీకి వెళ్తున్న యువతిని వెంబడించి వేధిస్తున్న వ్యక్తి.. చెప్పుతో వాడి చెంప చెల్లుమనిపించింది



బెంగళూరు: ఓ యువతి తానుంటున్న హాస్టల్ నుంచి కాలేజీకి వెళ్తున్నది. ఇంతలో ఆమె వెనకాల ఓ యువకుడు ప్రత్యక్షమయ్యాడు. ఆమెను వెంబడిస్తూ.. వేధించసాగాడు . ఓపిక నశించిన ఆ యువతి.. వాడి గల్లా పట్టుకుని చెంప చెల్లుమనిపించింది. తన కాలుకున్న చెప్పుతీసి చెంపలువాయించిన ఘటన కర్ణాటకలోని ఉడిపి జిల్లాలో జరిగింది.

ఉడిపి జిల్లా కుందపురాకు చెందిన ఓ యువతి రోజూలానే తన హాస్టల్ నుంచి కాలేజీకి నడుకుంటూ వెళ్తున్నది. 35 ఏండ్ల ఓ వ్యక్తి ఆమెను వెంబడిస్తూ.. వేధించసాగాడు. దీంతో ఆమె గట్టిగా కేకలు వేసింది. స్థానికులు వచ్చి ఆ యువకుడిని పట్టుకున్నారు. అందరిముందూ అతని చెంపలు వాయించింది. తన చెప్పుతో మొహంపై కొటి కోపం తీర్చుకున్నది. చేసేందేంలేక అతడు.. తనను వదిలేయాలని వారిని వేడుకున్నాడు. అయితే స్థానికులు అతడిని పోలీసులకు అప్పజెప్పారు. నిందితుడిని నజీర్‌గా గుర్తించారు. ఆ సమయంలో తీసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది.

## డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడిన లారీ.. ఎన్‌హెచ్ 65పై రెండు కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు




నల్లగొండ: నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం గోపలాయపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వేగంగా దూసుకొచ్చిన ఓ లారీ.. గోపలాయపల్లి వద్ద అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడింది. దీంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానుకు తరలించారు. కాగా, లారీ రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో లారీని క్రేన్ సహాయంతో తొలగించడానికి ప్రయత్నిస్తున్నారు. ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఒడిశా రైళ్ల ప్రమాదం కోచ్ నుంచి దుర్వాసన.. రైల్వే అధికారుల వివరణ

భువనేశ్వర్: ఒడిశాలోని బాహానాగ బజార్ రైల్వే స్టేషన్ సమీపంలో గత శుక్రవారం మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదంలో ధ్వంసమైన కోచ్ నుంచి దుర్వాసన వస్తున్నట్లు స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ధ్వంసమైన ఆ రైలు బోగీలో మృతదేహాలు ఇంకా ఉండవచ్చని, అవి కుళ్లడం వల్లనే ఈ దుర్వాసన వస్తున్నట్లు ఆరోపించారు. రైళ్ల ప్రమాదం తర్వాత కొంత మంది ప్రయాణికుల ఆచూకీ తెలియకపోవడంతో ప్రమాద సంఘటనా స్థలం సమీపంలో నివసిస్తున్న జనం ఈ మేరకు అనుమానాలు వ్యక్తం చేశారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న రైల్వే అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రభుత్వ అధికారులతో కలిసి ప్రమాదంలో ధ్వంసమైన రైలు కోచ్‌లను మరోసారి పరిశీలించారు. ఆ దుర్వాసనకు కారణం ఏమిటన్నది తెలుసుకున్నారు. ధ్వంసమైన రైలు బోగీల్లో ఎలాంటి మృతదేహాలు లేవని తూర్పు రైల్వే సీపీఆర్వో ఆదిత్య కుమార్ చౌదరి తెలిపారు. దీనికి సంబంధించి ఎన్డీఆర్ఎఫ్ నుంచి రెండుసార్లు క్లియరెన్స్ పొందినట్లు చెప్పారు. మరోవైపు ప్రమాదానికి గురైన యశ్వంత్‌పూర్-హౌరా ఎక్స్‌ప్రెస్ పార్సిల్ వ్యాగన్‌లో మూడు టన్నుల గుడ్లు ఉన్నాయని ఆదిత్య కుమార్ తెలిపారు. ఆ గుడ్లు కుళ్లడంతో దుర్వాసన వస్తున్నదని చెప్పారు. ఈ నేపథ్యంలో పార్సిల్ వ్యాగన్‌లో ఉన్న మూడు టన్నుల గుడ్లను మూడు ట్రాక్టర్ల ద్వారా రైలు ప్రమాద స్థలం నుంచి తరలించినట్లు వివరించారు. కాగా, గత శుక్రవారం మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదంలో 288 మంది మరణించగా, వెయ్యి మందికిపైగా గాయపడ్డారు. కాళ్లు, చేతులు కోల్పోయిన వందలాది మంది వికలాంగులయ్యారు.



# జనంలోకి జనసేనాని...

## ప్రతి నియోజకవర్గంలో రెండు రోజులు

**కాకినాడ :** జనసేనాని జూన్ 14 నుంచి జిల్లాల్లో పర్యటించాలని నిర్ణయించుకున్నారు. అది ఆయన ప్రస్తుతం కేవలం కొన్ని నియోజకవర్గాల్లోనే పర్యటిస్తున్నారు దానికి కారణం, జనసేన బలం బలగం అంతా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనే ఉంది. అందుకే అక్కడే ఉన్న సామాజిక వర్గాల మద్దతు కోసం అయా జిల్లాల్లో పర్యటనలకు ఎంచుకోవడం, ఒక కారణమైతే , 2019లో పోటీచేసిన జనసేన పార్టీకి అత్యధిక ఓట్లు కూడా గుంటూరు నుంచి విశాఖపట్నం మధ్య ఉన్న ఈ ప్రాంతంలోనే వచ్చాయి. అందుకే ఈ నియోజకవర్గాలను ఎంచుకోవడమనేది రెండో కారణం. ఈ పర్యటనలో భాగంగా, ప్రతి నియోజకవర్గంలో రెండ్రోజులు యాత్ర కొనసాగిస్తూ వృత్తిదారులు, రైతులు, కర్షకులు, కూలీలు, ఇలా వివిధ వర్గాల వారిని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారిని కలిసేలా ప్రణాళిక రచించడం, అక్కడ జనసేనకు మద్దతు కూడగట్టటం కోసం రూట్ మ్యాప్ సిద్ధం చేయడం తెలివైన ఎత్తుగడే అని చెప్పాలి.'ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా', 'వైఎస్ఆర్‌సీపీ విముక్త పాలనే లక్ష్యం' గా జనసేన పోరాటం చేస్తుందని, పొత్తులపై తన వైఖరిని, రాబోయే కాలంలో తన రాజకీయ లక్ష్యాన్ని వివరిస్తూ కార్యకర్తలను మానసికంగా ఎన్నికల యుద్ధానికి సిద్ధం చేస్తున్నారు జనసేనాని. ఇదే విషయమై ఇప్పుడు ఆయన ప్రజలనూ ఒప్పించేలా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా జనసేన సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తలపెట్టిన వారాహి యాత్ర జనసేనానికి అగ్నిపరీక్ష. జనసేన గెలిస్తే ప్రజలకేంచేస్తుంది, జనసేన అంటున్న కామన్ మినిమమ్ ప్రోగ్రాంతో రాష్ట్రానికి జరిగే మేలేంటి? అన్ని వర్గాలు మెచ్చేలా సామాజిక న్యాయం ఎలా చేస్తారు అన్న అంశాలపై ఈ యాత్రలో స్పష్టత ఇవ్వాల్సిన అంశాలు. ఈ అంశాలే యాత్ర విజయానికి కీలకం, జనసేన కూడా తన బలమేంటో గుర్తించి, తనకు పట్టున్న ప్రాంతంపైనే దృష్టి పెట్టడం ఆ పార్టీకి శుభ పరిణామమే. కానీ సున్నితమైన సామాజిక వర్గ సమీకరణాల అంశంలో జోక్యం చేసుకోవడం అంత సులభం కాదు. కాబట్టి ఐక్యత సాధించడానికి జనసేనాని పకడ్బందీ ప్రణాళికలతో ముందుకు రాకపోతే, యాత్ర లక్ష్యం దారితప్పి గమ్యం చేరడం కష్టంగా మారొచ్చు. ఇక్కడ కేవలం మాట్లాడితే సరిపోదు. వారి మధ్య సఖ్యత తీసుకురావడానికి భరోసా ఇవ్వాలి. తమ పార్టీ అందరితో కలిసి ఉంటుందనే సామాజిక భావనను వారిలో పెంపొందించాలి. ఆయా వర్గాలకు తను ఏ విధంగా న్యాయం చేస్తారో వివరించాలి. ప్రభుత్వ వ్యతిరేకతపై విమర్శలు సంధించటానికి, అధికార వైఎస్ఆర్‌సీపీని తిట్టడానికే అయితే ఈ వారాహి యాత్ర వల్ల ఏ ఉపయోగమూ ఉండదు. ప్రజలను కష్టాల నుండి గట్టెక్కించడానికి జనసేన దగ్గర ఎలాంటి ప్రణాళికలున్నాయి? వాటిని ఎలా అమలు చేస్తారనేదే ఈ యాత్ర లక్ష్యం కావాలి. జనసేన చెప్పుకుంటున్నట్టుగా ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమం ఈ మూడు నినాదాలను ఎలా జోడిస్తారు? ఎలా ఈ మూడు లక్ష్యాలను సమతుల్యంలో నెరవేరుస్తారో పవన్ తన యాత్రలో ప్రజలకు వివరించాలి. టీడీపీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోని సైతం మార్చగల శక్తి సామర్థ్యాలు తమ పొత్తుకు ఉంటుందని జనసేనాని ప్రజల్లో నమ్మకం కలిగించాలి. గజమాలలు, అధికార పక్షాన్ని, మంత్రులను లేదా ఆ పార్టీలో ఉన్న కీలక నేతలపైన వ్యక్తిగత విమర్శలు, చౌకబారు వ్యంగ్యాస్త్రాలు సంధించకుండా సమయం వృథా చేయకుండా సమయాన్ని స్థానిక సమస్యలు రాష్ట్ర సమస్యలపై, అధికార పార్టీ వైఫల్యాలపై మాట్లాడుతూ వాటికి పరిష్కారాలను సూచిస్తే మంచిది. అలాగే స్థానిక సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపుతామో అక్కడే వివరించాలి. దీనికోసం పవన్ కళ్యాణ్ బృందం స్థానిక సమస్యలపై లోతుగా పరిశోధన చేసి సరైన పరిష్కారాలతో రోజువారీ నివేదికలు అందిస్తూ ఓటర్ల మనసు గెలుచుకోగలిగితే యాత్ర లక్ష్యం నెరవేరి 'వారాహి' విజయవంతం అవుతుంది. ఈ యాత్ర ద్వారా పవన్ కార్యకర్తలతో అనుబంధం పెంచుకోవాలి. తాను అందరివాడినని పవన్ ఈ యాత్ర ద్వారా తెలియజేయాలి. తాను తాత్కాలిక రాజకీయ నాయకుడిని కాదనే గట్టి సందేశాన్ని పవన్ ఈసారి అందిస్తారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. జనహితం కోసం జనసేన ఏం చేస్తుందో చాటి చెప్పాలి. ఈ యాత్ర జనహితార్థం జరిగితేనే 'జనసేనాని యాత్రకు జనం వస్తారు కానీ, ఓట్లుపడవు' అనే ముద్ర చెరిగిపోతుంది. అప్పుడే జనసేన కల నిజమవుతుంది ...ఈ యాత్ర జనహిత యాత్రగా మారుతుంది.

# టీడీపీకి సన్ స్ట్రోక్....

**విజయవాడ :** వారాల వ్యవధిలోనే టీడీపీకి రెండోసారి సన్ స్ట్రోక్ తగిలింది. మొన్నటికి మొన్న కోడెల శివప్రసాద్ కుమారుడు షాక్ ఇస్తే.. ఇప్పుడు బొజ్జల తనయుడు సైకిల్‌ను షేక్ చేశారు. దీంతో టీడీపీ తన వ్యూహాన్ని మార్చుకోవాల్సి వచ్చింది. తిరుపతి జిల్లాకు చెందిన వైసీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు పార్టీ చేరుతున్నట్టు చాలా రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. చివరకు డేట్ ఫిక్స్ అయింది. గురువారం సాయంత్రం చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరేందుకు ప్లాన్ చేసుకున్నారు. నాయుడు అనుచరులు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. చలో అమరావతి అంటూ హోర్డింగ్స్, కార్లు హంగామా మామూలుగా లేదు. శ్రీకాళహస్తి నుంచి బయల్దేరడమే ఆలస్యం అనుకున్నారంతా కానీ టీడీపీ నుంచి నాయుడికి ఫోన్ వెళ్లింది. ఇవాళ జాయినింగ్ వీలుపడదని తర్వాత డేట్ చెప్తామన్నారు. కట్ చేస్తే టీడీపీ లీడర్, బొజ్జల తనయుడు బొజ్జల సుధీర్ రెడ్డి విడుదల చేసిన వాయిస్ మెసేజ్ కాక రేపింది. నాయుడి సైకిల్ ఎక్కుదామన్న ఉత్సాహానికి గాలి తీసింది. దీంతో చంద్రబాబు తన ప్లాన్ మార్చేశారు. 14వ తేదీన ఇద్దరూ కష్టం రావాలని ఆదేశించారు. ఎస్సీవీ నాయుడి జాయినింగ్ గురించి తనకు తెలియదని... పార్టీ లీడర్లు సుధీర్ ఎవరూ వెళ్లాల్సిన అవసరం లేదని శ్రీకాళహస్తి టీడీపీ ఇన్‌ఛార్జ్ సుధీర్ రెడ్డి కేడర్ సందేశం పంపించారు. అది అలా వైరల్ అవుతూ టీడీపీ అధినాయకత్వానికి చేరింది. దీంతో ప్లాన్ మార్పులు చేర్పులు చేయాల్సి వచ్చింది. ముందు బొజ్జల సుధీర్ రెడ్డితో మాట్లాడి పరిస్థితి చక్కదిద్ది తర్వాత జాయినింగ్స్ పెట్టుకుంటే మంచిదని టీడీపీ భావిస్తోంది. ఇప్పటికే సత్తెనపల్లి ఇన్‌ఛార్జ్‌గా కన్నాను నియమించడంతో కోడెల శివప్రసాద్ కుమారుడు కోడెల శివరామ్ ఆగ్రహంతో ఉన్నారు. తనకు చంద్రబాబు అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వలేదని బహిరంగంగానే స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీంతో టీడీపీ హైకమాండ్ దిద్దుబాటు చర్యలకు దిగింది.

# ఏపీలో కాపు కాక

ఏపీలో 'కాపు' కేంద్రంగా వాడీవేడీ రాజకీయం మొదలైంది. ఈ నెల 14 నుంచి పవన్ కల్యాణ్ వారాహి యాత్ర మొదలు కానుంది. ఈ సమయంలో ముద్రగడ పద్మనాభం తెరపైకి వచ్చారు. వైసీపీ, జనసేన రాజకీయాలకు వైసీపీ విరుగుడు మంత్రాంగా ప్లాన్ చేస్తోంది. ఇదే తాజా ఏపీ రాజకీయ ముఖచిత్రం. ఎత్తుకు పైఎత్తులు వేయడం రాజకీయాల్లో సహజమైనా.. ప్రధాన పార్టీలు మాత్రం.. వారికి ఇంకాస్త పదును పెడుతున్నాయి. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ.. ఏపీలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఈ నెల 14 నుంచి పవన్ కల్యాణ్ వారాహి యాత్ర మొదలు కానుంది. ప్రతిపాడు నియోజకవర్గం నుంచి ఆయన యాత్ర ప్రారంభిస్తున్నారు.అయితే పవన్ కళ్యాణ్ యాత్రకు విరుగుడు మంత్రం వేయాలని వైసీపీ అనుకుంటుంది ఏమో.. సడెన్‌గా మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం తెరపైకి వచ్చారు. ముద్రగడతో వైసీపీ నేతలు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పవన్ యాత్రకు కేవలం ఐదురోజుల ముందు అల్పాహార విందు పేరుతో.. వైసీపీ నేతలు ముద్రగడతో సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. సంచలన రాజకీయ నిర్ణయాలకు వేదిక కిర్లంపూడి. గతంలో కూడా ముద్రగడ పద్మనాభం అనేక మంది రాజకీయ ప్రముఖులతో సమావేశం అయ్యారు. కానీ.. వైసీపీ నేతలతో తాజా భేటీకి బలమైన గ్రౌండ్ వర్క్ ఉందన్నది విశ్లేషకుల మాట.పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర సాగే నియోజకవర్గాలు ఎక్కువగా కాపు సామాజికవర్గం ప్రభావం ఉన్నవే. ప్రతిపాడు నియోజకవర్గంలో మొదలై పిఠాపురం, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, ముమ్మిడివరం, అమలాపురం, పి గన్నవరం, రాజోలు నుంచి పశ్చిమగోదావరి జిల్లాకి ప్రవేశిస్తుంది. పశ్చిమ గోదావరి జిల్లాలో పాలకొల్లు, నర్సాపురం, భీమవరం యాత్ర సాగుతుంది. ఒక్క రాజోలు మినహా మిగతా నియోజకవర్గాలన్నీ గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఖాతాలో పడ్డవే. రాజోలులో జనసేన నుంచి గెలిచిన రాపాక వర ప్రసాద్ సైతం తర్వాత అధికారపార్టీకి జైకొట్టారు.పైగా జనసేనకు సానుకూలంగా ఉన్న నియోజకవర్గాల్లో పవన్ కల్యాణ్ పాదయాత్ర చేస్తే పట్టు అవుతుందనేది ఆ పార్టీ వాదన. దీంతో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో పవన్ కల్యాణ్ వారాహి యాత్ర ప్రభావం తగ్గించే పనిలో వైసీపీ ఉన్నట్టు చర్చ జరుగుతోంది. ముద్రగడ పద్మనాభంతో వైసీపీ నేతల భేటీని ఆ కోణంలోనే చూస్తున్నారు. ఒకే ఒక్క నియోజకవర్గం.. పిఠాపురం. కాపు ఓటర్లు ఎక్కువగా ఉన్న సెగ్మెంట్. గత ఎన్నికల్లో భీమవరం, గాజువాకలు అటెన్షన్ క్రియేట్ చేస్తే.. ఇప్పుడు పిఠాపురం చర్చలకు సెంటర్ పాయింట్‌గా మారుతోంది.వచ్చే ఎన్నికల్లో పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేయొచ్చనే టాక్ నడుస్తోంది. ఇదే పిఠాపురంలో వైసీపీ నుంచి ముద్రగడ పద్మనాభం బరిలో ఉంటారని కూడా ప్రచారం జరుగుతోంది. దీంతో కిర్లంపూడిలో ముద్రగడతో వైసీపీ నేతల అల్పాహార విందు పిఠాపురాన్ని కూడా కీలకంగా మార్చేసింది. ఇక్కడ ఇంకో పాయింట్ కూడా ఉంది. ప్రస్తుతం వైసీపీ కాకినాడ ఎంపీగా ఉన్న వంగా గీత సైతం వచ్చే ఎన్నికల్లో పిఠాపురం అసెంబ్లీ టికెట్ ఆశిస్తున్నారు. తాజాగా ముద్రగడతో భేటీ అయిన వైసీపీ బృందంలో వంగా గీత కూడా ఉన్నారు.

# జింక మాంసమంటూ కుక్క మాంసం విక్రయం

**నిర్మల్ :** కేటుగాళ్లు కొత్త పద్ధతుల్లో ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ఇందుకోసం ఎంతకైనా దిగజారుతున్నారు. తాజాగా నిర్మల్ జిల్లాలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కుక్కను చంపి జింక మాంసం అంటూ విక్రయించడం స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. లక్ష్మణచందా గ్రామంలో ఓ పెంపుడు కుక్కను దొంగిలించి.. జింక మాంసం అంటూ దుండగులు విక్రయించారు. సీసీ టీవీలో కుక్క దొంగతనానికి సంబంధించిన వీడియో రికార్డు అయ్యింది. పోలీసులు ఎంక్వైరీ చేయడంతో అసలు నిజం బయటపడింది. కుక్కను దొంగిలించిన శ్రీనివాస్, వరుణ్ అనే వ్యక్తులను పోలీసులు విచారించారు. దీంతో జింక మాంసం పేరుతో కుక్క మాంసాన్ని విక్రయించామని నిందితులు ఒప్పుకున్నారు. దీంతో కుక్క మాంసం కొన్న వారితో పాటు స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు నిందితులపై కేసు నమోదు చేశారు.

# నెల్లూరులో అనిల్ వర్సెస్ రూప్

**నెల్లూరు :** నెల్లూరు సిటీ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ కి పోటీగా మరో వర్గం అక్కడ పూర్తి స్థాయిలో చక్రం తిప్పుతోంది. ఆ మధ్య సీఎం జగన్ దగ్గర పంచాయితీ జరిగినా వ్యవహారం సద్దుమణగలేదు. ఇప్పుడు నెల్లూరు సిటీ వైసీపీలో రెండో పవర్ సెంటర్ రెడీ అయింది. ఎమ్మెల్యే అనిల్ ఆఫీస్ పేరు రాజన్న భవన్ అయితే, రెండో పవర్ సెంటర్ పేరు జగనన్న భవన్. అనిల్ వ్యతిరేక వర్గమంతా ఇక్కడకు చేరుకుంది. రూప్ కుమార్ యాదవ్ ఆఫీస్ గా జగనన్న భవన్, నెల్లూరు వైసీపీలో సరికొత్త రాజకీయ వేదికగా మారుతోంది. నెల్లూరు నగరంలో సిటీ ఎమ్మెల్యే అనిల్ ఆఫీస్ రాజన్న భవన్ కి పోటీగా జగనన్న భవన్ ప్రారంభమైంది. రాష్ట్రంలో ఇదే మొట్టమొదటి జగనన్న భవన్ అని, ఈ భవనం ప్రారంభోత్సవం సంతోషంగా ఉందని అన్నారు నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్. ఇటీవల అనిల్ తో వచ్చిన విభేదాలతో రూప్ కుమార్ టాక్ ఆఫ్ ది సిటీగా మారారు. ఆమధ్య సీఎం జగన్ సయోధ్య చేసినా అనిల్, రూప్ కుమార్ తాము కలిసేదే లేదని చెప్పారు. ఇప్పుడు అనిల్ ఆఫీస్ కి పోటీగా.. రూప్ కుమార్ కొత్త ఆఫీస్ ప్రారంభించారు. ఈ ఆఫీస్ కి అనిల్ వ్యతిరేక వర్గం హాజరైంది. నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ సహా ఇతర నాయకులు రూప్ కుమార్ వెంట నడిచారు. ఇకపై నెల్లూరు సిటీలో ఇది మరో కొత్త పవర్ సెంటర్ గా మారబోతోంది. అనిల్, రూప్ కుమార్ మధ్య చాన్నాళ్లు పరోక్ష యుద్ధం జరిగింది. ఇటీవల ఇద్దరూ బయటపడ్డారు. నీ గుట్టు మట్లు నాకు తెలుసు అంటే, నీ జాతకం నా దగ్గర ఉందంటూ హెచ్చరికలు కూడా జారీ చేసుకున్నారు. అయితే ఇద్దరూ అక్కడితో ఆగిపోయారు. ఎవరు నోరు తెరిచినా అంతిమంగా పార్టీకి నష్టం కాబట్టి, పార్టీ పెద్దలు జోక్యం చేసుకుని సర్ది చెప్పినట్టు తెలుస్తోంది. అయితే నెల్లూరు సిటీలో అనిల్ కి టికెట్ దక్కనీయకుండా రూప్ కుమార్ పావులు కదుపుతున్నారు. వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, జగన్ తొలి కేబినెట్ లోనే మంత్రి అయిన అనిల్ కుమార్ యాదవ్ కి ఇది నిజంగా పరీక్షా సమయమే అని చెప్పాలి. సొంత ఊరిలోనే అందులోనూ సొంత కుటుంబంనుంచే ఆయనకు శత్రువులు బయలుదేరారు. దీంతో అనిల్ కి రాజకీయ ఉక్కపోత మొదలైంది. రూప్ కుమార్ కి సిటీలో మంచి పట్టు ఉంది. ఆయన నేరుగా ఎమ్మెల్యే టికెట్ ఆశించకపోయినా.. అనిల్ కి రాకుండా చేస్తే సగం విజయం సాధించినట్టే అనుకుంటున్నారు. అందుకే ఆయనకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. పార్టీపట్ల విధేయత ప్రదర్శిస్తూనే అనిల్ కి వ్యతిరేకంగా రాజకీయం చేస్తున్నారు. నెల్లూరులో అనిల్ ని ఒంటరి చేయాలనే ప్రయత్నాలు మాత్రం జోరుగా సాగుతున్నాయి. మంత్రి కాకాణితో అనిల్ కి పంచాయితీ ఉంది, అటు ఎంపీ ఆదాలతో కూడా అనిల్ కి సఖ్యత లేదని అంటారు. అయితే అప్పుడప్పుడు వారిద్దరూ కలవడంతో ఈ పుకార్లకు ఫుల్ స్టాప్ పడినట్టే చెప్పుకోవాలి. కానీ సొంత నియోజకవర్గంలోనే ఇప్పుడు అనిల్ వ్యతిరేక వర్గం ఆఫీస్ కూడా ప్రారంభించి పని మొదలు పెట్టిందంటే పరిస్థితి ఎంత సీరియస్ గా ఉందో అర్థం చేసుకోవచ్చు. రెండు వర్గాలు కలసిపోతేనే నెల్లూరులో వైసీపీ బలంగా ఉంటుంది. లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు చీలే ప్రమాదం ఉంది.

# అంబటి రాయుడికి టీడీపీ బంపర్ ఆఫర్

గుంటూరు : దేశవ్యాప్తంగా ప్రస్తుతం క్రికెట్ ఫీవర్ నడుస్తోంది. ఐపీఎల్ పుణ్యమా అంటూ క్రికెట్ పట్ల సామాన్యులు సైతం ఆసక్తి చూపిస్తున్నారు. అంతేకాదు క్రికెటర్లకు గతంలో ఎన్నడూ లేని విధంగా ఆదరణ సైతం లభిస్తోంది. ఇలా తెలుగు క్రికెటర్ అంబటి రాయుడు సైతం క్రికెట్‌లో మాంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. అయితే క్రికెట్‌కు అంబటి రాంబాబు గుడ్ బై చెప్పేశాడు. త్వరలోనే సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తానని కూడా ప్రకటించేశాడు. దీంతో ఇక అంబటి రాయుడు పొలిటీషియన్‌గా అవతారం ఎత్తుతారని ప్రచారం జరుగుతుంది. గతంలో ఎంతోమంది క్రికెటర్లు రిటైర్మెంట్ అనంతరం పాలిటిక్స్‌లోకి ఎంటరైన సంగతి తెలిసిందే. అదే కోవలో అంబటి రాయుడు సైతం రాజకీయాల్లోకి ఆరంగేట్రం చేస్తారని జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఏం మాట్లాడినా ట్విటర్ వేదికగా అంబటి రాయుడు స్పందించిన సంగతి తెలిసిందే. అంతేకాదు ఇటీవలే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో కూడా ప్రత్యేకంగా భేటీ అయ్యారు. దీంతో అంబటి రాయుడు వైసీపీలో చేరడం ఖాయమనే ప్రచారం జరిగింది. అయితే అంబటి రాంబాబు మాత్రం ప్రస్తుతం ఏ రాజకీయ పార్టీలో చేరతారనేదానిపై ఎలాంటి క్లారిటీ ఇవ్వడం లేదు. దీంతో టీడీపీ అంబటి రాయుడుకు గాలం వేసే పనిలో పడిందని తెలుస్తోంది. అంబటి రాయుడు తాత టీడీపీ కార్యకర్త. టీడీపీ హయాంలోనే గ్రామ సర్పంచ్‌గా కూడా పనిచేశారు. దీంతో అంబటి రాయుడు కూడా తాత బాటలోనే పయనిస్తూ టీడీపీలో చేరాలని ఆ పార్టీ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.టీం ఇండియా క్రికెటర్ అంబటి రాయుడు క్రికెట్‌కు గుడ్ బై చెప్పేసిన సంగతి తెలిసిందే. దీంతో అంబటి రాయుడు సెకండ్ ఇన్నింగ్స్ పాలిటిక్స్‌తో మె?దలు పెట్టాలని పలువురు సూచిస్తున్నారు. అంతేకాదు అంబటి రాయుడు పాలిటిక్స్ పట్ల ఆసక్తి చూపిస్తున్నాడు. ఇందుకు అంబటి రాయుడు ట్విటర్ నిదర్శనంగా చెప్పుకోవచ్చు. దీంతో అంబటి రాయుడు కోసం రాజకీయ పార్టీలు క్యూ కడుతున్నాయి.

అంబటి రాయుడు రాజకీయాల్లో ఎంట్రీ ఇస్తారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో తమ పార్టీలో చేరాలంటూ పలువురు ఆహ్వానం పంపినట్లు తెలుస్తోంది. అంబటి రాయుడుకు స్వతహాగా వైఎస్ జగన్‌పట్ల ఆసక్తి చూపుతుంటారు. గత కొన్ని రోజులుగా వైసీపీ పాలనపై ప్రసంసలు కురిపిస్తున్నారు. అదే టైంలో వైఎస్ జగన్ ట్వీట్స్‌ను కూడా రీట్వీట్స్ చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో అంబటి రాయుడు వైసీపీలో చేరతారనే ప్రచారం జరిగింది. కానీ దీనిపై ఎలాంటి క్లారిటీ రాలేదు. మరోవైపు కాపు సామాజిక వర్గానికి చెందిన అంబటి రాయుడు జనసేనలో చేరితే బాగుంటుందని పలువురు సూచిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే కాంగ్రెస్,బీఆర్ఎస్ సైతం ఎవరి ప్రయత్నాలు వాళ్లు చేస్తున్నారు.ఇకపోతే అంబటి రాయుడును ఎలా అయిన తమ పార్టీలో చేర్చుకోవాలనే ఆలోచనలో టీడీపీ ఉన్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే అంబటి రాయుడు అవసరం టీడీపీ అంత అత్యవసరం. గుంటూరు జిల్లా పొన్నూరు మండలం వెల్లలూరుకు చెందిన అంబటి రాయుడును పార్టీలో చేర్చుకుని గుంటూరు లోక్‌సభ బరిలో దించితే ఎలా ఉంటుందనే ఆలోచనలో టీడీపీ ఉన్నట్లు సమాచారం. గత ఏడాదికాలంగా గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఒకానొక సందర్భంలో వచ్చే ఎన్నికలకు దూరంగా ఉంటానని ప్రకటించేశారు. దీంతో టీడీపీకి గుంటూరు లోక్‌సభ అభ్యర్థి కరువు అయ్యారు. ఈ టికెట్ ఆశిస్తున్న నాయకులు చాలా మంది ఉన్నప్పటికీ గల్లా జయదేవ్ అంతటి ఛరిష్మాలేకపోవడం చంద్రబాబులో ఆందోళన కలుగుతుందట. అదే అంబటి రాయుడులాంటి క్రికెటర్ గనుక వస్తే టీడీపీ గెలుపు ఈజీ అవుతుందని ఆ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.అంబటి రాయుడిని పార్టీలోకి తీసుకువచ్చేందుకు టీడీపీ గాలం వేస్తున్నట్లు తెలుస్తోంది. 'మీ తాత గతంలో టీడీపీ సర్పంచ్' గతాన్ని టీడీపీ అంబటి రాయుడికి గుర్తు చేస్తోంది. టీడీపీ అంటే అంబటి కుటుంబానికి అభిమానం ఎక్కువ అని అలాగే అంబటి రాయుడు కుటుంబానికి టీడీపీ సముచిత గౌరవం కల్పించిందని ఆపార్టీ చెప్తోంది. తాత అడుగు జాడల్లో నడుస్తూ టీడీపీలో చేరితే ఎంపీ టికెట్ ఆఫర్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరి అంబటి రాయుడు తాత బాటలో పయనించి టీడీపీలో చేరతారా? లేక ఇష్టమైన వైఎస్ జగన్ వెంట అడుగులు వేస్తాడా? కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో సామాజిక వర్గం ఒత్తిళ్లతో జనసేనలో చేరతారా అనే చర్చ జరుగుతుంది. మరోవైపు క్రికెటర్ అజారుద్దీన్ సైతం అంబటి రాయుడుతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌లో చేరితే ఎంపీ టికెట్ ఇస్తామని ఆఫర్ చేసినట్లు ప్రచారం జరుగుతుంది. మరి అంబటి రాయుడు ఏ పార్టీలో చేరతారు? సెకండ్ ఇన్నింగ్స్ పాలిటిక్సేనా లేక క్రికెట్ కోచ్‌గా అవతారం ఎత్తుతారా అనేది తెలియాలంటే మరికొన్ని నెలలు వేచి చూడాల్సిందే.

# ఉద్యోగులు... టర్న్ అయిపోయినట్టేనా

**విజయవాడ :** ఎన్నికలకు మరో 9 నెలలు సమయం మాత్రమే మిగిలి ఉంది. దీంతో మళ్లీ అధికారం చేపట్టే దిశగా సీఎం వైఎస్ జగన్ ఎన్నికల వ్యూహాలు అమలు చేస్తున్నారు. లెక్కలు వేసుకుంటూ.. ముందుకు అడుగులు వేస్తున్నారు. పార్టీకి ఉన్న ఓటు బ్యాంక్‌ను ఎక్కడా పడి పోకుండా జాగ్రత్త పడుతున్నారు. "9 నెలలు కష్టపడండి. మళ్లీ మన పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత నాది" అంటూ మంత్రులకు సీఎం జగన్ భరోసా ఇచ్చారు. నిన్నటి కేబినెట్ భేటీతో సీన్ మొత్తం మార్చేశారు.

ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారంటూ ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్న వేళ.. సీఎం జగన్ మరికొన్ని కీలక నిర్ణయాల అమలు దిశగా అడుగులు వేస్తున్నారు. గత ఎన్నికల్లో వైఎస్ జగన్ అమలు చేసిన ప్రాంతీయ, సామాజిక సమీకరణాల దెబ్బకు టీడీపీ ఘోరంగా పరాజయమైంది. ఎవరూ ఊహించని రీతిలో టీడీపీకి 23, వైసీపీకి 151 సీట్లు వచ్చాయి. ఇక ఇదే సీన్‌ను మళ్లీ రిపీట్ చేయాలని సీఎం జగన్ భావిస్తున్నారు. దీంతో ఈ ఎన్నికలు చంద్రబాబు, వైఎస్ జగన్‌కు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఇటీవల చంద్రబాబు.. టీడీపీ మేనిఫెస్టో ప్రకటించారు. దీనిపై ప్రజల నుంచి భిన్నాభిప్రాయాలు వచ్చాయి. సీఎం జగన్ మాత్రం తన సంక్షేమ పథకాలే తనకు తిరిగి అధికారాన్ని కట్టబెడతాయని చాలా ధీమాతో ఉన్నారు. త్వరలోనే లబ్ధిదారులను పెరిగేలా చేయడమే లక్ష్యంగా.. సంక్షేమ చక్ర పేరుతో ఈ నెల 15వ తేదీ నుంచి డోర్ డోర్ టు సర్వేను సీఎం జగన్ ప్రారంభించనున్నారు. ఎన్నికల సమయం కావడంతో ఉద్యోగుల సమస్యలపై నిన్నటి కేబినెట్ భేటీలో సీఎం జగన్ కీలక నిర్ణయాలు తీసుకుని తనవైపు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేశారు. సీఎం వైఎస్ జగన్ తీసుకున్న తాజా నిర్ణయాలను ఉద్యోగ సంఘాలు స్వాగతించాయి. దీంతో ప్రభుత్వ ఉద్యోగుల ఓటు బ్యాంకును తన వైపు తిప్పుకోవడంలో సీఎం జగన్ తనదైన ముద్ర వేశారు. అటు మహిళా ఓటు బ్యాంకును సుస్థిరం చేసుకునే పనులను కూడా వేగవంతం చేశారు. ఇప్పటికే మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వైసీపీ ప్రభుత్వం.. 30 లక్షల ఇళ్లు అందించడం ద్వారా ఓటు బ్యాంకును కోల్పోకుండా చూసుకుంటోంది. ఈ నెల 28న అమ్మ ఒడి నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. 44 లక్షల మంది మహిళల ఖాతాల్లో రూ.15 వేల చొప్పున నగదును ప్రభుత్వం జమ చేయనుంది. ఇలా ప్రధాన ఓటు బ్యాంక్‌ను సీఎం జగన్ కాపాడుకుంటూ వస్తున్నారు. ఈ ఓటు బ్యాంకే వచ్చే ఎన్నికల్లో గెలుపుకు డిసైడింగ్ ఫ్యాక్టర్ కానుంది.

# అవినాష్ రెడ్డికి పదవీ గండం...?

**కడప :** కడప ఎంపీ అవినాష్ కు కపడ చేజారిపోయిందా? ఆయనకు వైసీపీ టికెట్ దక్కే అవకాశం లేదా? ఒక వేకడప ఎంపీ అవినాష్ రెడ్డిని వైసీపీ దూరం పెట్టేస్తుందా? అంటే వైసీపీ వర్గాలు ఔననే అంటున్నాయి. అలా పెట్టకుండా వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కడప లోక్ సభ నుంచి అవినాష్ కే పార్టీ టికెట్ ఇస్తే.. ఆయన గెలుపు అనుమానమేనని, అనుమానమేమిటి.. ఆయన ఓటమి తథ్యమని అంటున్నాయి. ఇందుకు వైఎస్ వివేకా హత్య కేసులో అవినాష్ ప్రమేయాన్ని కడప వాసులు గట్టిగా నమ్ముతుండటమే కారణమని చెబుతున్నాయి. అవినాష్ తల్లి అనారోగ్యం పేరుతో కర్నూలు ఆస్పత్రి వద్ద చేసిన హంగామా తరువాత జిల్లా వ్యాప్తంగా అవినాష్ రెడ్డి ప్రతిష్ట దిగజారిందనీ, వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకు కడప ఎంపీ టికెట్ విషయమే కారణమని జనం గట్టిగా నమ్ముతున్నారని చెబుతున్నారు. ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవలసిన అంశం ఏమిటంటే.. అవినాష్ రెడ్డికి ఏపీ ముఖ్యమంత్రి జగన్ తో ఉన్న బంధుత్వం. బాబాయ్ వివేకానందరెడ్డితో జగన్ కు ఉన్న విభేదాలు. జగన్ తండ్రి వైఎస్ బతికి ఉన్న సమయంలోనే జగన్ కు కడప ఎంపీ టికెట్ కోసం పంచాయతీ జరిగింది. ఆ సందర్భంగా జగన్ వివేకాతో దురుసుగా ప్రవర్తించిన విషయం అప్పటి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ వరకూ వెళ్లింది. అదలా ఉంచితే.. వైఎస్ వివేకా మరణం తరువాత కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి సొంత పార్టీ వైసీపీని ఏర్పాటు చేసుకున్నారు. బంధుత్వం కారణంగా వివేకాను సొంత పార్టీలోకి చేర్చుకున్నప్పటికీ జగన్ ఆయనను దూరంగా ఉంచుతూనే వచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో పరోక్షంగా ఆయన ఓటమికి కారణమయ్యారన్న ఆరోపణలూ ఉన్నాయి. అప్పట్లో వివేకా ఎమ్మెల్సీగా పరాజయం కావడం వెనుక అవినాష్ కీలకంగా వ్యవహరించారని చెబుతారు. అవన్నీ పక్కన పెడితే..కడప ఎంపీ సీటు విషయంలో వివేకా గట్టిగా పట్టుబట్టారనీ, అయితే షర్మిల లేదా తాను పోటీ చేయాలి తప్ప అవినాష్ కు వైసీపీ టికెట్ ఇస్తే సహించేది లేదని కరాఖండీగా చెప్పడంతోనే ఆయన ఎలిమినేషన్ కు కుట్ర జరిగిందని చెబుతారు. జగన్ సోదరి షర్మిల అయితే బాబాయ్ వివేకానందరెడ్డి కడప ఎంపీ సీటు విషయంలో గట్టిగా నిలబడ్డారని బహిరంగంగానే చెప్పారు. ఇక సీబీఐ కూడా వివేకా హత్యకు రాజకీయకారణాలున్నాయని విస్పష్టంగా పేర్కొంది. కడప వాసులు కూడా వివేకా హత్య విషయంలో అవినాష్ ప్రమేయం ఉందనే విశ్వసిస్తున్నారు. అందుకే అవినాష్ 2024 ఎన్నికలలో అవినాష్ పోటీ చేస్తే ఓడించడం తథ్యం అని చెబుతున్నారు. వైఎస్ కుమారుడిగా జగన్ కు కపడపై ఎంత పట్టు ఉన్నప్పటికీ... వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ కఃను కాపాడేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలను మాత్రం కడపవాసులు తప్పుపడుతున్నారు. దీంతో జగన్ కు అవినాష్ ను కడప నుంచి దూరం పెట్టడం తప్ప మరో మార్గం లేని పరిస్థితి ఏర్పడింది. అయితే అవినాష్ ను కాకుండా మరెవరిని నిలబెట్టాలన్న విషయానికి వస్తే.. అక్కడా జగన్ కు తాను దూరం పెట్టిన తల్లిని మళ్లీ తీసుకువచ్చి నిలబెడితే తప్ప ఆ సీటును కాపాడుకోలేని పరిస్థితి ఉందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. సరే జగన్ వెళ్లి తల్లిని కడప నుంచి వైసీపీ అభ్యర్థిగా నిలబడమని అర్థిస్థారా? అలా అర్థించినా, గౌరవాధ్యక్షురాలి పదవి నుంచి 'సగౌరవంగా' సాగనంపిన కొడుకు అభ్యర్థనను ఆమె ఔదాలుస్తారా అన్నవి ప్రశ్నలే? మొత్తం మీద అక్కడ నిలబడేది ఎవరన్నది పక్కన పెడితే ఆ సీటు అవినాష్ చేయి జారిందని మాత్రం నిస్సందేహంగా చెప్పవచ్చు.

# సారపాకలో దారుణ హత్య

**భద్రాద్రి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలోని -మసీదు రోడ్ లో తన నివాసం లో ఉంటున్నఎస్ డి జాఫర్ (రఫీ)(38)ని అతని ఇంట్లోనే దారుణంగా హత్య చేసారు. మృతుడు ఐటీసీ కర్మాగారంలో క్యాజువల్ ఉద్యోగం చేస్తున్నాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సూర్యాపేటకు పర్యాటక శోభ

**- షికారు బోటును ప్రారంభించిన మంత్రి జగదీష్ రెడ్డి**

**- అంతర్జాతీయ పర్యాటక కేంద్రానికి అడుగులు**

**సూర్యాపేట** సూర్యాపేటకు పర్యాటక శోభ సంతరించుకుంది. మిని ట్యాన్క్ బండ్ గా రూపాంతరం చెందిన సద్దుల చెరువులో.. షికారు బోటును రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రారంభించారు. సద్దుల చెరువును అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక కేంద్రంగా రూపాంతరం చెందడానికి తొలి అడుగు పడ్డట్లయింది. శుభాకార్యాలు జరుపు కునేందుకు వీలుగా త్వరలో మినీ కృయిజ్ షిప్, ఫైబర్ జెట్ లను ఏర్పాటు చేసునున్నట్లు మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు.

# 2026 ఎన్నికలే లక్ష్యంగా విజయ్

**చెన్నై :** తమిళనాట హీరో విజయ్ పాపులారిటీ ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అత్యధిక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న దక్షిణాది హీరోలలో విజయ్ ఒకరు. తాజాగా ఆయన రాజకీయ అరంగేట్రం గురించిన వార్తలు వినిపిస్తున్నాయి. 2026 అసెంబ్లీ ఎలక్షన్లు లక్ష్యంగా ఆయన సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ మేరకు విజయ్ రాజకీయ రంగలోకి అడుగుపెట్టబోతున్నట్లు నెట్టింట వార్తలు జోరందుకున్నాయి. పైగా ఈ మధ్యకాలంలో విజయ్ తమిళనాడులో పలు చోట్ల సంక్షేమ కార్యక్రమాల్లోనూ చురుగ్గాపాల్గొంటున్నారు.

ప్రపంచ ఆకలి దినోత్సవం సందర్భంగా నటుడు విజయ్ అందరికీ కేంద్రం ఆహారాన్ని అందించాలని నినాదాలు చేశారు. అంతేకాకుండా తమిళనాడులోని పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మరోవైపు పలువురు రాజకీయ నేతల బర్త్ డే వేడుకలకు వరుసగా హాజరవుతున్నారు.ఇక తాజాగా 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గం నుంచి పదో తరగతి, ఇంటర్మీడియట్లో అత్యధిక మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు జూన్ 17న ఘనంగా సత్కరించనున్నారు. చెన్నై నీలగిరిలోని ఆర్కే కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ కార్యక్రమ నిర్వహణకు పెద్ద ఎత్తున్న ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థులకు బహుమతులు ప్రధానంతోపాటు, నగదు ప్రోత్సహకం కూడా అందించనున్నట్లు ఇప్పటికే విజయ్ పీపుల్స్ మూవ్‌మెంట్ ప్రకటించింది కూడా. గత కొంతకాలంగా విజయ్ కార్యచరణ చూస్తుంటే ఆయన రాజకీయాలను కేంద్రీకృతం చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో విజయ్ త్వరలో రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. అందుకే నియోజకవర్గం అనే పదం ప్రస్తావనకు వచ్చిందని పలువురు అభిమానులు భావిస్తున్నారు. 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం ఆయన నియోజకవర్గాలపై దృష్టి సారిస్తున్నారా? అనే సందేహం కూడా లేకపోలేదు.మరోవైపు విజయ్ పీపుల్స్ ఫోరమ్‌లో మత్స్యకారులు, మహిళా, విద్యార్థి, కార్మిక టీంలతో సహా మొత్తం 10 టీంలు ఉన్నాయి. ఈ పది టీంల ద్వారా 2026 ఎన్నికలు లక్ష్యంగా విజయ్ తన కార్యకలాపాలను 234 నియోజక వర్గాలో విస్తరింపజేయనున్నట్లు సమాచారం. ఇక విజయ్ రాజకీయ ప్రవేశం గురించిన వార్తలు రావడం ఇదేం తొలిసారి కాదు. ఇవి ఎంతరకు నిజమో తేలాలంటే దళపతి మౌనం వీడాల్సిందే. ఏదిఏమైనా సినీ గ్లామర్ రాజకీయాల్లో అందలం ఎక్కించడం మన దేశ రాజకీయాల్లో కొత్తేం కాదు.

# సర్వే ఆధారంగానే గులాబీ టిక్కెట్లు

**హైదరాబాద్ :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ బంధువులకు టిక్కెట్ కోసం ఒత్తిడి చేయవద్దని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకత్వం పార్టీ ఎమ్మెల్యేలను కోరింది. మెరిట్, సర్వే నివేదికల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని నాయకత్వం స్పష్టం చేసింది. కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ వయస్సు, ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా తమను రిలీవ్ చేయాలని, వారి స్థానంలో తమ బంధువులను పరిగణనలోకి తీసుకోవాలని పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావును అభ్యర్థించారు.

పార్టీ అధిష్టానం తమకు టిక్కెట్లు నిరాకరించిన నేపథ్యంలో మరికొంత మంది తమ బంధువులకే టిక్కెట్లు ఇవ్వాలని కోరుతున్నారు. కొందరు ఎమ్మెల్యేలు తమకు, తమ బంధువులకు టిక్కెట్లు ఇవ్వాలని కోరారు. బాన్సువాడ ఎమ్మెల్యే, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో పాటు ఎమ్మెల్సీ, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తమ బంధువులకే టికెట్లు కోరుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కానీ వారి సిఫార్సులు లేదా అభ్యర్థనల ఆధారంగా వారి స్థానంలో లేదా ఇతర నియోజకవర్గాల్లో వారికి టిక్కెట్లు ఇవ్వడానికి విముఖంగా ఉన్నట్లు పార్టీ నాయకత్వం స్పష్టం చేసినట్లు సమాచారం. పోచారం శ్రీనివాస్‌రెడ్డి వయస్సు, ఆరోగ్యం వంటి కారణాలతో ఆయన స్థానంలో బాన్సువాడ నుంచి ఇద్దరు కుమారుల్లో ఒకరికి టిక్కెట్ ఇవ్వాలని కోరగా, సీఎం నిరాకరించారని, అంతర్గత సర్వేలు తనకు అనుకూలంగా ఉన్నాయని మళ్లీ పోటీకి సిద్ధం కావాలని కోరారు.

ఇక తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఒక సెగ్మెంట్ నుంచి తన కుమారుడు టి.సాయి కిరణ్ యాదవ్‌కు టికెట్ ఇవ్వాలని కోరినట్లు సమాచారం. సాయి కిరణ్ 2019లో టీఆర్ఎస్ టిక్కెట్‌పై సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి జి. కిషన్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. సర్వే రిపోర్టుల ఆధారంగానే టిక్కెట్లు ఇస్తామని, సిఫార్సులు, అభ్యర్థనల ఆధారంగా కాదని పార్టీ అధిష్టానం స్పష్టం చేసినట్లు సమాచారం. సుఖేందర్ రెడ్డి తన కుమారుడు గుత్తా అమిత్ రెడ్డికి నల్గొండ లేదా మునుగోడు అసెంబ్లీ స్థానం నుండి టిక్కెట్టు కోరుతున్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న తనయుడు జోగు ప్రేమేందర్‌కు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తనయుడు డి.ప్రశాంత్‌రెడ్డికి, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే తనయుడు హరీష్ షిండేకు టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. అయితే ఈ బంధుప్రీతికి బీఆర్ఎస్ నో అంటోందని రాజకీయ వర్గాలు అంటున్నాయి.

# బీజేపీపై అస్త్ర సన్యాసం

కవితను అరెస్ట్ చేయడం కోసం వ్యూహాత్మకంగా పావులు కదుపుతోందని తెలియడంతో కేసీఆర్ కాళ్లబేరానికి వెళ్లారని సమాచారం. ఈ క్రమంలోనే బీజేపీపై విమర్శలు చేయడం లేదని తెలుస్తోంది. తానే కాదు. తన కొడుకు కేటీఆర్, కూతురు కవితతో కూడా కేంద్రాన్ని పల్లెత్తు మాట అనొద్దని ఆదేశించారని తెలుస్తోంది. మరోవైపు బీజేపీని తెలంగాణలో బలహీన పర్చేందుకే కేసీఆర్ వ్యూహాత్మకంగా కాంగ్రెస్‌కు హైప్ తెస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అందుకే బీజేపీని విమర్శించకుండా కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా కేసీఆర్ వ్యూహం ఎంటో అటు బీఆర్ఎస్ నేతలకే అంతు చిక్కడం లేదు.

# కేంద్రానికి రెజ్లర్ల అల్టిమేటం

తేల్చి చెప్పారు. సమస్యల పరిష్కారానికిజూన్ 15 వరకు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ సమయం ఇచ్చారని.. తర్వాత ఏం చేయాలన్న దానిపై భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. తాము రోజు రోజుకూ మానసికంగా ఎంత తీవ్రంగా బాధపడుతున్నామో ప్రభుత్వానికి అర్థం కావడం లేదని ఆరోపించారు.

### ఖాప్ పంచాయత్

ఈ మేరకు హర్యాణాలోని సోనిపట్‌లో రైతులు నిర్వహించిన ఖాప్ పంచాయత్‌లో రెజ్లర్లు పాల్గొన్నారు. స్టార్ రెజ్లర్లు బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్, వినేశ్ ఫోగాట్ కూడా ఈ ఖాప్ పంచాయత్‌కు హాజరయ్యారు. ప్రభుత్వంతో జరిగిన చర్చలకు సంబంధించిన విషయాలను ఖాప్ పంచాయత్ లో రైతులతో పంచుకుంటామని బజ్‌రంగ్ పూనియా వెల్లడించారు. ఇదే సమయంలో రెజ్లర్ల మధ్య ఐక్యత కరవైందని మీడియా అడిగిన ప్రశ్నకు సాక్షి మాలిక్ సమాధానం ఇచ్చారు. తాను, బజరంగ్ పూనియా, వినేశ్ ఫోగాట్ ముగ్గురూ ఇప్పుడు ఒక్కటిగానే ఉన్నామని ఎప్పటికీ ఇలాగే ఉంటామని సాక్షి మాలిక్ స్పష్టం చేశారు. జూన్ 15 తర్వాత ఎక్కడి నుంచి ఆందోళనలు చేయాలనేది త్వరలో నిర్ణయిస్తామని చెప్పారు.

### కేంద్ర మంత్రితో సమావేశం

బుధవారం కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌తో రెజ్లర్లు.. 5 గంటల పాటు సమావేశం అయ్యారు. ఈ భేటీలో రెజ్లర్ల సమస్యలు పరిష్కరిస్తామని కేంద్ర మంత్రి.. లిఖిత పూర్వక హామీని వారికి ఇచ్చారు. జూన్ 15 లోగా బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై వస్తున్న ఆరోపణలపై విచారణ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఈ లిఖిత పూర్వక హామీలో బ్రిజ్ భూషణ్ అరెస్టును మాత్రం ప్రస్తావించక పోవడం గమనార్హం.

### రెజ్లర్ల నిరసనలు

దేశ రాజధాని ఢిల్లీలో రెజ్లర్లు రెండు నెలలుగా నిరసనలు చేస్తున్నారు. తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న ఆరోపణలతో రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను పదవి నుంచి తొలగించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కార్యాలయంలో ఢిల్లీ పోలీసులు సీన్ రీక్రియేషన్ చేశారు. దానికి మహిళా రెజ్లర్ సంగీతా ఫోగాట్‌ను తీసుకెళ్లి బ్రిజ్ భూషణ్ వారిని ఏ విధంగా వేధించాడన్న దానిపై విచారణ జరిపారు. ఈ కేసు విచారణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం 180 మందికి పైగా విచారణ జరిపింది.

### వార్తలపై స్పందించిన వినేశ్

అయితే పోలీసులు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కార్యాలయం నుంచి వెళ్లిపోగానే మీడియాలో వచ్చిన వార్తలపై వినేశ్ ఫోగాట్ అసహనం వ్యక్తం చేశారు. పోలీసులు సీన్ రీక్రియేషన్ కోసం అక్కడికి వెళ్తే రెజ్లర్లు రాజీ కోసం వెళ్లారని కొన్ని మీడియాల్లో వచ్చిందని ఆమె ట్వీట్ చేశారు. ఇది బ్రిజ్ భూషణ్ అధికార బలానికి నిదర్శనమని ఆమె వ్యాఖ్యానించారు. బ్రిజ్ భూషణ్ తన అధికార, రాజకీయ బలంతో తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నాడని ఆరోపించారు. అందుకే అతన్ని అరెస్ట్ చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. పోలీసులు తమపై విరుచుకుపడే బదులు బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేస్తే న్యాయం జరుగుతుందనే ఆశ ఉంటుందని వినేశ్ ఫోగాట్ పేర్కొన్నారు.

# డిసైడింగ్ ఓట్ బ్యాంక్ పై జగన్ పట్టు

ముఖ్యమంత్రిని ప్రశంసించారు.

### పీఆర్సీ పైనా వ్యూహాత్మకంగా

కొద్ది రోజుల క్రితం ఉద్యోగ సంఘాల డిమాండ్లు..ఆందోళనకు ప్రతిపక్షాలు మద్దతుగా నిలిచాయి. ఇప్పుడు ముఖ్యమంత్రి జగన్ తీసుకున్న నిర్ణయాల పైన ఇప్పటి వరకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు జనసేన చీఫ్ పవన్ స్పందించ లేదు. విమర్శించ లేదు. సీపీఎస్ స్థానంలో ప్రభుత్వం జీపీఎస్ తీసుకొచ్చింది. దీని కంటే ప్రస్తుత పరిస్థితుల్లో చేయగలిగింది ఏదీ లేదని ఉద్యోగ సంఘాల నేతలే అంగీకరిస్తున్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు తాజాగా ప్రకటించిన మేనిఫెస్టోలో ఉద్యోగుల ప్రస్తావన లేదు. ఈ సమయంలోనే సీఎం జగన్ వేగం పెంచారు. ఉద్యోగులు డిమాండ్ చేయకుండానే 12వ పీఆర్సీ నియామకం పైన నిర్ణయం తీసుకున్నారు. ఈ కమిటీ ఏర్పాటు చేసి కాలపరిమితి విధించనున్నారు. ఎన్నికల లోగా కమిటీ రిపోర్టు రాకుంటే మరోసారి ఐఆర్ ప్రకటించి..ఉద్యోగులకు మరింత దగ్గర కానున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు తాజాగా పార్టీ సోషల్ మీడియా సమావేశంలో అమరావతి పైన వ్యాఖ్యలు చేసారు. అమరావతి రాజధానిగా ఉంటుందని చెప్పుకొచ్చారు. తాను ప్రకటించిన సంక్షేమ పథకాలను మరోసారి వివరించారు. ప్రచారం కల్పించాలని సూచించారు. ఉద్యోగుల అంశాలు..ప్రభుత్వ నిర్ణయాల పైన స్పందించలేదు. జీపీఎస్ పైన ఏం మాట్లాడినా తాను అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు చేయలేకపోయా రనే ప్రశ్నించే అవకాశం ఉంది. పీఆర్సీ పైన నిర్ణయం తీసుకోవటంతో..ఇక దాని గురించి చంద్రబాబు ప్రస్తావనకు ఛాన్స్ లేదు. దీంతో, ఇప్పుడు ఉద్యోగుల ఓట్ బ్యాంక్ పైన సీఎం జగన్ పట్టు సాధించినట్లు విశ్లేషణలు మొదలయ్యాయి. చంద్రబాబు ఇంత కంటే మిన్నగా హామీలు ఇచ్చే అవకాశం ఉంటుందా ఇచ్చినా సాధ్యమేనా అనే చర్చ మొదలైంది.

ఏపీలో పాలనను

# గాలికొదిలేసిన జగన్ సర్కార్

మాత్రమే ఫైబర్ కేబుల్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యం ఉండేదని.. ఇప్పుడు 2 లక్షలకు పైగా గ్రామాలకు ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. దేశంలో 50 కోట్ల మందికి కేంద్ర ప్రభుత్వం రూ. 5 లక్షల బీమా సౌకర్యం కల్పించిందని జేపీ నడ్డా అన్నారు. ఇప్పటికే ప్రజల చికిత్సల కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 80 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఉజ్వల పథకం కింద రూ. 9 కోట్ల మందికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిందని జేపీ నడ్డా తెలిపారు.

### కేంద్రం పథకాలపై జగన్ ఫొటోలు - సోము వీర్రాజు

ఇక, రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ అభివృద్ధి కనిపించడం లేదని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు అన్నారు. ఏపీకి ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేస్తున్నారో వివరించాల్సిన అవసరం ఉందన్నారు. మోదీ ఇచ్చే బియ్యంపై కూడా సీఎం జగన్ తన ఫొటోలు వేసుకుంటున్నారని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఇళ్లకు వైసీపీ రంగులు వేసుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 40 లక్షల ఇళ్లు ఇస్తే.. 20 లక్షలు కూడా నిర్మించలేదని సోము వీర్రాజు విమర్శించారు. ప్రజల కోసం నిర్మించే రైల్వే లైన్ల కోసం పావలా వంతు నిధుల కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. గ్రామీణ సడక్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం రోడ్లు వేయిస్తుంటే సీఎం జగన్ మాత్రం ఆ విషయం చెప్పడం లేదని సోము వీర్రాజు విమర్శించారు.

# భూమి సమస్యలను పరిష్కరించే బ్రహ్మాస్త్రం ధరణి

పనిచేస్తుందన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఉద్దేశించి కేటీఆర్ ట్వీట్ చేశారు.నగరంలో ఒక్కో డివిజన్‌లో 70 వేల నుంచి లక్ష వరకు జనాభా ఉండటంతో వారికి సేవలు అందించేందుకే వార్డు అధికారుల వ్యవస్థ తీసుకొచ్చామని కేటీఆర్ తెలిపారు.

సెప్టెంబర్ నాటికి ఎస్టీపీల ద్వారా జీహెచ్ఎంసీలోని ప్రతి నాలాలోని మురుగునీటిని శుద్ధి చేస్తామని చెప్పారు. జూన్ 16న పట్టణ ప్రగతి దినోత్సవం రోజున 150 ప్రాంతాల్లో ఒకేసారి వార్డు కార్యాలయాలను ప్రారంభిస్తామని మంత్రి కేటీఆర్ చెప్పారు. వార్డు అధికారుల జాబ్ చార్ట్‌తో పాటు పౌరుల ఫిర్యాదులను ఎంత సమయంలో పరిష్కరిస్తామో చెప్పే సిటిజన్ చార్టర్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వార్డు కార్యాలయ సిస్టమ్ అనేది దేశంలో ఇదే ప్రథమమని కేటీఆర్ చెప్పారు. ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు విఫలమైతేనే సమస్య సీఎం దగ్గరికి వెళ్తుందని, కానీ రాష్ట్రంలో అలాంటి పరిస్థితి లేదన్నారు కేటీఆర్. ఈ కారణంతోనే సీఎం కేసీఆర్ ప్రజా దర్బార్ నిర్వహించడం లేదని స్పష్టం చేశారు. పరిపాలన సంస్కరణలో భాగంగా జీహెచ్ఎంసీలో సేవలందించేదుకు వార్డు అధికారుల్ని ప్రవేశపెట్టామన్నారు. జవహర్‌నగర్‌లో తడి చెత్త ద్వారా రూ.200 కోట్లు ఆర్జించాం. 8 వేల మెట్రిక్ టన్నుల చెత్తను లిఫ్ట్ చేస్తున్నాం, 2024 చివరికల్లా 101 మెగావాట్ల విద్యుత్‌ను చెత్త ద్వారా ఉత్పత్తి చేస్తామన్నారు కేటీఆర్.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

నెలలు కష్టపడి పని చేయాలని, పనితనం ఆధారంగా టిక్కెట్లు వస్తాయని చెప్పారు. సర్వేల ప్రాతిపదికన టిక్కెట్లు ఇస్తారన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. గాంధీ భవన్ లో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అదే సమయంలో నాలుగు తీర్మానాలు ప్రవేశ పెట్టారు. ఏఐసీసీ సెక్రటరీలు బోసురాజు, జావీద్ లను అభినందిస్తూ ఓ తీర్మానం, కొత్తగా నియమితులైన సెక్రటరీలకు స్వాగతం పలుకుతూ రెండు వేర్వేరు తీర్మానాలు చేశారు. అలాగే బోయినపల్లి రాజీవ్ గాంధీ నాలెడ్జ్ సెంటర్ శంకుస్థాపనకు సోనియా గాంధీని ఆహ్వానించాలని మరో తీర్మానం ప్రవేశ పెట్టారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర 1000 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందిస్తూ నాలుగో తీర్మానం చేశారు.

# అధ్యక్ష బాధ్యతల నుంచి బండి అవుట్.?

బీజేపీ గట్టి పోటీ ఇవ్వగలుగుతుందనే అభిప్రాయానికి పార్టీ అధిష్టానం వచ్చింది. ఇదే సమయంలో పార్టీని మరింత బలోపేతం చేసే విషయం మీద దృష్టి సారించింది. భారత రాష్ట్ర సమితిని నిలువరించాలంటే ప్రస్తుతం ఉన్న బలం సరిపోదని గుర్తించింది. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత విస్తృతం చేయాలంటే భారత రాష్ట్ర సమితిని తెలివిగా టాకిల్ చేసే నాయకుడు కావాలని గుర్తించింది. అయితే ప్రస్తుతం బండి సంజయ్ ని పార్టీ అధ్యక్ష స్థానం నుంచి తప్పించి, కేంద్ర మంత్రివర్గంలోకి ఆయనను తీసుకోవాలని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఈమేరకు బండి సంజయ్ కి కేంద్రంలో సహాయ మంత్రి పదవి ఇచ్చి, డీకే అరుణకు పార్టీ అధ్యక్ష పదవి, ఈటలకు పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ పదవితోపాటు ఎన్నికల నిర్వహణకు సంబంధించి కీలక అధికారాలు ఇవ్వాలన్న ప్రతిపాదనపై తర్జనభర్జనలు జరుగుతున్నాయి. ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు సంబంధించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, సంయుక్త ప్రధాన కార్యదర్శి సౌదాన్ సింగ్ తదితరులు కీలక చర్చలు జరిపినప్పుడు తెలంగాణ గురించి ప్రత్యేక వ్యూహరచన చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. తెలంగాణకు సంబంధించిన ఎన్నికల వ్యూహరచనలో.. అసోం ముఖ్యమంత్రి హిమంత విశ్వ శర్మ కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని.. ప్రస్తుత తరుణంలో రాష్ట్రంలో ఈటలకే పార్టీ తరపున కీలక బాధ్యతలు అప్పగించాల్సిందిగా ఆయనే అధిష్ఠానానికి సూచించారని తెలుస్తోంది. ఈటల రాజేందర్ కూడా శుక్రవారం అసోం రాజధాని గువాహటికి చేరుకుని హిమంతతో రహస్య మంతనాలు జరిపారు. నిజానికి ఆయన ఢిల్లీకి వెళ్తున్నట్టు ప్రచారం జరిగినప్పటికీ.. ఆయన గువాహటికి వెళ్లినట్టు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. అధిష్ఠానం చర్చలు ఒక కొలిక్కి వచ్చిన నేపథ్యంలో తెలంగాణలో నాయకత్వ మార్పులకు సంబంధించి ఏ క్షణమైనా కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందని సమాచారం. అలాగే నాయకత్వ మార్పులు జరిగితే పార్టీ నిలదొక్కుకోవడానికి సమయం పడుతుంది కాబట్టి.. తెలంగాణ ఎన్నికలు జనవరి మొదటివారంలో జరిపే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. గత ఎన్నికలు 2018 డిసెంబరులోనే జరిగినప్పటికీ కేసీఆర్‌తో సహా ఎమ్మెల్యేలంతా 2019 జనవరి 17న ప్రమాణ స్వీకారం చేశారు కాబట్టి, జనవరి 16లోపు ఎన్నికల ఘట్టం ముగించేందుకు అవకాశం ఉన్నదని రాజ్యాంగ నిపుణులు సలహా ఇచ్చినట్టు తెలుస్తోంది. అలా జనవరిలో ఎన్నికలు జరిపితే..ఈటల బృందానికి ఎన్నికల వ్యూహాలను అమలు చేయడానికి నెల సమయం అదనంగా లభిస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. తెలంగాణలో బీజేపీ విజయావకాశాలను మెరుగుపరిచేందుకు అధిష్ఠానం 3 ఫార్ములాలను పరిశీలించిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.1. బండి సంజయ్‌ను పార్టీ అధ్యక్షుడుగా కొనసాగిస్తూనే ఈటలకు పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ సారథ్యంతో పాటు అభ్యర్థుల ఎంపికలో కీలక పాత్ర పోషించేందుకు వీలు కల్పించడం.2. పార్టీ వ్యవహారాలను, ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ బాధ్యతలు.. రెండింటినీ బయటి నుంచి వచ్చిన నేతలకే అప్పగించి, పార్టీని గెలుపు దిశగా తీసుకువెళ్లేందుకు పూర్తి అధికారాలు వారికే ఇవ్వడం. ఇందులో భాగంగానే.. పార్టీ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు పార్టీ అధ్యక్ష పదవిని, ఈటల రాజేందర్‌కు పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ బాధ్యతను అప్పగించే ప్రతిపాదన వచ్చింది.3. పార్టీ అధ్యక్ష పదవిని ఈటల రాజేందర్‌కే అప్పగించి, ఎన్నికల కమిటీలను నియమించే స్వేచ్ఛ ఆయనకే కల్పించడం.అయితే, డీకే అరుణకు పార్టీ అధ్యక్షురాలి పదవి, ఈటలకు ప్రచార కమిటీ చైర్మన్ ఇచ్చే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. ఏది ఏమైనా మూడు ఫార్ములాల్లో ఈటలకే రాష్ట్ర బీజేపీలో అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అభ్యర్థుల ఎంపికలో ఆయనకే స్వేచ్ఛ ఇవ్వాలని బీజేపీ అ?ధిష్ఠానం నిర్ణయించినట్లు అర్థమవుతోంది. కేసీఆర్‌ను వ్యూహాల గురించి బాగా తెలిసిన వ్యక్తి కావడం వల్ల.. ఈటల ఆయన్ను బలంగా ఢీకొనేలా పదునైన వ్యూహరచన చేయగలుగుతారని భావించడమే ఇందుకు కారణం. ఈక్రమంలోనే 2013లో మోదీని ప్రచార కమిటీ చైర్మన్‌గా నియమించి, ఆయననే ప్రధాని అభ్యర్థిగా రంగంలోకి దించినట్లు.. ఈటలను కూడా ప్రచార కమిటీ చైర్మన్‌గా రంగంలోకి దించి, ఆయనకే సీఎం అయ్యే అవకాశాలు కల్పించాలని బీజేపీ పెద్దలు భావిస్తున్నట్లు ఒక వర్గం చెబుతోంది.

# అబ్బాయ్‌కి షాకిచ్చినబాబాయ్

అజిత్ పవార్ అక్కడే ఉండటం గమనార్హం. అజిత్ పార్టీ మారుతారని, ఎన్సీపీలో చీలిక తెస్తారని కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ నియామకాలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఎన్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సుప్రియా సూలే ఉంటూనే.. మహారాష్ట్ర, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల వ్యవహారాలు చూసుకుంటూ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. అలాగే ప్రఫుల్ పటేల్ కూడా.. మధ్యప్రదేశ్, రాజస్థాన్, గోవా, గుజరాత్ ఝార?ండ్ వ్యవహారాలను చూసుకుంటారని చెప్పారు.ఎన్సీపీ చీఫ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు శరద్ పవార్ గత నెలలో ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే పార్టీ నేతలంతా ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగారు. కొత్త అధ్యక్షుడి నియామకానికి సంబంధించి ఏర్పాటైన కమిటీ కూడా.. చీఫ్ గా పవారే ఉండాలని కోరింది. దీంతో ఆయన వెనక్కి తగ్గారు. అయితే వర్కింగ్ ప్రెసిడెంట్లను ఏర్పాటు చేసుకోవాలని పవార్‌కు పార్టీ ప్యానల్ సూచించింది. ఈ నేపథ్యంలో పవార్ తాజా నియామకాలు చేపట్టారు. ఇక ఎన్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ టక్కరెకు ఒడిశా, పశ్చిమ బెంగాల్, రైతులు, మైనారిటీ శాఖ బాధ్యతలు అప్పగించారు. నంద శాస్త్రిని ఢిల్లీ ఎన్సీపీ చీఫ్‌గా నియమించారు. కాంగ్రెస్ నుంచి బయటికి వచ్చిన పవార్, పీఏ సంగ్మా కలిసి 1999లో ఎన్సీపీని స్థాపించారు.

వాళ్లిద్దరి వల్లే

# ఏపీ బొక్క బోర్లా పడింది

అవుతుందంటూ చాలా మంది భయపెట్టారని మంత్రి హరీశ్ రావు గుర్తుచేశారు. ఈ 9 ఏళ్లలో అది ఏమాత్రం నిజం కాదని సీఎం కేసీఆర్ చేసి చూపెట్టారని తెలిపారు. దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని అందుకు కేంద్రం ఇస్తున్న అవార్డులే నిదర్శనమన్నారు. రాష్ట్ర ఏర్పాటును అప్పుడు అడ్డుకున్న వ్యతిరేక శక్తులకు తెలంగాణ అభివృద్ధే చెంపపెట్టన్నారు. తెలంగాణ విభజనను అప్పుడు వ్యతిరేకించి తప్పు పని చేశానని లగడపాటి రాజ్‌గోపాల్ అన్నట్టు గుర్తని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆయన రాజకీయాల్లోనే లేరని నవ్విన నాప చేనే పండుతుందన్నట్టు.. తెలంగాణ ప్రగతి పథంలో పరుగులు తీస్తోందన్నారు.

# రైతులను ఆదుకోవడానికి ఆలోచనలు ఉన్నాయి

నియోజకవర్గం జంగాలపల్లె క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. జంగాలపల్లి క్యాంప్ సైట్ వద్ద ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం లోకేశ్ పాదయాత్రకు బయలుదేరారు. వందలాది కార్యకర్తలు, నాయకులు వెంట రాగా 11 కి.మీ. పాటు లంకమల అభయారణ్యంలో లోకేశ్ ఉత్సాహంగా పాదయాత్ర చేశారు. అనంతరం అట్లూరు క్రాస్ వద్దకు చేరుకోగానే బద్వేలు టీడీపీ నేతలు రితేష్ రెడ్డి, జయమ్మ, కౌవల్యారెడ్డి, నారాయణరెడ్డి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మొక్కజొన్న పొత్తులతో తయారు చేసిన గజమాలతో లోకేశ్ ను పార్టీ నేతలు సత్కరించారు.కాగా, లోకేష్ పాదయాత్రకు వైసీపీ బహిష్కృత ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. అట్లూరులోని భోజన విరామకేంద్రంలో లోకేశ్ తో సమావేశమైన చంద్రశేఖర్ రెడ్డి రాష్ట్రంలో రాజకీయ పరిణామాలపై కాసేపు చర్చించారు. భోజన విరామం నుండి పాదయాత్ర కొనసాగించిన యువనేత రెడ్డిపల్లిలో చినీపంటను పరిశీలించి, దిగుబడి, పెట్టుబడుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. కొండూరు, బాలిరెడ్డిబావి మీదుగా నబియాబాద్ కు చేరుకున్న లోకేశ్ విడిది కేంద్రంలో రాత్రి బస చేశారు. జంగాలపల్లె వద్ద పోగేసిన ఇసుక డంపింగ్ వద్ద సెల్ఫీ దిగిన నారా లోకేశ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇది పెన్నానదిని తోడేసి వైసీపీ ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డి అనధికారికంగా పోగేసిన ఇసుక డంపింగ్ యార్డు అని వెల్లడించారు. "పెన్నానది పక్కనే ఉన్నా స్థానిక ప్రజలకు మాత్రం ఇసుక అందుబాటులో ఉండటం లేదు. బెంగుళూరు, హైదరాబాద్ నగరాలకు ఇక్కడ ఇసుక తరలించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్నా ఎస్ఈబీ అధికారులకు కనపడదు. జగన్ రెడ్డి పాపాల పుట్ట మాదిరి పెరిగిపోతున్న ఈ ఇసుక మేట రాష్ట్రంలో పేట్రేగిపోతున్న ఇసుక మాఫియాకు ప్రత్యక్షసాక్షి" అని లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బద్వేలు నియోజకవర్గం రెడ్డిపల్లిలో పాదయాత్ర సందర్భంగా చీనీతోటను యువనేత లోకేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా చీనీ రైతు రైతుతో మాట్లాడి చీనీ రైతులు ఎదుర్కుంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం లోకేశ్ స్పందిస్తూ మిషన్ రాయలసీమ కార్యక్రమంలో రైతుల సమస్యలు పరిష్కారం చెయ్యడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు. జ్యూస్ ఫ్యాక్టరీలు ఏర్పాటుకు కావాల్సిన చీనీ రకాలు పెంచేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్టుబడి తగ్గేలా ఎరువులు, పురుగుల మందులు, విత్తనాలు అన్ని తక్కువ ధరకు అందజేస్తామని హామీ ఇచ్చారు. "గిట్టుబాటు ధర కల్పిస్తాం. గతంలో ఇచ్చినట్టే డ్రిప్ సబ్సిడీలో అందజేస్తాం. కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేస్తాం. చీనీ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. మరో ఏడాది ఓపిక పట్టండి టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చీనీ రైతుల్ని ఆదుకుంటాం. రైతుల్ని ఆదుకోవడానికి నా వద్ద కొన్ని ఆలోచనలు ఉన్నాయి. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేస్తాను" అని రైతు రామకృష్ణారెడ్డికి భరోసా ఇచ్చిన లోకేశ్ భరోసా ఇచ్చారు.

# కునుకు తీసిన లబుషేన్.. వార్నర్ ఔటవ్వగానే ఉలిక్కిపడ్డాడు..



ఓవల్: ఆస్ట్రేలియా బ్యాటర్ మార్నస్ లబుషేన్ పై ఇప్పుడు ఆన్‌లైన్‌లో జోకులు పేలుతున్నాయి. మూడవ రోజు ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ ఆడుతున్న సమయంలో లబుషేన్ కాసేపు కునుకు తీశాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న చైర్‌లో అతను నిద్ర తీశాడు. అయితే ఆ సమయంలో ఓ గమ్మత్తు అయిన ఘటన జరిగింది. లబుషేన్‌పై కెమెరాలు ఫోకస్ పెట్టిన సమయంలోనే.. బ్యాటర్ వార్నర్ ఔటయ్యాడు. ఆ సమయంలో నిద్రలో ఉన్న లబుషేన్ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. హుటాహుటిన లేచి బ్యాట్ పట్టి మైదానంలోకి వచ్చేశాడు. వార్నర్ తర్వాత బ్యాటర్ అతనే కావడంతో లబుషేన్ కునుకు నుంచి లేచి హడావుడిగా ఫీల్డ్‌లోకి వెళ్లిపోయాడు. ఈ ఘటనకు చెందిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి 4 వికెట్లు కోల్పోయి 123 రన్స్ చేసింది. లబుషేన్ 41, గ్రీన్ 7 రన్స్‌తో ఆడుతున్నారు.

# గుజరాత్ తీరం దిశగా బిపర్‌జాయ్.. తీతల్ బీచ్ మూసివేత




న్యూఢిల్లీ: బిపర్‌జాయ్ తీవ్ర తుఫాన్‌గా మారింది. మరో 24 గంటల్లో మరింత ఉధృత రూపం దాల్చనున్నది. ఈశాన్యం దిశగా తుఫాన్ కదులుతున్నట్లు భారతీయ వాతావరణ శాఖ పేర్కొన్నది. బిపర్‌జాయ్ వల్ల గుజరాత్ వల్సాద్‌లో ఉన్న తీతల్ బీచ్‌లో భారీ అలలు ఎగిసిపడుతున్నాయి. దీంతో ఆ బీచ్‌ను జూన్ 14వ తేదీ వరకు మూసివేశారు. సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదు అని మత్స్యకారులకు ఆదేశాలు జారీ చేశారు. తీర ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. తాత్కాలిక షెల్టర్లను రెడీ చేశారు.

# కాంగ్రెస్ కాలువలు తొవ్వి వదిలేస్తే.. బీఆర్ఎస్ నీళ్లిచ్చింది: మండలి చైర్మన్ గుత్తా



నల్లగొండ: విపక్ష నాయకులు చేస్తున్న పాదయాత్రలు ఆధిపత్య పోరు కోసం తప్ప ప్రజల కోసం కాదని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి , బండి సంజయ్ పాదయాత్రలు చేసి అలసిపోయారని విమర్శించారు. భట్టి విక్రమార్క పాదయాత్ర చేస్తున్న డిండి ప్రాంతంలోనే రెండు పంటలకు నీరు ఇచ్చింది కనపడడం లేదా అని నిలదీశారు. నల్లగొండలోని తన నివాసంలో మండలి చైర్మన్ గ్త సుకేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఎన్నో సాంకేతిక సమస్యలతో నాలుగేళ్లుగా శ్రీశైలం నీటితో నిండుతున్నదని చెప్పారు. టన్నెల్ మరమ్మతులకు గురైతే ఆరు నెలలు ఆగాల్సి వస్తున్నదని, సొరంగం తవ్వకం పనులు ఇంకా 9 కిలోమీటర్లు మిగిలి ఉన్నాయని తెలిపారు. డిండి ఎత్తిపోతల పథకాల్లోని ప్రాజెక్టులు పూర్తి కావస్తున్నాయని, ప్రభుత్వం ఇప్పటికే రూ.2 వేల కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో కాలువలు తవ్వి వదిలిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం నీళ్లు తెచ్చిందని చెప్పారు. ఏఎమ్మార్పీ పూర్తిచేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. హైదరాబాద్‌లో మీ ఇంటికి కూడా నీళ్లు వచ్చాయనేది మర్చిపోవద్దని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజశేఖర్ రెడ్డి వల్లె పంచ, దోతి కట్టడం తప్ప.. భట్టి విక్రమార్కకు మధిర నియోజకవర్గం తప్ప ఏదీ తెలియదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ తొమ్మిదేండ్ల పాలనలో జిల్లాలో జరిగిన అభివృద్ధి తాము చేసిన ప్రగతికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీఎం అభ్యర్థులు ఎవరో తెలియదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని కలలు కన్నా ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారని స్పష్టం చేశారు.

# బెల్లంకొండ సురేశ్ కారు అద్దాలు ధ్వంసం.. ఖరీదైన మద్యం బాటిళ్లు, నగదు చోరీ



బంజారాహిల్స్, సినీ నిర్మాత బెల్లంకొండ సురేశ్ ఇంటిముందు పార్క్ చేసిన కారు అద్దాలను ధ్వంసం చేసిన దుండగులు.. కారు డిక్కీలోంచి ఖరీదైన విదేశీ మద్యం బాటిళ్ల, నగదు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జూబ్లీహిల్స్‌లోని జర్నలిస్ట్ కాలనీలో నివాసముంటున్న సినీ నిర్మాత బెల్లంకొండ సురేశ్‌కు చెందిన మెర్సిడెజ్ బెంజ్ కారును ఇంటికి ఎదురుగా రోడ్డుపై పార్క్ చేశారు. ఈ కారు అద్దాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు.. కారు డిక్కీలోనుంచి రూ.50వేల నగదు, 11 రాయల్ సెల్యూట్ మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం ఈ విషయాన్ని గమనించిన బెల్లంకొండ సురేశ్ కుటుంబ సభ్యులు.. డయల్ 100కు ఫోన్ చేయగా సంఘటనా స్థలానికి చేరుకున్న జూబ్లీహిల్స్ క్రైం పోలీసులు వివరాలు సేకరించారు. బాటిళ్ల విలువ సుమారు రూ.3లక్షల వరకు ఉంటుందని తెలిసింది. జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో సమీపంలోని సీసీ ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇదిలా ఉండగా.. కారు డిక్కీలో ఖరీదైన మద్యం బాటిళ్లు ఉన్నాయన్న విషయం తెలిసిన వ్యక్తులే ఈ చోరీకి పాల్పడి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

# తాగిన మత్తులో మహిళా రెజ్లర్లను బ్రిజ్ వేధించాడు: రెఫరీ జగ్బీర్ సింగ్



న్యూఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ తమను లైంగికంగా వేధించినట్లు మహిళా రెజ్లర్లు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. బ్రిజ్ భూషణ్ అకృత్యాల గురించి అంతర్జాతీయ రెజ్లింగ్ రెఫరీ జగ్బీర్ సింగ్ కొన్ని కీలక ఆరోపణలు చేశాడు. గత ఏడాది లక్నోలో జరిగిన ఓ ఈవెంట్ సమయంలో.. బ్రిజ్ భూషణ్ ఓ మహిళా రెజ్లర్‌ను అనుచిత రీతిలో టచ్ చేసినట్లు పేర్కొన్నాడు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జగ్బీర్ ఈ విషయాన్ని వెల్లడించాడు. బ్రిజ్ లైంగిక వేధింపులపై ఢిల్లీ పోలీసులు ఇప్పటి వరకు సుమారు 200 మంది నుంచి వాంగ్మూలాన్ని తీసుకున్నారు. పాటియాలాలో ఉన్న రెఫరీ జగ్బీర్ నుంచి కూడా మే 20వ తేదీన స్టేట్మెంట్ తీసుకున్నారు. గత ఏడాది మార్చి 25వ తేదీన లక్నోలో జరిగిన ఆసియా చాంపియన్‌షిప్ ట్రయల్స్ ముగింపు వేడుక సందర్భంగా జరిగిన ఫోటో సెషన్ సమయంలో బ్రిజ్ వేధించినట్లు ఓ మహిళా అథ్లెట్ తన రిపోర్టులో తెలిపింది. ఫోటో సెషన్ సమయంలో బ్రిజ్ అనుచిత రీతిలో అనుమతి లేకుండా తన పిరుదులపై చేయి వేసినట్లు ఆ అథ్లెట్ ఎఫ్ఐఆర్‌లో ఆరోపించింది. అయితే బ్రిజ్ ఆ పనిచేసినట్లు ఇంటర్నేషనల్ రెఫరీ జగ్బీర్ కన్ఫర్మ్ చేశాడు. ఫోటో దిగకుండా ఆగ్రహంగా వెళ్లిపోతుంటే తన భుజాన్ని గట్టి పట్టి లాగేసినట్లు కూడా ఆమె ఆరోపించింది. రెఫరీ జగ్బీర్ సింగ్ మరి కొన్ని ఉదంతాలను కూడా పోలీసులకు వెల్లడించారు. థాయిలాండ్‌లోని పుకెట్‌లో టోర్నీ జరిగిన సమయంలో.. ఓ డిన్నర్ ప్రోగ్రామ్‌లో బ్రిజ్ అభ్యంతరకరంగా ప్రవర్తించినట్లు తెలిపాడు. తాగినమత్తులో మహిళా ప్లేయర్లను బ్రిజ్ వేధించినట్లు ఆరోపించాడు. రెజ్లింగ్ చీఫ్ ఆగడాలను తట్టుకోలేకపోయినట్లు వెల్లడించాడు. బ్రిజ్, అతని అనుచరులు తాగి వచ్చి మహిళా రెజ్లర్లను ఎక్కడపడితే అక్కడ తాకారని, బలవంతంగా హత్తుకున్నారని జగ్బీర్ ఆరోపించాడు.

### మా సమస్యలు పరిష్కారమైతేనే

# ఏసియన్ గేమ్స్‌లో పాల్గొంటాం

**: రెజ్లర్ సాక్షి మాలిక్**



సోనిపట్: కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తేనే తాము ఏసియన్ గేమ్స్‌లో పాల్గొంటామని, లేదంటే లేదని భారత స్టార్ రెజ్లర్ సాక్షి మాలిక్ స్పష్టం చేసింది. తాము ప్రతిరోజు ఎంత మానసిక వేదన అనుభవిస్తున్నామో మీరు అర్థం చేసుకోవడంలేదని ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆమె వ్యాఖ్యానించింది. హర్యానాలోని సోనిపట్‌లో ఓ కార్యక్రమానికి హాజరైన ఆమెను మీడియా పలకరించగా పై వ్యాఖ్యలు చేసింది. భారత రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరన్ సింగ్ తమను లైంగికంగా వేధిస్తున్నాడని గత కొన్నాళ్లుగా మహిళ రెజ్లర్లు ఆరోపిస్తున్నారు. అయినా కేంద్రం స్పందించకపోవడంతో ఆందోళనకు దిగారు. కొన్నాళ్ల ఆందోళన అనంతరం దిగొచ్చిన కేంద్రం జూన్ 15 లోగా విచారణ బ్రిజ్‌భూషణ్‌పై దర్యాప్తు పూర్తిచేయిస్తామని హామీ ఇచ్చింది. దాంతో రెజ్లర్లు తాత్కాలికంగా ఆందోళన విరమించారు.

## తిరుమల కొండపై పెరిగిన భక్తుల రద్దీ.. ఏటీసీ వరకు బారులు తీరిన భక్తులు



తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోయాయి. ఏటీసీ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 74,502 మంది భక్తులు దర్శించుకోగా 38.052 మంది తలనీలాలు సమర్పించుకున్నారు.భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.3.73కోట్లు వచ్చిందన్నారు.

## ఖమ్మం పత్తి మార్కెట్‌లో భారీ అగ్నిప్రమాదం



ఖమ్మం : ఖమ్మం పత్తి మార్కెట్‌లో శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పత్తి బస్తాలకు మంటలు అంటుకున్నాయి. దీంతో మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసింది. ఈ అగ్నిప్రమాదంలో 2200 పత్తి బస్తాలు కాలిపోయినట్లు తెలుస్తోంది. భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు మార్కెట్ అధికారులు అంచనా వేస్తున్నారు. మంటలు ఎలా అంటుకున్నాయనే విషయంపై స్పష్టత లేదు. ఒక్క షెడ్డులో ఉన్న పత్తి బస్తాలన్నీ కాలి బూడిదయ్యాయి. అయితే ఈ బస్తాలు రైతులకు సంబంధించినవా..? లేక వ్యాపారులకు సంబంధించినవా..? అనే విషయం స్పష్టత రావాల్సి ఉంది.

## గీత బీమా కింద గీత కార్మికులకు రూ.12.50 కోట్లు ఎక్స్ గ్రేషియా విడుదల : మంత్రి శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్ : గీత వృత్తిలో పనిచేస్తూ ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ప్రభుత్వం రూ.12.50 కోట్ల ఎక్స్ గ్రేషియాను విడుదల చేసింది. ఈ సందర్భంగా నిధుల విడుదల వివరాలను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ శనివారం వెల్లడించారు. గౌడ వృత్తిదారుల కోసం కోకాపేటలోని 5 ఎకరాలలో నిర్మిస్తున్న ఆత్మగౌరవ భవన నిర్మాణానికి జరిగే భూమి పూజలో ఎక్స్ గ్రేషియా ను పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఇకపై గీత కార్మికులకు రైతుబీమా మాదిరిగా గీత కార్మికుల బీమాను అమలు చేస్తున్నామని వెల్లడించారు.ప్రమాదవశాత్తు తాటి, ఈత చెట్లపై నుంచి పడి మరణించినా, శాశ్వత అంగ వైకల్యం చెందిన గీత కార్మికులకు అందించే ఎక్స్‌గ్రేషియాను నేరుగా వారి అకౌంట్లలో వారం రోజుల వ్యవధిలో జమ చేస్తామన్నారు. గీత కార్మికులు వారి ఆధార్ కార్డు, బ్యాంకు వివరాలు, లైసెన్సు వివరాలను, నామిని వివరాలను ఎక్సైజ్ శాఖ అధికారులకు అందజేయాలని సూచించారు. బాధితులు సమీపంలో ఉన్న ఎక్సైజ్ స్టేషన్‌లో వివరాలు వారం రోజుల వ్యవధిలో అందించాలని కోరారు. బీమా స్కీంను సమర్థవంతంగా అమలు అయ్యేలా విధివిధానాలు త్వరగా పూర్తి చేయాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను మంత్రి ఆదేశించారు .

## నలుగురు ఐఎస్ఐఎస్ సభ్యుల్ని అరెస్టు చేసిన గుజరాత్ ఏటీఎస్ పోలీసులు



పోరుబందర్: ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థతో లింకు ఉన్న నలుగురు వ్యక్తుల్ని గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. పోరుబందర్ నుంచి ఆ వ్యక్తులు అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థతో కార్యకలాపాలు జరుపుతున్నట్లు గుర్తించారు. గుజరాత్ డీజీపీ వికాశ్ సాహే దీనిపై మీడియా ప్రకటన చేశారు. ఖొరాసన్ ప్రావిన్సుకు చెందిన నలుగురు ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదుల్ని అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్ బృందాలు ఆ ఉగ్రవాదుల్ని అరెస్టు చేసినట్లు చెప్పారు. అరెస్టు అయిన వారిలో సూరత్‌కు చెందిన సుమేరా అనే మహిళ ఉంది. ఐఎస్ మాడ్యూల్‌లో ముగ్గురు సభ్యులు యాక్టివ్‌గా ఉన్నారు. ఐసిస్‌తో టచ్‌లో ఉన్న ఆ వ్యక్తులు ప్రభావానికి లోనైట్లు పోలీసులు తెలిపారు. చాన్నాళ్ల నుంచి ఏటీఎస్ పోలీసులు వారిపై నిఘా పెట్టారు. డీఐజీ దీపన్ భద్రన్, ఎస్పీ సునీల్ జోషిల నాయకత్వంలోని బృందం ఆ మాడ్యూల్ గుట్టు రట్టు చేశారు.

# ట్రంప్ టు ఒబామా..

**ప్రముఖులు చిన్నారులైతే ఇలా ఉంటారు..!**



అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలు అన్నీఇన్నీ కావు. నేటి తరం టెక్ ప్రపంచంలో విపరీతంగా వినిపిస్తున్న పదం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ . ఇది సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. చాట్ జీపీటీ కి ముందు.. ఆ తర్వాత అనే స్థాయిలో మనిషి జీవితంపై ఏఐ ప్రభావం చూపుతోంది. టెక్ రంగంలోనే కాదు.. ఆర్టిస్ట్‌ల ఊహా శక్తికీ ఏఐ రెక్కలు తొడుగుతోంది. ఏఐ టెక్నాలజీ మనకు సరికొత్త అవతారాలను పరిచయం చేస్తోంది. ఇప్పటికే జనరేటివ్ ఏఐ (కృత్రిమ మేధ) సాయంతో సృష్టించిన చిత్రాలు , వీడియోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఓ కళాకారుడు ఏఐ సాయంతో ప్రపంచ దేశాల అధినేతలు, అంతర్జాతీయంగా అత్యంత ప్రభావం చూపిన నాయకులు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు చిన్నతనంలో ఎలా ఉండేవారో కళ్లకు కట్టినట్టు చూపించారు. ఏఐ మాయతో డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్, మార్క్ జుకర్ బర్గ్, జాక్‌మా, ముకేశ్ అంబానీ, రిచర్డ్ బ్రాన్సన్, జెఫ్ బెజోస్, సుందర్ పిచాయ్, వారెన్ బఫెట్, వ్లాదిమిర్ పుతిన్, బిల్‌గేట్స్, కిమ్ జోంగ్ ఉన్, జో బైడెన్, బరాక్ ఒబామా సహా పలువురు చిన్నారుల్లా మారిపోయారు. ప్రముఖ ఆర్టిస్ట్ జో జూన్ ముల్లార్ ఏఐ సాయంతో వీటిని రూపొందించాడు. ప్రస్తుతం ఈ చిత్రాలు వైరల్ అవుతున్నాయి.

## 11న కొత్తగూడెంలో సీపీఐ ప్రజా గర్జన.. లక్ష మందితో భారీ బహిరంగసభ

హైదరాబాద్: బీజేపీ కో హఠావో.. దేశ్ కో బచావో పేరుతో నెల రోజులపాటు నిర్వహించిన ఇంటింటికీ సీపీఐ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఈ నెల 11న కొత్తగూడెంలో లక్ష మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నది. సీపీఐ ప్రజా గర్జన పేరుతో కొత్తగూడెంలోని ప్రకాశం గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న ఈ సభలో కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాల కొనసాగింపు, రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణను ప్రకటించనుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు చెప్పారు. జాతీయ, రాష్ట్ర రాజకీయాలు, పోరాటాలకు సంబంధించి నాయకులు దిశా నిర్దేశం చేస్తారన్నారు. ఈ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డీ.రాజా, కార్యదర్శులు కే నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, నాయకులు చాడా వెంకట్ రెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి తదతరులు హాజరవుతారని వెల్లడించారు.

## తెలంగాణ గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలు



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ గురుకుల కాలేజీల్లో 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రకటన ద్వారా ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఒకేషనల్ తదితర గ్రూప్‌లలో సీట్లను భర్తీ చేయనున్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు రెగ్యులర్ విధానంలో పదోతరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి. విద్యార్థుల వయస్సు ఆగస్టు 31, 2023 నాటికి 17 ఏండ్లు మించకూడదు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామాల్లో రూ.1,50,000బీ పట్టణాల్లో రూ.2,00,000 మించకూడదు.

## గోల్కొండ బోనాలకు ప్రత్యేక విశిష్టత : మంత్రి తలసాని



హైదరాబాద్: హైదరాబాద్‌లో ఆషాఢ బోనాల జాతర ఈ నెల 22న ప్రారంభం కానుంది. నెలరోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు గోల్కొండ కోటలోని జగదాంబికా మహంకాళి (ఎల్లమ్మ) అమ్మవారికి తొలిబోనంతో మొదలుకానున్నాయి. ఈ నేపథ్యంలో బోనాల ఏర్పాట్లపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గోల్కొండ కోట వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా.. గోల్కొండ బోనాలకు ఎంతో విశిష్ఠత ఉన్నదని చెప్పారు. ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరుచేసిందన్నారు. ఈ నెలల 22 నుంచి ఆషాఢ బోనాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్సవాలను నామమాత్రంగా నిర్వహించారని వెల్లడించారు. గోల్కొండతో మొదలయ్యే బోనాల జాతర.. జూలై 9న సికింద్రాబాద్ మహంకాళి బోనాలు , 10న రంగం నిర్వహించనున్నారు. వచ్చే నెల 16న ఓల్డ్ సిటీ బోనాలు, 17న ఉమ్మడి దేవాలయాల ఆధ్వర్యంలో ఊరేగింపు ఉంటుంది. ఈ ఏడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే.

## రామచంద్రన్‌ను ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించిన కోర్టు



బెంగుళూరు: దేవాస్ మల్టీమీడియా సంస్థ సీఈవో రామచంద్రన్ విశ్వనాథన్ ను ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించారు. బెంగుళూరులోని స్పెషల్ కోర్టు గురువారం ఓ కేసులో ఈ ప్రకటన చేసింది. ఈడీ దాఖలు చేసిన మనీల్యాండరింగ్ కేసులో ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మొత్తం 9 మందిపై ఆరోపణలు ఉన్నాయి. ఇస్రోకు చెందిన వాణిజ్య శాఖ ఆంట్రిక్స్ కార్పొరేషన్ 579 కోట్లలో దాదాపు 85 శాతం నిధుల్ని అమెరికాకు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2018లో నమోదు అయిన ఆ కేసులో రామచంద్రన్‌పై ఈడీ నజర్ పెట్టింది. ఆ కేసు ఆధారంగానే రామచంద్రన్‌ను ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించారు. ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలను దేవాస్ వాడుకునే రీతిలో ఒప్పందం జరిగింది. గ్రామీణ ప్రాంతాలకు మల్టీమీడియా సేవల్ని అందిచాలన్న ఉద్దేశంతో ఆ ప్రాజెక్టు చేపట్టారు. అయితే దేవాస్ మల్టీమీడియా కంపెనీని జాతీయ కంపెనీ చట్టాల ట్రిబ్యునల్ లిక్విడేట్ చేసింది. తొలుత సీబీఐ, ఆ తర్వాత ఈడీ వేర్వేరు కేసుల్ని నమోదు చేసింది. ఈ కేసులో విశ్వనాథన్ రెండో నిందితుడిగా ఉన్నారు. ప్రాసిక్యూటర్ ప్రసన్న కుమార్ గురువారం రోజున ఈ కేసుకు సంబంధించిన పత్రాలను జడ్జి కేఎల్ అశోక్‌కు సమర్పించారు. విశ్వనాథన్‌ను ఆర్థిక నేరస్థుడిగా ప్రకటించాలన్నారు. ఆయన ప్రాపర్టీలను సీజ్ చేయాలని సూచించారు. విశ్వనాథన్‌కు నోటీసులు ఇచ్చిన కోర్టు.. ఆ తర్వాత నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఫిజిటివ్ ఎకనామిక్ అఫెండర్ సెక్షన్ 2(ఎఫ్) కింద కోర్టు విశ్వనాథన్‌ను దోషిగా తేల్చింది.

## కెనడా అడవుల నుంచి వస్తున్న పొగ.. నార్వేలోనూ కనిపిస్తోంది



ఒట్టావా: కెనడాలో భారీ స్థాయిలో కార్చిచ్చు రగులుతున్న విషయం తెలిసిందే. ఆ దావానలం నుంచి దట్టమైన పొగ వస్తోంది. అయితే ఆ పొగ ఇప్పటికే అమెరికాలోని కొన్ని నగరాలను కమ్మేసింది. చాలా దట్టంగా వ్యాపిస్తున్న ఆ పొగ ఇప్పుడు అత్యంత దూరంలో ఉన్న నార్వేలోనూ దర్శనమిస్తున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గత కొన్ని రోజుల నుంచి కెనడాలోని అడవుల్లో అంటుకున్న మంటల నుంచి వస్తున్న పొగ ఇప్పుడు గ్రీన్‌లాండ్, ఐస్‌లాండ్‌లోనూ కనిపిస్తోంది.నార్వేలో ఉన్న క్లైమేట్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆ కార్చిచ్చు పొగను డిటెక్ట్ చేసింది. చాలా సున్నితమైన పరికరాల ద్వారా వాతావరణంలో కలుగుతున్న మార్పుల్ని గమనించారు. నార్వే ప్రజలు స్వల్ప స్థాయిలో వాసనను, ఆకాశంలో స్మోక్‌ను చూడవచ్చు అని ఎన్ఐఎల్‌యూ శాస్త్రవేత్త నికోలోస్ ఇవాంజిలియో తెలిపారు. చాలా దూరం నుంచి వస్తున్న ఆ పొగ చాలా స్వల్ప స్థాయిలో ఉంటుందని అన్నారు. రానున్న కొన్ని రోజుల్లో కెనడా నుంచి వస్తున్న కార్చిచ్చు పొగ యూరోప్ మొత్తంగా వ్యాపించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఆకాశంలో జరిగే ఆ మార్పును ప్రజలు గమనించలేకపోవచ్చు అని ఇవాంజిలియో తెలిపారు. కెనడా అడవుల్లోంచి రిలీజైన పొగ చాలా ఎత్తు వరకు వెళ్తుందని, దాని వల్ల ఆ పొగ ఎక్కువ దూరం వ్యాపిస్తుందన్నారు.

## గిరిజనులకు అందని రేషన్ బియ్యం

**అనకాపల్లి** గిరిజనులకు ఇవ్వవలసిన రేషన్ బియ్యంపై స్పందనలో వచ్చిన ఫిర్యాదుకు స్పందించి తక్షణమే వారికి రేషన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేసారు.

రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ డిపో నెంబర్ 24 లో 236 మందికి 3,500 కేజీలు బియ్యాన్ని ఇవ్వాలని. గత రెండు నెలల నుండి బియ్యం ,236, మందికివ్వని , ఫలితంగా. వివిధ పత్రికలలో వచ్చిన వార్తలకు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో మార్చి ఏప్రిల్ నెలలో గిరిజనులకు ఇవ్వాల్సిన బియ్యం సేల్స్ మెన్ ఇవ్వకుండా నిర్లక్ష్యానికి నిరసనగా గిరిజన సంఘం పోరాట ఫలితంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో రొచ్చపానుకు. తాటిపర్తి, జోగంపేట, నేరేడు బంధ. బంగారు బందరు. కదగెడ్డ గిరిజనులకు బియ్యం పంపిణీ చేయడం జరిగింది. గిరిజనులు చాలా ఆనందంతో జిల్లా కలెక్టర్ ,కె మరియు డీఎస్ఓ ,కె ,సివిల్ సప్లై డిటి ,కె ప్రత్యేకంగా చేతులు జోడించి నమస్కరించడం జరిగింది. సిగ్నల్ సమస్యను లేకుండా బియ్యం ఇవ్వాలని అధికారులను కోరారు. వేడుకోవడం జరిగింది.

## గ్రీన్ ఎనర్జీవైపు అడుగేద్దాం

**- జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపు**

**విజయనగరం** ప్రతీఒక్కరూ పర్యావరణ హిత గ్రీన్ ఎనర్జీవైపు అడుగులు వేయాలని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు అందరిచేతా ప్రతిజ్ఞ చేయించారు. గో ఎలక్ట్రిక్..... గో గ్రీన్ నినాదంతో జిల్లా పరిషత్ ఆవరణలో నెడ్క్యాప్ ఏర్పాటు చేసిన విద్యుత్ వాహనాల ప్రదర్శన, అవగాహనా కార్యక్రమాన్ని ఆయన ఈ రోజు ప్రారంభించారు. ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలు, ఆటోలను, కార్లను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. వాహనాలను స్వయంగా నడిపి చూశారు. ఈ ప్రదర్శన గురించి, ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాల్సిన ఆవశ్యకతను, నెడ్క్యాప్ జిల్లా నిర్వాహకులు ఎం.వి.కె.రాజు వివరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరూ తప్పనిసరిగా విద్యుత్ వాహనాలను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. పెట్రోలు, డీజిల్ లాంటి సాంప్రదాయ ఇంధనాలవల్ల కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతోందని, ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా దేశంలో గ్రీన్ ఎనర్జీ వాడకాన్ని ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. దీనిలో భాగంగానే ఇటీవల రాష్ట్రంలో కూడా గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని పెంచే చర్యలను మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రారంభించారని, ఈ అంశంలో కూడా మన రాష్ట్రం ఎంతో ముందుందని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే, ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దీనికోసం జిల్లా పరిషత్ ఆవరణలో ఒక ఛార్జింగ్ స్టేషన్ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నెడ్క్యాప్ డైరెక్టర్ పద్మావతి, జెడ్పిటిసి గార తదుపరి, జెడ్పి సిఇఓ ఎం.అశోక్కుమార్, డిప్యుటీ సిఇఓ కె.రాజ్కుమార్, జెడ్పి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చింతూరు మన్యంలో పులి సంచార జాడలు

**అల్లూరి** అల్లూరి జిల్లా చింతూరు మండలంలో పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. పెద్దపులి సంచారాన్ని అటవీశాఖ అధికారులు అధికారికంగా ధ్రువీకరించారు. సుకుమామిడి గ్రామంలోని పంట పొలాల దగ్గర పులి జాడలు ఉన్నాయి. మోతుగూడెం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు అనే రైతుకు చెందిన దున్నపోతును పులి చంపుకొని తిన్నట్లు అనవాళ్లు ఉండటంతో అటవీ శాఖ అధికారులు అలర్ట్ అయ్యారు. సుకుమామిడి గ్రామ పంట పొలాల్లో పెద్దపులి సంచరించినట్లు అధికారులు గుర్తించారు. చింతూరు డీఎఫ్వో పుష్ప సౌజన్య తన సిబ్బందితో దున్నపోతును పెద్దపులి చంపి తిన్నట్లు గుర్తించారు. అడవిలో నిఘా కెమెరాలను అమర్చామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## మెడికో సైఫ్ యేడాది పాటు సస్పెన్షన్

**వరంగల్** మెడికో ప్రీతి ఆత్మహత్య కేసులో నిందితుడుగా ఉన్న సీనియర్ వైద్య విద్యార్థి ఎంఏ సైఫ్ కెఎంసీ నుంచి యేడాది పాటు సస్పెన్షన్ క గురయ్యాడు. కాకతీయ మెడికల్ కాలేజీ లో అనస్థీషియాలజీలో ఖఉ సెకండియర్ స్టూడెంట్ సైఫ్. గత మార్చి 4 నుంచి ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేస్తూ కెఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ ఉత్తర్వులు జారీ చేసారు. సంవత్సర కాలంలో సైఫ్ కు అకడమిక్స్, థియరీ ప్రాక్టికల్ క్లాసులు, లైబ్రరీ లేదా హాస్టల్ కు అనుమతి లేదని పేర్కొన్నారు. యాంటీ ర్యాగింగ్ కమిటీ సిఫారసుల మేరకు సైఫ్ ను సంవత్సరం పాటు సస్పెండ్ చేసినట్లు ప్రిన్సిపల్ ప్రకటించారు.

## రాజగోపురం నకు విరాళాలు

కౌతాలం

శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపురం నిర్మాణం కొరకు డోన్ వాస్తవ్యులు తల్లం ద్వారక వాసు ఉ తల్లం పద్మజ వారు ఖీబ.1,00,000/- ఆన్లైన్ ద్వారా విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్ మరియు శ్రీ స్వామి వారి ఫోటోను అందించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో పూజన్న స్వామి, ప్రకాష్ స్వామి మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లలో 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచింది

**నందికొట్కూరు** కరెంట్ అందరికీ నిత్య అవసరంగా మారిపోయిందని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకట్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం తీసుకువచ్చిన సంస్కరణల కారణంగానే రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ మెరుగు పడిందన్నారు.తెలుగుదేశం నాలుగు ఏళ్ళ హయాంలో ఎప్పుడు విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఐదేళ్ల కాలంలో ఒక్కసారి మాత్రమే పెంచారన్నారు. వైసీపీ ప్రభుత్వం నాలుగు ఏళ్ళ కాలంలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని వెంకట్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం అధికారంలో వచ్చిన మరుక్షణమే 2014 -19 లో ఉన్న విద్యుత్ ఛార్జీలు అమల్లోకి వస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్లో మద్యం సైతం 2019 ముందు ఏ ఏ బ్రాండ్లు ఉన్నాయో వాటినే తీసుకువస్తామని.. అదే రేట్లకు విక్రయిస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ బిల్లులు చూసి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. చంద్రబాబు హయాంలో సోలార్ విద్యుత్ యూనిట్ 6 రూపాయలకు కొనుగోలు చేస్తే ఇప్పుడు రూ.20కి కొనుగోలు చేస్తున్నారన్నారన్నారు. సామాన్యుల గురించి ఉన్నత వర్గాల వరకు విద్యుత్ చార్జీల భారం పడుతోందన్నారు. కరెంటు బిల్లులపై జగన్ బొమ్మతో ఇస్తే మరింత బాగుండేదన్నారు. సర్వేలు అని కూడా టీడీపీకి అనుకూలంగా ఉన్నాయన్నారు. మరో 10 నెలలు వైసీపీని ఇంటికి పంపేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**కర్నూలు** కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయంపై కర్నూలులో ఉద్యోగులు సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అధికారంలోకి రాగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న హామీని కూడా నెరవేర్చి ఇచ్చిన హామీలలో 99.5 శాతం అమలు చేసిన ముఖ్యమంత్రిగా జగన్ చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు.

## అవినీతి నిర్మూలనలో యువత కీలకపాత్ర వహించాలి

**విజయవాడ** దేశంలో అవినీతి పెరిగిపోయిందని, అందరూ నీతివంతంగా ఉన్నపుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, అవినీతి నిర్మూలనలో యువత కీలకపాత్ర పోషించాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు.నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల ఆడిటోరియంలో శ్రీధర్స్ సిసిలో శిక్షణ తీసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల విజయోత్సవ సభ శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇక్కడ చదువుకుని ఎవరు ఎంతట ఉన్నస్థానంలో ఉన్నా. మాతృభాషను మరువకూడదని అన్నారు. మాతృభాషలో చదువుకున్న అనేక మంది ఈరోజు దేశంలో అత్యున్నత పదవులు అనుభవిస్తున్నారని అన్నారు. హిందీమన బ్రదర్ భాష అని దానిని వ్యతిరేకించకూడదని అన్నారు. రాజకీయనాయకులు, పాత్రికేయులు, విద్యావ్యవస్థలో పనిచేసే వారు వారి వృత్తిని దైవంగా భావించాలన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడే మనస్తత్వం పెంపొందించుకోవాలని, ఇష్టపడిన పనిని కష్టపడి పనిచేస్తే అద్భుత విజయాలు సాధించవచ్చని తెలిపారు. దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని యువత చెడు వ్యసనాలకు, బానిస కావద్దని చక్కటి ప్రణాళికతో భవిష్యత్తు నిర్ణయించుకోవాలన్నారు. ముఖ్యంగా యువత ఫోన్లలో ఎక్కువ సమయం గడుపుతున్నారని. అవసరమైన మేరకే ఫోన్ వినియోగించాలన్నారు. అలాగే చక్కటి ఆహార అలవాట్లను అలవాటు చేసుకోవాలన్నారు. తాను లాయర్ అవ్వాలి అనుకున్నానని రాజకీయ నాయకుడిని అయ్యాయని గుర్తుచేసుకున్నారు. ప్రతి ఒక్కరూ పనిచేసే చోట విద్యా సంస్థల్లో ఎక్కువ మంచి స్నేహితులను సంపాదించుకోవాలన్నారు. విజయవాడ నగరంలో బ్యాంక్ కోచింగ్, వివిధ ప్రభుత్వ సంస్థల్లో ప్రవేశానికి గాను శిక్షణ అందించడంలో, శ్రీధర్స్ సంస్థ మంచి కృషి చేస్తుందని ఇక్కడ చదివిన వారికి ఎంతో మందికి ప్రభుత్వ ఉద్యోగాలు రావడం అభినందనీయమని అన్నారు.

## గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా, ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలి

జిల్లాలో జూన్ 11న నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లను చేసి సజావుగా అభ్యర్థులకు ఇబ్బంది కలుగకుండా నిర్వహించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు.శనీవారం మున్సిపల్ సమావేశ మందిరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు ఎటువంటి పొరపాట్లు జరుగకుండా, సమర్థవంతంగా జూన్ 11న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని, చీఫ్ సూపరింటెండెంట్ మానిటరింగ్ చేసే విధంగా సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 09 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 2369 మంది పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోని అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రతి రూమ్ లో ఫ్యాన్లు తిరిగే విధంగా, సరైన బల్లలు, లైటింగ్ సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, రూట్ అధికారులు పరీక్షా మెటీరియల్ ను స్ట్రాంగ్ రూం నుండి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, పరీక్ష అనంతరం కలెక్టరేట్ లోని రిసెప్షన్ సెంటర్ లో టి.ఎస్.పి.ఎస్.సి. అధికారులకు అందజేయాలని ఆదేశించారు. సీటింగ్ అరేంజ్మెంట్స్, రూం వారీగా హాల్ టికెట్స్ వివరాలను అభ్యర్థులకు కనబడే విధంగా ప్రదర్శించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలన చేసి ఉదయం 8-30 గంటల నుండి పరీక్షా కేంద్రాల లోనికి ప్రవేశం కల్పించాలని, 10.15 నిమిషాల తర్వాత అనుమతి ఉండదని, అభ్యర్థుల హాల్ టికెట్లో ఫోటో ముద్రన కాకపోయినా చో , ముద్రణ సరిగా లేకపోయినా అభ్యర్థులు గెజిటెడ్ అధికారి అట్టేస్టేడ్ చేయించి 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒరిజినల్ వ్యాలిడ్ ఫోటో ఐడి కార్డు, హాల్ టికెట్ లు చూపించి పరీక్షా కేంద్రంలోకి వెళ్లే విధంగా చూడాలని, పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదనీ తెలిపారు.అభ్యర్థులు హాల్ టికెట్ లో పేర్కొనబడిన సూచనలు క్షుణ్ణంగా పరిశీలించుకుని కేంద్రానికి హాజరు కావాల్సిందిగా తెలుపనైనది.పరీక్షకు ముందు బబ్లింగ్ గురించి అభ్యర్థులకు తెలియజేసీ, టి.ఎస్.పి.ఎస్.సి. నియమ, నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర,అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, ఆర్.డి.ఓ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్స్, చీఫ్ సూపరింటెండెంట్, లైజనింగ్ అధికారులు, కలెక్టరేట్ ఏవో మహేష్ రెవెన్యూశాఖ తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులను నిర్వహించాలి

**జయశంకర్ భూపాలపల్లి :** జిల్లాకు కేటాయించిన వైద్య ప్రొఫెసర్లు అంకితభావంతో చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కోరారు. భూపాల్ పల్లి జిల్లాలోని వైద్య కళాశాలకు కేటాయించిన అసిస్టెంట్ అసోసియేషన్ ప్రొఫెసర్లు కలెక్టర్ శనీవారం కలిసి చర్చించారు. నూతనంగా ఎంపికైన వైద్యులను పరిచయం చేసుకున్న కలెక్టర్ వారి అనుభవం, విద్యార్హత, స్పెషలైజెషన్ , తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా రిమోట్ ఏరియా, బోర్డర్ జిల్లా గా ఉన్నదని ఇక్కడ వసతులు చాలా తక్కువగా ఉంటాయని అయిన మీకు నూతనంగా నిర్మించిన సింగరేణి క్వార్టర్ లో మంచి వసతి ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన విద్యార్థుల కు మంచి నాణ్యమైన వైద్య విద్యను అందించాలని , మీకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే వాటిని సాధ్యమైన వరకు పరిష్కారం చేస్తామని తెలిపారు.భూపాల్ పల్లి జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, విద్యార్థులకు మంచి విద్య అందించాలని, మారు మూల ప్రాంతంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందని, మన భూపాలపల్లి వైద్య కళాశాల మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఈ సమావేశంలో మెడికల్ కాలెజి ప్రిన్సిపాల్ డా.రాజు దేవుడే, డా.నాగార్జున రెడ్డి, డా.తిరుపతి, ఇతర వైద్యులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం చేసిన ఎమ్మెల్సీ తోట..

**మండపేట** ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మండపేటలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. మండపేట నియోజక వర్గ ప్రజలకు 24 /7 అందుబాటులో ఉండాలన్న ఏకైక సంకల్పంతో ఆయన మండపేట పట్టణంలో సొంత ఇంటిని కొనుగోలు చేశారు. పట్టణంలోని విజయలక్ష్మి నగర్ లో ఉన్న వైఎస్సార్సీపీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న సుధా తిరుమల మెడోస్ అపార్ట్ మెంటులో ఓ ఫ్లాటును కొనుగోలు చేశారు.

శుక్రవారం రాత్రి తోట సతీమణి సూర్యకుమారి, తనయుడు పృథ్వీరాజ్ లు సొంత గృహంలోకి అడుగు పెట్టి పాలు పొంగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హైదరాబాద్ లో వివాహానికి హాజరవ్వడంతో ఆయన భార్య, కుమారుడు కొత్త ఇంటిలోకి ప్రవేశించి పూజలు నిర్వహించారు. తోట మండపేటలోనే మకాం ఉంటున్నారని తెలియడంతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. వారంలో ఎక్కువ రోజులు మండపేటలో గడుపుతున్నప్పటికీ పార్టీ కేడర్ లో కొంత మేర స్థానికంగా లేరన్న నిరుత్సాహం కనిపించేది. తోట త్రిమూర్తులు స్థానికంగా సొంత ఇల్లు ఏర్పాటు చేసుకుని ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలియడంతో వైసీపీ నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డితో టీడీపీ నేతల భేటీ

**- సంతపేటలోని నివాసం వద్ద ఆత్మీయ స్వాగతం పలికిన ఆనం**

నెల్లూరు

శనివారం నాడు ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డితో టీడీపీ నేతలు భేటీ అయ్యారు. వారికి అయన సంతపేటలోని తన ఇంటి దగ్గర శాలువలు కప్పి స్వాగతం పలికారు. యువగళం పాదయాత్రతో పాటు రాజకీయ పరిణామాలు, జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం.

ఈ సమావేశంలో మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, నెల్లూరు, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బీసీ జనార్దన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు బుల్లెట్ రమణ, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ మిషన్ కింద తెలంగాణకు రూ.214 కోట్లు

పెద్ద ఎత్తున పాడిపరిశ్రమను, మత్స్య పరిశ్రమను ప్రోత్సహిస్తున్నం. ఒక్క ఎరువుల మీద 27 వేల కోట్ల రూపాయల సబ్సిడీ తెలంగాణ రైతులకు కేంద్రం అందజేసింది. మోడీ ప్రభుత్వం రాక ముందు విపరీతమైన ఎరువుల కొరత ఉండేది.

రైతులు క్యూ కట్టే పరిస్థితి ఉండేది. రాష్ట్రంలో ఎరువుల కోసం గుండెపోటు తో మరణించిన సంఘటనలున్నాయి. మోడీ గారు ఎరువుల రివెల్యూషన్ తీసుకొచ్చారు. రైతులకు మేలు చేసే 'వేపపూత' యూరియాను మోడీ తీసుకొచ్చారు. 'భారత్ బ్రాండ్' పేరుతో యూరియా ప్రవేశపెట్టబోతున్నాం. నానో యూరియా రాబోతున్నది. ఇందుకు 8 ప్లాంట్లకు చర్యలు తీసుకుంటున్నాం. తెలంగాణలో ఈఅఎ ద్వారా ధాన్యం సేకరణకు కేంద్రం ఒకప్పుడు రూ.3,307 కోట్లు ఖర్చు చేస్తే ఇప్పుడు రూ.26,307 కోట్లు వెచ్చిస్తోందని అన్నారు.

## విద్యుత్ కోతలతో ప్రజల వెతలు

**పెద్దాపురం** రాష్ట్రంలో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు ఎండల వేడితో... ఇటూ విద్యుత్ కోతలతో ప్రజానీకం ఇక్కట్లు పడే పరిస్థితి ఏర్పడిందని మాజీ మంత్రి నిమ్మకాయల రాజప్ప అన్నారు.

జగన్ సర్కార్ నాలుగేళ్లలో ఏడూసార్లు విద్యుత్ చార్జీలు పెంచి 15 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపారు. విద్యుత్ చార్జీలు ఏడుసార్లు పెంచినా... విద్యుత్ సక్రమంగా సరఫరా చెయ్యలేని పరిస్థితి జగన్ సర్కార్ది. చంద్రబాబు హయంలో 24 గంటలు విద్యుత్ సరఫరా చెయ్యడమే కాకుండా కొత్త ప్రాజెక్టులు ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేయొచ్చని నిరూపించారని రాజప్ప అన్నారు.

## అమిత్ షా సభను అడ్డుకుంటాం

**విశాఖపట్నం** 2014 లో నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు ఏమి నేరవేరాయని బిజెపి విజయోత్సవ సభలు నిర్వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తోంది. నోట్లు రద్దు ద్వారా ఎంత నల్ల ధనం వెలికి తీసారో చెప్పలేకపోయారు అని, కోవిడ్ సమయంలో లక్షల మంది ప్రాణాలు పోవడానికి ప్రధాని ప్రభుత్వం కారణం కాదా అని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోచారెడ్డి రాకేష్ రెడ్డి ప్రశ్నించారు. నరేంద్ర మోడీ అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘనత సాధించారని అన్నారు. ప్రజలను ఇంత మోసం చేసిన బిజెపి ప్రభుత్వం ఏ విధంగా తొమ్మిదేళ్ళ పాలన పై విజయోత్సవ సభలు నిర్వహించు కుంటుందని నిలదీశారు. రేపు విశాఖ లో జరగనున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు నాడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాల సభను అడ్డుకుంటామని తెలిపారు. బిజెపి నీ భారత దేశం నుండి తరిమి కొట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, అదేవిధంగా రాష్ట్రంలోని టిడిపి, వైసీపీ, జనసేన పార్టీలను ఓడించడం జరుగుతుందని తెలియజేశారు. విశాఖ నగర కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన మీడియా సమావేశంలో రాకేష్ రెడ్డి మాట్లాడారు.

## పోలీసు కానిస్టేబుల్ వినోద్ ఉరివేసుకొని అత్మహత్య

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం గడ్డం మల్లయ్య గూడా కు చెందిన కానిస్టేబుల్ వినోద్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు. అయినా సమస్య పరిష్కారం కాకపోవడంతో తన స్వగ్రామం లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయన ప్రస్తుతం మల్కాజిగిరి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు

## ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన మందమర్రి నేతలు

**దేవరకొండ** సీఎల్పీ లీడర్ మల్లు భట్టివిక్రమార్క చేస్తున్న మార్చ్ పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకుంటున్న నేపధ్యంలో మందమర్రి కాంగ్రెస్ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గంలో నిర్వహించే సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ×పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ పిసిసి మెంబర్ నూకల రమేష్ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ఎండి ముజాహిద్ జిల్లా డేలీగేట్ పుల్లూరి లక్ష్మణ్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం రజిని ఎండి జమీల్ సుకూరు రంజిత్ కనకంరాజు వడ్లూరి సునీల్ కుమార్ చోటే మియా శ్రీకాంత్ కొత్తూరి ఆశన్న శ్రీనివాస్ చేగొండ శంకరయ్య రాధా స్వరూప స్రవంతి తదితరులు పాల్గొన్నారు

## పోలవరంలో ఉద్రిక్తత

**ఏలూరు** టీడీపీ నేతల పోలవరం ప్రాజెక్టు పర్యటన ఉద్రిక్తంగా మారింది. ప్రాజెక్టు పరిశీలనకు బయలుదేరిన టీడీపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఏలూరు నుంచి గోపాలపురం మీదుగా పోలవరం బయలుదేరిన టీడీపీ నేతలను కొవ్వూరుపాడు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, నిమ్మల రామానాయుడు, గన్ని వీరాంజనేయులు, బడేటి రాధాకృష్ణ, టీడీపీ నేతలను పోలీసులు అడ్డుకుని, అరెస్టు చేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ క్రమంలో టీడీపీ నేతలు, పోలీసుల మధ్య వాగ్వాదం నెలకొంది. పోలీసులు వారిని బలవంతంగా అదుపులోకి తీసుకొనే వాహనాల్లోకి ఎక్కించారు. అయితే పోలీసులను దాటుకొన్న దేవినేని ఉమ ద్విచక్రవాహనంపై పోలవరం బయలుదేరారు. పోలవరం గ్రామంలో దేవినేని ఉమను పోలీసులు అదుపులోకి తీసుకొని కొట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ కు తరలించారు. టీడీపీ నేతలను గోపాలపురం పోలీసుస్టేషన్కు తరలించారు. టీడీపీ నేతలు పోలవరం పర్యటనతో పోలీసులు భారీగా మోహరించారు.టీడీపీ నేతలు నేతలు దేవినేని ఉమ, నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జులు బడేటి చంటి, మద్దిపాటి వెంకటరాజు, గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, పలువురు పోలవరం ప్రాజెక్ట్ పరిశీలనకు బయలుదేరారు. అయితే గోపాలపురం మండలం కొవ్వూరుపాడు శివారులో టీడీపీ బృందాన్ని పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. అయితే పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు వెళ్లి తీరుతామని టీడీపీ నేతలు స్పష్టం చేశారు. మాజీ మంత్రి దేవినేని ఉమ పోలీసుల కన్నుగప్పి మోటార్ సైకిల్పై పోలవరం ప్రాజెక్ట్ సందర్శనకు బయలుదేరారు. మార్గమధ్యలో పోలీసులు దేవినేని ఉమను అరెస్టు చేశారు. పోలీసుల తీరుపై టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమిషన్ల కక్కుర్తితో పోలవరం ప్రాజెక్టును సీఎం జగన్ నాశనం చేశారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో వైఫల్యాలు బయటపడతాయనే తమను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. చంద్రబాబు హయాంలో లక్షలాది మంది ప్రజలు ప్రాజెక్టును సందర్శించారని గుర్తుచేశారు. ప్రాజెక్టు సందర్శనకు వెళ్తామంటే వైసీపీ సర్కార్ ఎందుకు భయపడుతుందని టీడీపీ నేతలు ప్రశ్నించారు.

## ఏపీ మంత్రికి తప్పిన ప్రమాదం

**విశాఖపట్నం** ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజినికి త్రుటిలో ప్రమాదం తప్పింది. విశాఖపట్నం ఇన్ఛార్జ్ మంత్రి అయిన ఆమె శనివారం జిల్లా పర్యటనకు వెళ్లారు. హెల్త్ క్యాంప్ ప్రారంభోత్సవానికి వెళ్తుండగా లిఫ్ట్ మధ్యలో ఆగిపోయింది. ఆమెతో పాటు మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఇతర అధికారులు లిఫ్ట్లో ఉన్నారు. సిబ్బంది సకాలంలో స్పందించి, ఎమర్జెన్సీ 'కీ'తో లిఫ్ట్ తెరిచారు. దీంతో ఆమె ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

## 90వైసీపీ పాలనంతా విద్యుత్ కోతలు, విద్యుత్ ఛార్జీలతో బాదుడే బాదుడు

**- గిద్దలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు**

**గిద్దలూరు** ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలు, విద్యుత్ కోతల పై మీడియా సమావేశం నిర్వహించి వైసీపీ నియంత పోకడలను ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల పై ఆర్థిక భారం మోపటమే పనిగా పెట్టుకున్నారని, సంక్షేమ పాలన అందిస్తానని చెప్పి నేడు రోజురోజుకు విద్యుత్ చార్జీలు పెంచుతున్నారని, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం నెలకొందని, ఆ భారాన్ని అంతా ప్రభుత్వం బరాయించాల్సింది పోయి, రాష్ట్రంలోని పేద వర్గాల పై మోపటం, వైసీపీ చేతకాని పాలనకు నిదర్శనం అన్నారు. ఒక వైపు విద్యుత్ ఛార్జీలు, మరో వైపు విద్యుత్ కోతలతో రాష్ట్ర ప్రజలు ఉక్కపోతలతో సతమతం అవుతుంటే, వైసీపీ ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తుందని, వైసీపీ నయవంచక పాలనలో మోసపోయిన రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపించటం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోపారపు గోపాల్ రెడ్డి, అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా, పార్లమెంట్ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి బోయిలపల్లి కిషోర్, నియోజకవర్గ అధ్యక్షులు 2వ వార్డు కౌన్సిలర్ బూన బోయిన చంద్రశేఖర్ యాదవ్, బీసి నాయకులు పందిళ్ళపల్లి శ్రీనివాసులు, ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అహమ్మద్ బాషా, 7వ వార్డు కౌన్సిలర్ బిల్లా రమేష్ యాదవ్, పట్టణ రైతు అధ్యక్షులు ఎలిశెట్టి వెంకటప్ప, బద్రి బాషా, వడ్లమాని సుబ్బారాయుడు, గువ్వా రంగనాయకులు, పాల్గోన్నారు.

## అవకాశ వాదుల వ్యాఖ్యలను ఖండించిన జనసేన పార్టీ నాయకులు

**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక జనసేన పార్టీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన నాయకులు రాష్ట్ర చేనేత వికాస్ రాష్ట్ర కార్యదర్శి కాసా రవి ప్రకాష్, రాహుల్ సాగర్, లు మాట్లాడుతూ జనసేన పార్టీలో నెల రోజుల క్రితం పిఏసి ఛైర్మెన్ నాదెండ్ల మనోహర్ గారి సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్న రిటైర్డ్ కానిస్టేబుల్ రూపా జగదీష్ శుక్రవారం రోజు పాత్రికేయుల సమావేశంలో జనసేన పార్టీని వీడుతూ నియోజకవర్గ ఇంచార్జ్ రేఖ గౌడ్ మీద చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను నమ్ముకున్న జనసైనికులు అధినేత అడుగు జాడల్లో నడుస్తూ ఆశయాల సాధనే లక్ష్యంగా పని చేస్తారే తప్ప వెన్ను చూపి వెనకడుగు వెయ్యారని పార్టీ కోసం కష్టపడి పని చేసే జన సైనికునికి ఎవరి అండ దండలతో పనేముందని ధైర్యంగా ముందుకు వేలగల సత్తా ఉంటే చాలన్నారు, అవకాశాలు వస్తాయనే ఆశలు పెట్టుకొని పార్టీలోకి వచ్చే ముందు పొగడ్తలు వెళ్లే ముందు విమర్శలు చేయడం పరిపాటిగా మారిందని, పార్టీల్లోకి రావడం వెళ్లడం వారి వ్యక్తిగత అభిప్రాయాలు కాకపోతే ఎందుకు వచ్చారో వచ్చిన తరువాత పార్టీ అభివృద్ధి కోసం ఎంతగా కృషిచేశారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు, నిస్వార్ధ జనసైనికులు ఎవ్వరు పదవులు ఆశించరని అలాగే ఎవరి గుర్తింపు కోసం పనిచేయడం లేదని అధినేత ఆశయాల కోసం నిరంతరం సైనికుల్లా మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు, కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఎమ్మిగనూరు నియోజక వర్గంలో నిస్వార్ధంగా పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే జనసైనికులు ఎందరో ఉన్నారని అన్నారు, ప్రతి కార్యకర్త అంతిమ లక్ష్యం ఒక్కటేనని జనసేన అధినేతను ముఖ్యమంత్రిని చేయాలనే దృఢమైన సంకల్పంతో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో షబ్బీర్, మల్లికార్జున, నవాజ్, భాషా, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శర్వానంద్ రిసెప్షన్..

## దిగివచ్చిన టాలీవుడ్ తారలు



టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ వారం రోజుల క్రితం తన ప్రేయసి రక్షితా రెడ్డిని ఘనంగా వివాహం చేసుకున్నాడు. జైపూర్ లోని లీలా ప్యాలెస్ లో వీరి పెళ్లి అంగరంగ వైభవంగా జరిగింది. జూన్ 2,3 తేదిల్లో జరిగిన పెళ్లి వేడుకలకు రామ్ చరణ్, సిద్ధార్థ్, అతిథిరావు హైదరీ సహా పలువురు సెలబ్రెటీలు హాజరయ్యారు. కాగా పెళ్లి వేడుకలు ఇరు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు. ఈ క్రమంలో శర్వా శుక్రవారం రిసెప్షన్ ను గ్రాండ్ గా జరుపుకున్నాడు. ఈ వేడుకకు టాలీవుడ్ తారాలోకం కదిలి వచ్చింది. టాలీవుడ్ తో పాటు తెలంగాణ మంత్రి కేటీఆర్ సహా పులువురు రాజకీయ నాయకులు హాజరై సందడి చేశారు. ప్రస్తుతం ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

వెంకటేష్, బాలకృష్ణ, రామ్ చరణ్, నారాయణ మూర్తి, విశ్వక్ సేన్, అల్లరి నరేష్, దర్శకులు క్రిష్, సుజీత్, రాధా కృష్ణ.. నిర్మాత దిల్ రాజు సహా పలువురు టాలీవుడ్ సెలబ్రెటీలు ఈ వేడుకకు హాజరై సందడి చేశారు. ఇక శర్వా.. చాలా కాలం తర్వాత ఒకే ఒక జీవితం సినిమాతో హిట్టు కొట్టాడు. గతేడాది రిలీజైన ఈ సినిమా మంచి విజయం సాధించింది. ప్రస్తుతం శర్వా.. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు. పీపుల్ మీడియా బ్యానర్ పై రూపొందుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటుంది.

# కఠిన పరీక్షను ఎదుర్కొంటున్నా



ఆశ్చర్యకర ప్రకటన చేసి నెటిజన్‌లను షాక్‌కు గురిచేసింది బాలీవుడ్ నాయిక కాజోల్. 'జీవితంలో ఒక కఠిన పరీక్షను ఎదుర్కొంటున్నా'. అని పోస్ట్ చేసి సోషల్ మీడియా నుంచి విరామం తీసుకుంటున్నట్లు ప్రకటించింది. కాజోల్ జీవితంలో ఎదురైన ఆ సమస్య ఏంటి? ఆమె ఎందుకు సోషల్ మీడియా నుంచి బ్రేక్ తీసుకుంది? అనేది సినీ ప్రియులను ఆలోచనలో పడేస్తున్నది. కాజోల్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తరుచూ తన భర్త అజయ్ దేవగణ్, కూతురు నైసా గురించి పోస్టులు చేస్తుంటుంది. తన పాత సినిమాల వార్షికోత్సవాల సందర్భంగా ఆ చిత్రాల విశేషాలు తెలియజేస్తుంటుంది. ఇలా తరుచూ నెటిజన్లకు అందుబాటులో ఉండే కాజోల్ సామాజిక మాధ్యమాల నుంచి విరామం తీసుకోవడం చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ఆమెకు అభిమానులు ధైర్యం చెబుతున్నారు. మీరు ఏ పరిస్థితినైనా ఎదుర్కోగలరు అంటూ కామెంట్స్ రాస్తున్నారు. ఇటీవల రేవతి దర్శకత్వం వహించిన 'సలామ్ వెంకీ' సినిమాలో కనిపించింది కాజోల్. ఆమె ప్రస్తుతం 'లస్ట్ స్టోరీస్ 2', 'గుడ్ వైఫ్' వంటి వెబ్ సిరీస్‌లు చేస్తున్నది.

# అంటే సుందరానికీ కాంబో రిపీట్..

## ఈ సారి యాక్షన్ మంత్రం



గతేడాది విడుదలైన అంటే సుందరానికీ ఎంత పెద్ద డిజాస్టర్ అయిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తొలిరోజే డివైడ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా పబ్లిసిటీ ఖర్చులు కూడా వెనక్కి తీసుకురాలేపోయింది. నిజానికి ఈ సినిమా చాలా మందికి నచ్చింది. స్టోరీగాని, స్క్రీన్ ప్లే చాలా ఫ్రెష్ గా ఉంటుంది. అయితే రిలీజ్ టైమ్ బాలేకో, అదృష్టం కలిసిరాలేకో ఈ సినిమా కమర్షియల్ ఫేయిల్యూర్ గా మిగిలిపోయింది. కాగా ఫలితం ఎలా ఉన్నా నాని మాత్రం వివేక్ పై ఉన్న నమ్మకంతో మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. దసరా సినిమా తెచ్చిన ఉత్సాహంతో నాని తన తదుపరి సినిమాను శరవేగంగా పూర్తి చేస్తున్నాడు. నాని30 టైటిల్ పేరుతో తెరకెక్కుతున్న ఈ సినిమాకు శౌర్యవ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ సినిమా పూర్తి కాగానే వివేక్ తో సినిమా స్టార్ట్ చేయబోతున్నాడు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు ఫుల్ స్వింగ్ లో జరుగుతున్నాయి. రేపో మాపో సెట్స్ మీదకు కూడా వెళ్లనుంది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన బిగ్ అప్డేట్ ను దర్శకుడు వివేక్ ఆత్రేయా తెలిపాడు. ఈ సినిమా యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కబోతున్నట్లు వెల్లడించాడు. ఇప్పటి వరకు వివేక్ నుంచి ఇలాంటి జోనర్లో సినిమా రాలేదు. క్లాస్ పేరున్న వివేక్ మాస్ కథను హ్యాండిల్ చేస్తాడా అనే డౌట్ కూడా చాలా మందిలో ఉంది. ఇక దసరాతో నాని తిరుగులేని కంబ్యాక్ ఇచ్చాడు. రూరల్ విలేజ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన ఈ రా యాక్షన్ సినిమా బాక్సాఫీస్ దగ్గర కోట్లు కొల్లగొట్టింది. నానిని వంద కోట్ల క్లబ్ లో నిలబెట్టింది.

# ఘనంగా వరుణ్ తేజ్-లావణ్య త్రిపాఠి ఎంగేజ్‌మెంట్..

## సందడి చేసిన మెగా, అల్లు ఫ్యామిలీలు



మెగాప్రిన్స్ వరుణ్ తేజ్, నటి లావణ్యల నిశ్చితార్థం అంగరంగ వైభవంగా జరిగింది. గతకొన్నేళ్లుగా ప్రేమలో ఉంటున్న ఈ జంట త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. ఈ క్రమంలో వీరి ఎంగేజ్‌మెంట్ శుక్రవారం సాయంత్రం నాగబాబు ఇంట్లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరైనట్లు తెలుస్తుంది. మెగా ఫ్యామిలీ, అల్లు ఫ్యామిలీ, లావణ్య త్రిపాఠి ఫ్యామిలీలు మాత్రమే ఈ వేడుకలో సందడి చేసినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. కాగా వీరి పెళ్లి ఈ ఏడాది చివర్లో జరుగనున్నట్లు తెలుస్తుంది. ఆరేళ్ల క్రితం వచ్చిన మిస్టర్ సినిమాలో తొలిసారి వరుణ్, లావణ్యలు కలిసి నటించారు. ఈ సినిమాతోనే వీరి మధ్య మంచి స్నేహం ఏర్పడింది. ఆ మరుసటి ఏడాది అంతరిక్షం సినిమాలో మరోసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఇక అప్పటి నుంచి వీళ్ల స్నేహం కాస్త ప్రేమగా మారిందని తెలుస్తుంది. కాగా ఎంతో కాలంగా వీరిద్దరూ వాళ్ల ప్రేమను గోప్యంగానే ఉంచుతూ వచ్చారు. వీళ్ల రిలేషన్ పై ఎన్ని వార్తలు వచ్చిన వీరిద్దరూ ఎప్పుడూ వాటిపై స్పందించలేదు. ఇక వరుణ్ తేజ్ ప్రస్తుతం గాండీవధారి అర్జున చేస్తున్నాడు. ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సాక్షీ వైద్య హీరోయిన్ గా నటిస్తుంది. దీనితో పాటుగా ఓ కొత్త దర్శకుడితో ఏయిర్ ఫోర్స్ కాన్సెప్ట్ సినిమా చేస్తున్నాడు. ఇక లావణ్య త్రిపాఠి ఇటీవలే పులిమేక వెబ్ సిరీస్ తో ప్రేక్షకులు ముందుకు వచ్చింది. జీ-5లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ వెబ్ సిరీస్ కు మంచి స్పందన వచ్చింది. గతేడాది హ్యాపీ బర్త్ డే సినిమాతో అలరించింది. ప్రస్తుతం ఈ మెగా కోడలు థనల్ అనే తమిళ సినిమా చేస్తుంది. అథర్వ మురళి హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు రవింద్ర మాధవ దర్శకత్వం వహిస్తున్నాడు.

# కుటుంబం ఇచ్చే బలం మరేది ఇవ్వలేదంటున్న

## స్టార్ హీరోయిన్ భర్త..



ప్రముఖ కథానాయిక నయనతార, దర్శకుడు విఘ్నేష్ శివన్ గత సంవత్సరం ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. వారి పెళ్లి జరిగి ఈ శుక్రవారంతో ఏడాది పూర్తిచేసుకుంది. వారి తొలి వివాహ వార్షికోత్సవం సందర్భంగా తన ఫ్యామిలీని ఉద్దేశిస్తూ దర్శకుడు విఘ్నేష్ శివన్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఈ పోస్ట్‌కు వాళ్ల పిల్లల ఫోటోలను కూడా షేర్ చేశారు. 'నువ్వు నా లైఫ్‌లోకి వచ్చి అప్పుడే ఏడాది పూర్తయిందంటే నమ్మలేకపోతున్నాను. ఎన్నో ఒడిదొడుకులు, సమస్యలు ఎదురయ్యాయి. ఎన్ని ఒత్తిడులు వున్నా ఒక్కసారి నీతో పాటు పిల్లల్ని చూడగానే అన్నీ మర్చిపోతాను. ఎంతో సంతోషంగా ఆనందంగా వుంటుంది ఆ క్షణాల్లో.. మిమ్మల్ని అలా చూడగానే నాలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. కుటుంబం ఇచ్చే బలం మరేది ఇవ్వలేదని నమ్ముతాను. మన పిల్లలు ఉయిర్, ఉలగమ్‌లకు మంచి లైఫ్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. నిన్న మొన్ననే మన పెళ్లి జరిగినట్లుగా అనిపిస్తుంది. మన అందమైన జీవితంలో మరో సంవత్సరానికి స్వాగతం పలుకుదాం' అంటూ నయనతారకు పోస్ట్ రూపంలో తన పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు విఘ్నేష్ శివన్.

# యానిమల్ మూవీ క్రేజీ అప్డేట్..

## ప్రీ టీజర్ కు ముహూర్తం ఫిక్స్




ఇండియన్ సినిమా హిస్టరీలోనే ది మోస్ట్ వైలెంట్ సినిమాగా తెరకెక్కుతున్న మూవీ 'యానిమల్'. ఒక్క పోస్టర్ తోనే సినిమాపై తిరుగులేని హైప్ వచ్చిందంటే ఆశా మాశీ కాదు. ఆ మధ్య కబీర్ సింగ్ రిలీజయ్యాక సందీప్ రెడ్డి వంగా ఓ ఇంటర్వ్యూలో అందరూ కబీర్ సింగ్ ను వైలెంట్ ఫిలిం అంటున్నారు. అసలైన వైలెంట్ సినిమా అంటే ఏంటో నా తర్వాతి సినిమాలో చూపిస్తా అని బోల్డ్ స్టేట్ మెంట్ ఇచ్చాడు. చెప్పినట్టుగానే అసలైన వైలెంట్ ఫిలిమ్ చూపించబోతున్నట్లు పోస్టర్ తోనే స్పష్టం చేశాడు సందీప్ రెడ్డి వంగా. అర్జున్ రెడ్డితో టాలీవుడ్ లో ట్రెండ్ సెట్ చేసిన సందీప్ రెడ్డి.. ఆ తర్వాత అదే సినిమాను హిందీలో రీమేక్ చేసి అక్కడ కూడా ట్రెండ్ సెట్ చేశాడు. ఇక ఇప్పుడు రణ్‌బీర్ కపూర్ తో యానిమాల్ అనే వైలెంట్ యాక్షన్ సినిమా చేస్తున్నాడు. మరో రెండు నెలల్లో విడుదల కానున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది.ఇదిలా ఉంటే తాజాగా మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన బిగ్ అప్డేట్ ను చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా ప్రీ టీజర్ ను జూన్ 11 ఉదయం 11 గంటల 11 నిమిషాలకు రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక ఇప్పటికే ఈ సినిమాపై ఓ రేంజ్ లో హైప్ ఉంది. ఇక ఇప్పుడు ప్రీ టీజర్ హైప్ ను మరో స్థాయికి తీసుకెళ్తుందని చిత్రబృందం ధీమాగా ఉంది. గ్యాంగ్ స్టర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రష్మిక హీరోయిన్ గా నటిస్తుంది. బాలీవుడ్ స్టార్ అనీల్ కపూర్.. రణ్బీర్ కు ఫాదర్ గా కనిపించనున్నాడు. ఇటీవలే రణ్‌బీర్ కపూర్ కు సంబంధించిన కొన్ని ఫోటోలు లీకై నెట్టింట తెగ వైరల్ అయ్యాయి. అందులో క్లీన్ షేవ్ తో ఉన్న రణ్‌బీర్ లుక్ ప్రేక్షకులను తెగ ఆకట్టుకుంటుంది. ఈ సినిమాలో రణ్‌బీర్ ఫిజిక్స్ లెక్చరర్ గా కనిపించనున్నట్లు తెలుస్తుంది. రివేంజ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ఆగస్టు 11న హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.

# విలన్ క్యారెక్టర్ కోసం భారీ పారితోషికం !



ప్రభాస్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'ప్రాజెక్ట్ కె'. వైజయంతీ మూవీస్ నిర్మాణంలో సైన్స్ ఫిక్షన్ కథతో దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. దీపికా పడుకోన్ నాయికగా నటిస్తున్నది. మరో కీలక పాత్రను బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ పోషిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా కమల్ హాసన్ నటిస్తున్నారనే వార్తలు ఇటీవల బయటకు వచ్చాయి. ఇదే విషయంలో తాజాగా మరో అప్‌డేట్ తెలుస్తున్నది. ఈ చిత్రంలో కమల్ మెయిన్ విలన్‌గా ఉంటారని, కనీసం నెల రోజుల పాటు ఆయన ఈ చిత్రానికి షూటింగ్ చేస్తున్నారట. 30 రోజుల డేట్స్ కోసం కమల్ హాసన్ భారీ పారితోషికం తీసుకుంటున్నట్లు సమాచారం. ఇటీవల 'విక్రమ్' సినిమా బ్లాక్ బస్టర్‌తో కోలీవుడ్‌లో కమల్ ఇమేజ్ బాగా పెరిగింది. ఆయన నటిస్తున్నారంటే ఆ సినిమాకు తమిళనాట బిజినెస్‌కు క్రేజ్ ఏర్పడనుంది. దీంతో కమల్ కోరినంత ఫీజు ఇచ్చేందుకు మేకర్స్ సిద్ధమయ్యారని తెలుస్తున్నది. ఈ చిత్రానికి సంబంధించిన ఓ భారీ టైమ్ మిషన్ సెట్‌ను హైదరాబాద్ శివారులో వేశారు. సైన్స్ ఫిక్షన్ అంశాలతో ప్రేక్షకుల్ని ఈ సినిమా మరో కొత్త ప్రపంచానికి తీసుకెళ్లిన అనుభూతిని కలిగిస్తుందని చిత్రబృందం నమ్మకంతో ఉన్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి జనవరి 12న ఈ సినిమా విడుదల కానుంది.

# హైదరాబాద్ లో జోరుగా కల్తీ మాంసం విక్రయాలు

- ఇష్టారాజ్యంగా మాంసం విక్రయాలు - నిల్వచేసిన, చనిపోయినవి అమ్మకాలు
- జీవాల మాంసం విక్రయం - పట్టించుకోని అధికారులు
- హైవేలపై దారుణంగా విక్రయాలు - అటకెక్కిన ఆహార తనిఖీలు
- రోగాలపాలవుతున్న ప్రజలు - రెచ్చిపోతున్న కల్తీ కేటుగాళ్లు



(ఆర్ కె-ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో )

హైదరాబాద్ మహానగరంలో మాంసం విక్రయాలు ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నారు. కొ న్ని దుకాణాల్లో మృత జీవాల మాంసాన్ని దర్జాగా అమ్ము తున్నారు. దుకాణాల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలపై దృష్టి సారించాల్సిన జిహెచ్ఎంసి అధికారులు కన్నె త్తి కూడా చూడడంలేదు. విధులు నిర్వహించడంలో పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో వ్యాపారులు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో మేలురకం వస్తువులు స్థానం లో కల్తీవి దొరుకుతున్నాయని దీంతో ఆరోగ్య పరం గా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసరాల ధర లు అమాంతం పెరిగాయని, ఇటీవల కొనుగోలు చేస్తున్న పప్పులు, ఆహార పదార్థాలు సైతం కల్తీవి విక్రయిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. పాలు నుంచి నీరు వరకూ అన్నీ కల్తీయేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో చికెన్, మటన్, మార్కెట్లో షాపులు తో పాటు పట్టణంలోని పలు ప్రధాన రహదారులపై అనుమతులు లేకుండా మాంసం, చికెన్ దుకాణాలు పుట్టగొడుగుల వెలుస్తున్న అధికారులు మాత్రం వాటిని సీజ్ చేయకపోవడం వెనుక లంచాలే కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్ల వెంట ఉన్న దుకాణాలపై దుమ్ము ఎగిరి మాంసంపై పడుతోంది. పొటేళ్లు, మేకపోతు మాంసాన్ని కొందరు దుకాణదారులు రెండు, మూడు రోజులపాటు ఫ్రిజ్‌లలో పెట్టి విక్రయిస్తు న్నారు. కేజీ రూ.1000పెట్టి కొన్న మాంసంలో కల్తీ చేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి మాంసాన్ని హొటళ్లు కు, కర్రీ పాయింట్లకు, దాబాలకు తక్కువ ధరకే ఇస్తుండడంతో వారు బిర్యానీ, కర్రీ వంటకా లకు వినియోగిస్తున్నారని ఆ భోజనం తిన్న వారు అనారోగ్యానికి గురవుతున్నారని అంటున్నా రు. ఇటీవల అనేక మంది (ఫుడ్‌పాయిజన్) కలుషిత ఆహారం ద్వారా ఆసుపత్రులకు చేరేవారి సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. కొన్ని చోట్ల చనిపోతున్న మేకలు, పొటేళ్లు, కోళ్ల మాంసాన్ని అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో ప్రతి గల్లీలో పదుల సంఖ్యలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చిన్నచిన్న బిర్యానీ పాయింట్లు విరివిగా వెలిసాయి. అయితే వీటికి ఫుడ్ లైసెన్స్ అన్న మాటే లేదు.రోజుల తరబడి ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన మాంసాన్ని ఉపయోగిస్తున్నారు అయిన మన జిహెచ్ఎంసి అధికారులు కనీస చరణం లేదు. చికెన్, మటన్ లో ఇతర జంతువుల మాంసాలను కలుపుతున్నట్లు గతంలో పలు సందర్భాల్లో వెలుగు చూశాయి. ప్రజల ఆరోగ్యంతో చికెన్, మటన్, యాజమాన్యాలు చెలగాటమాడుతున్నా నెలవారీ మామూళ్లకు అలవాటుపడిన జిహెచ్ఎంసి అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలున్నాయి. జిహెచ్ఎంసి కమిషనర్ ఉన్నత అధికారులు నిర్లక్ష్యానికి తోడు అనుమతి లేని దుకాణాలు చాలావరకు ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ మహానగరంలో వందల సంఖ్యలో మాంసం, చికెన్ దుకాణాలు ఉన్నాయి. రోగాలతో కూడిన జంతువులను తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచుతున్నారు. మాంసాన్ని నాలుగు రోజులు కుళ్లబెట్టి వాటికి రసాయనాలు, మసాలాలు కలిపి విక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నాయి కర్రీ పాయింట్ లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, బిర్యాని సెంటర్లు. ఎటువంటి మాంసపు పదార్థమైన 10 గంటలు దాటితే దుర్వాసన రావడం ఖాయం. అలా వాసన రాకుండా మాంసపు పదార్థాలను ఫ్రిజ్లో బెట్టి విక్రయిస్తున్నారు. ఇలా చేయడంతో బ్యాక్టీరియా వాటిపై చేరి లోపల మాంసం పదార్థాలను కుళ్లిపోయే విధంగా మారుస్తుంది. వీటిని అధిక మోతాదులో ఉన్న రసాయన, మసాలా పదార్థాలను కలిపి వినియోగదారుడికి విక్రయిస్తు నిర్మల మోసం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

## ఆరోగ్య భద్రత అధికారులు ఉన్నట్టా.? లేనట్టా.?

గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థ పరిధిలో వందల సంఖ్యలో చికెన్ మటన్, మాంసం విక్రయ కేంద్రాలు, రోడ్డు పక్కన నూనెలో వేయించి అమ్మకాలు జరిపే దుకాణాలు వెయ్యిల సంఖ్యలో ఉన్నాయి. వీటి ద్వారా ప్రతిరోజు వేల సంఖ్యలో ప్రజలు కొనుగోలు చేసి వాటిని కుటుంబ సమేతంగా ఆరగించే పరిస్థితులున్నాయి. అయితే నగరపాలక సంస్థ పరిధిలో విక్రయిస్తున్న మాంసపు పదార్థాలకు ఎలాంటి గ్యారెంటీ లేదు. ఎలాంటి మాంసాన్ని విక్రయిస్తున్నారు అనే విషయం తెలుసుకోవాలంటే ల్యాబ్ ద్వారానే అది సాధ్యమవుతుంది. ఇటీవల కాలంలో హైదరాబాద్, తెలంగాణ, చెన్నై, బెంగళూరు రాష్ట్రాలకు తిరుపతి మీదుగా కుక్క, పిల్లి మాంసం ఎగుమతి అవుతోందని సమాచారం రావడంతో తనిఖీలు చేపట్టి పెద్దఎత్తున ట్రైన్లలో కుక్క మాంసం వందల టన్నులు స్వాధీనం చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అయితే క్షేత్రస్థాయిలో ఆరోగ్య భద్రత శాఖ అధికారులు మామూళ్లకు ఆశపడి ఎక్కడ కూడా చికెన్ మటన్ మాంసపు దుకాణాల్లో తనిఖీలు చేసిన సందర్భాలు లేవు. దీంతో మాంసం దుకాణ యాజమాన్యాలు ఆడింది ఆటగా.. పాడింది పాటగా మారిపోయింది పరిస్థితి.

## ప్రతి చికెన్ మటన్ దుకాణాలనుంచి మామూళ్లు.?

గ్రేటర్ హైదరాబాద్ మహానగరంలో నగరపాలక సంస్థ పరిధిలో ఆహార భద్రత శాఖ అధికారులు యంత్రాంగం ప్రత్యేకంగా ఉంటుంది. అలాగే జిల్లా స్థాయిలో నాణ్యత ప్రమాణాలు దుకాణ యాజమాన్యాలు పాటించే విధంగా ఫుడ్ అండ్ సేఫ్టీ ప్రత్యేక డిపార్ట్‌మెంట్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే కనీస బాధ్యత మరిచిన అధికార యంత్రాంగం ఒకవైపు దుకాణ నిర్వాహకులు కలీ మాంసంతో విక్రయాలు బహిరంగంగా సాగిస్తున్న పట్టించుకున్న పాపానపోవడం లేదు. హైవేలపై ఈ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. మరో వైపు నగదు వెచ్చించి కొనుగోలు చేసిన మాంసంతో వినియోగదారులు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు. చేసేదిలేక, ఎవరికి చెప్పుకోవాలో తెలియక, ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేక ఆస్పత్రుల వెంబడి తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## అటకెక్కిన అధికారుల తనిఖీలు..

నిబంధనలు ప్రకారం మాంసం దుకాణదారులు మేకలను, గొర్రెలను తదితర జీవాలను కొనేటప్పుడు వాటి ఆరోగ్య పరిస్థితులను సంబంధిత అధికారి వద్ద చూపించాలి. ఆయన అనుమతి ముద్రతో మాంసాన్ని విక్రయించాల్సి ఉంది. పశు వైద్యులు, పల్లెల్లో పంచాయతీ సిబ్బంది తనిఖీలు చేయాలి. అధికారుల, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనిఖీలు అటకెక్కాయి. నాసిరకం, కల్తీ మాంసం విక్రయాలు అరికట్టాల్సిన అహార భద్రత నియంత్రణ అధికారులు కొన్నిచోట్ల తూతూ మంత్రంగా తనిఖీలకే పరిమితమవుతున్నారు దీంతో తనిఖీలు ఊసేలేదు. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు యథేచ్ఛగా కల్తీ విక్రయాలు సాగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా రు. ఇటీవల కాలం చెల్లిన కూల్ డ్రింక్స్ అమ్మకాలు సాగించగా గుర్తించిన వినియోగదారుడు దుకాణదారుడిని ప్రశ్నించగా నాకెలాంటి సంబంధం లేదని, కంపెనీవారు ఇచ్చినవి తాను అమ్ముతున్నానని చెప్పడం గమనార్హం. ఇప్పటికైన పాలకులు జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు ప్రతినిత్యం తనిఖీలు చేసి కల్తీ విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏడంతస్తుల మేడ అయిన లభించదు కేసీఆర్ జాడ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 1000 కోట్లు పెట్టి ప్రగతి భవన్ నిర్మించారు. దాని చుట్టూ ఇనుప కంచె వేయించారు. ముఖ్యమంత్రి ఇష్టముండి పిలిస్తే తప్ప అందులోకి ఇతరులు వెళ్లే అవకాశం లేదు. మంత్రులు, ఎమ్మెల్యేల పరిస్థితి కూడా ఇంతే. ప్రగతి భవన్ గేట్లు తెరుచుకోక, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పిలుపు అందక.. అటు నుంచి అటే వెళ్ళిపోయిన వారు ఎంతోమంది. ఈ తొమ్మిది సంవత్సరాలలో ఆ జాబితా లెక్కేస్తే ఒక పుస్తకమే రాయచ్చు. ఇక ప్రగతి భవన్ చరిత్ర ఇలా ఉంటే.. ఉమ్మడి రాష్ట్రంలో ఒక వెలుగు వెలిగిన సచివాలయం.. వాస్తు దోషం పేరుతో అంతటి కరోనా సమయంలో నేలమట్టమయింది. గత ఆనవాళ్లను ఒక్కసారిగా చరిత్ర గర్భంలో కలిపేసుకుంది. ఆ స్థలంలో వందల కోట్లతో ఏడంతస్తులు, 7,80,000 అడుగుల విస్తీర్ణం, 265 అడుగుల ఎత్తు తో శ్వేత వర్ణంతో సచివాలయం నిర్మితమైంది. దీనిని మహా గొప్పగా ప్రభుత్వం ప్రచారం చేసుకుంది. మా అంతటి నిర్మాణ కౌశలం ఇంకెవరికి ఉందని ప్రశ్నించింది. ఆ ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి దర్శన భాగ్యం సామాన్య మానవులకు కలగలేదు. పోనీ ఈ కొత్త అంబేద్కర్ సచివాలయంలోనైనా సామాన్యులకు ముఖ్యమంత్రి ని కలిసే అవకాశం దక్కుతోందా అంటే? దానికి నో అనే సమాధానమే వస్తోంది. బయట ప్రచారం కోసం అంబేద్కర్ అని పేరు పెట్టినప్పటికీ.. ఆ సచివాలయంలో ఎక్కడా కూడా రాజ్యాంగానికి సంబంధించిన నిబంధనలు అమలు కావు. అంతేకాదు ముఖ్యమంత్రిని కలుసుకొని, తమ సమస్యలు చెప్పుకునేందుకు అక్కడి నియమాలు ఒప్పుకోవు.

### ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచే ఆ ఆనవాయితీ

సమస్య తీవ్రతను బట్టి సామాన్య ప్రజల నుంచి ఎమ్మెల్యేల వరకు ముఖ్యమంత్రిని కలుసుకునే ఆనవాయితీ గతంలో ఉండేది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రజాదర్బార్ పేరుతో ముఖ్యమంత్రులు నేరుగా ప్రజలు కలుసుకునేందుకు ప్రత్యేక సమయాన్ని కేటాయించేవారు. ఉదయం అయితే క్యాంప్ కార్యాలయంలో, సాయంత్రమైతే ఈ దర్బార్ నిర్వహించేవారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఈ ప్రజా దర్బార్ ప్రజలకు మరింత చేరువైంది. ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి నివాసం ఉంటున్న ప్రగతి భవన్ ప్రాంగణంలోనే అప్పట్లో ఉదయం ప్రజా దర్బార్ సాగేది. రాష్ట్రంలో ఎక్కడెక్కడ నుంచో ప్రజలు వచ్చి తమ సమస్యలు విన్నవించుకునేవారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయాన్ని కూడా కోరేవారు. వారి సమస్యలు నేరుగా రాష్ట్రస్థాయిలోని అధికారుల దృష్టికి వెళ్లేవి. సాధారణ ప్రజలతో పాటు నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీల వంటి ప్రజాప్రతినిధులు కూడా ప్రజా దర్బార్లో ముఖ్యమంత్రిని కలుసుకునేవారు. తమ సమస్యలను చెప్పుకుంటే.. అక్కడ ఉండే అధికారులు వెంటనే స్పందించి సదరు సమస్యలపై చర్యలు తీసుకునేవారు.

### అసాధ్యం అయిపోయింది



తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలుసుకోవడం అసాధ్యమైపోయింది. ముఖ్యమంత్రే స్వయంగా పిలిపించుకొని కలుసుకునే అవకాశం ఇస్తే తప్ప ప్రజా ప్రతినిధులు నేరుగా కలిసే అవకాశం లేదు. ఈ విషయంలో ఎమ్మెల్యేలైనా, మంత్రులైనా దాదాపు ఒక్కటే. సాధారణ ప్రజలు ముఖ్యమంత్రిని కలసి తమ ఇబ్బందులు చెప్పుకోవడం కలలో జరగని పనిగా మారింది. దీంతో, నిత్య జీవితంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు ప్రభుత్వం దృష్టికి రావడం లేదు. దీనివల్ల ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. జిల్లాల్లో గ్రీవెన్స్ డే లో ఇస్తున్న విజ్ఞప్తిలో సింహభాగం ప్రభుత్వం తన మానస పుత్రికగా చెప్పుకుంటున్న ధరణి గురించే. జిల్లాలో జరిగే ప్రజావాణిలో కలెక్టర్లకు అధికారులు విజ్ఞప్తులు ఇచ్చినప్పటికీ అత్యధికంగా అక్కడ పరిష్కారం కావడం లేదు. దీంతో విసిగి వేసారి పోయిన ప్రజలు మా కర్మ ఇంతే అని మిన్నకుంటున్నారు. ధరణి వల్ల తమ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కొంతమంది ఆత్మహత్యాయత్నాలు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇవన్నీ ప్రభుత్వం దృష్టికి వెళ్లడం లేదు. ఒకవేళ వెళ్లినా ఆ స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదు.

### విపరీతమైన ఆంక్షలు

సచివాలయం అనేది ప్రభుత్వ పరిపాలనకు గుండెకాయ లాంటిది. ప్రజల జీవితాలకు సంబంధించి కీలకమైన రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాల నుంచి సెక్షన్ అధికారి వంటి కిందిస్థాయి ఉద్యోగి నిర్ణయాల వరకూ అన్ని అక్కడే జరుగుతాయి. అంతటి ప్రాధాన్యం ఉన్న సచివాలయాన్ని ప్రజలకు ప్రభుత్వ పెద్దలు నిబంధనల పేరుతో దూరం చేశారు. అంతేకాదు వాస్తు పేరిట పాత సచివాలయానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రాలేదు. కొత్త సచివాలయానికి ప్రజలను రానివ్వడం లేదు. దీంతో ప్రజలకు దూరంగా పాలన మందిరాన్ని ఉంచారని చర్చ జరుగుతుంది. రాష్ట్రం ఏర్పడిన ఈ తొమ్మిది సంవత్సరాలలో సచివాలయంలో పూర్తిస్థాయి పాలన జరగలేదంటే అతిశయోక్తి కాదు. మొదటిసారి భారత రాష్ట్ర సమితి కొన్ని సందర్భాల్లో మాత్రమే ముఖ్యమంత్రి సచివాలయానికి వచ్చారు. తర్వాత రావడం మానేశారు. సమీక్షలు, సమావేశాలు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలోనే జరిగేవి. చివరికి క్యాబినెట్ సమావేశాలను కూడా అక్కడే నిర్వహించేవారు.

### ప్రజాస్వామ్య పద్ధతులకు చరమగీతం

కొత్త భవన నిర్మాణం కోసం పాత సచివాలయాన్ని కూల్చేశారు. కొంతకాలం పాటు బూర్గుల రామకృష్ణ భవన్లో తాత్కాలిక సచివాలయం ఏర్పాటు చేశారు. అక్కడ మంత్రులు, కార్యదర్శుల వంటి వారు ఉండేవారు. ఈ తాత్కాలిక సచివాలయానికి కూడా ముఖ్యమంత్రి ఎప్పుడూ రాలేదు. ఇటీవల కొత్త సచివాలయాన్ని ప్రారంభించారు. గతంలో మాదిరిగా ఇందులోకి ప్రజలను రానివ్వడం లేదు. సాధారణంగా జిల్లా స్థాయిలో పరిష్కారం దక్కని సమస్యలపై ప్రజలు నేరుగా సచివాలయానికి వచ్చి, అధికారుల దృష్టికి తీసుకువచ్చేవారు. సదరు సమస్యపై కొంత పరిష్కారం లభించేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మధ్యాహ్నం మూడు గంటల తర్వాత కొంతసేపు విజిటర్స్ ను అనుమతిస్తున్నారు. కానీ, పాస్ లు, ఐడి కార్డులు వంటి రకరకాల ఆంక్షలు పెట్టారు. అంతేనా.. అసెంబ్లీలో, సచివాలయంలో, క్యాంపు కార్యాలయంలో అన్ని పార్టీల నేతలు ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులను కలిసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరే వీలుండేది. ఇప్పుడు ఇటువంటి ప్రజాస్వామ్య పద్ధతులకు దాదాపుగా చరమగీతం పాడేశారు. చివరికి కొత్త సచివాలయంలోకి ఎమ్మెల్యేలకు కూడా ప్రవేశం లేకుండా చేశారు. ఇక విపక్ష ఎమ్మెల్యేలపై ప్రభుత్వం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో అర్థం చేసుకోవచ్చు.

## ప్రాంతీయ పార్టీలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం

- మాజీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి




శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ పునర్విభజన తర్వాత ఇక ప్రజా జీవితంలో ఉండాలా? వద్దా? అని ఇన్ని రోజులు ఆలోచించానని ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి, ఇటీవలే భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరిన నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ పార్టీలో ఉంటేనే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని భావించి బీజేపీలో చేరినట్లు తెలిపారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శ్రీకాళహస్తి పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీల వల్ల రాష్ట్రానికి తీరని నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చిత్తూరు జిల్లాకు రూ.7,400 కోట్లతో మంచి నీటి పథకం ప్రణాళిక చేశానని కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. అయితే, ఒక్క జిల్లా నీటి కోసమే అంత డబ్బు ఎలా ఖర్చు చేస్తారని ప్రస్తుత తెలంగాణ మంత్రి హరీష్ రావు ఆనాడు తనతో గొడవపడ్డారని పేర్కొన్నారు. కానీ, రాష్ట్ర విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు తాను ప్రారంభించిన మంచి నీటి పథకాన్ని పక్కనపెట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడు ప్రాంతీయ పార్టీలు ఇలా పనులు ఆపడం సరికాదని కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. ప్రాంతీయ పార్టీలు సొంత ఖజానా నింపుకుంటాయి తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయబోవన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.

### అప్పుడు స్కామ్‌లు.. ఇప్పుడు స్కీమ్‌లు: పురందేశ్వరి

పాలకుడు తనకు తోచినట్లు చేయకూడదని బీజేపీ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ప్రజాహితాన్ని కాంక్షించి మాత్రమే పాలకుడు పని చేయాలని చెప్పారు. అయితే, గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలకు తెలుసని.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించారు. అధికారాన్ని సేవా మార్గంగా ఉపయోగించుకునే పార్టీ బీజేపీ అని.. అంత్యోదయం, సబ్ కా వికాస్ అనేది బీజేపీ మూల సిద్ధాంతమన్నారు. గతంలో రోజుకో స్కామ్ గురించి పత్రికల్లో చదివేవాళ్లమని.. ఇప్పుడు రోజుకో స్కీమ్ గురించి చదువుతున్నామని పురందేశ్వరి వ్యాఖ్యానించారు.

## జూలై 1 నుంచి అమర్‌నాథ్ యాత్ర



అమర్‌నాథ్ శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్): న్యూఢిల్లీ: పవిత్ర అమర్‌నాథ్ యాత్ర జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 వరకు కొనసాగనుంది. దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయ పర్వతాల్లో 3,880 మీటర్ల ఎత్తున కొలువుదీరే మంచు శివలింగాన్ని దర్శించుకునేందుకు భారీ ఎత్తున భక్తులు రానున్నారు. గత ఏడాది 3.45 లక్షల మంది అమర్‌నాథ్ యాత్రలో పాల్గొనగా ఈసారి 5 లక్షల మంది పాల్గొనే అవకాశం ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. గత ఏడాది ఆకస్మిక వరదల కారణంగా 16 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటనను దృష్టిలో ఉంచుకొని ఈసారి మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.అమర్‌నాథ్‌కు వెళ్లే బట్కల్, పహల్‌గామ్ దారుల్లో భారీగా మంచు పేరుకొని ఉండటంతో జూన్ 15 నాటికి మంచును తొలగించే పనిని బార్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ చేపట్టింది. మరోవైపు యాత్రను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకునే ముప్పు ఉందనే ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో మరింత కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం యాత్ర భద్రతా ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఆరోగ్యకరమైన ఆహారాన్నే అనుమతించాలని అమర్‌నాథ్‌జీ ఆలయ బోర్డు నిర్ణయించింది.

## జైలుకు వెళ్లడం నా జీవితాన్నే మార్చేసింది: వెంకయ్యనాయుడు



**హైదరాబాద్** (ప్రశ్న న్యూస్): మన దేశంలో అవినీతి భారీగా పెరిగిపోయిందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి నిర్మూలనలో యువత కీలకపాత్ర పోషించాలని అన్నారు. అందరూ నీతివంతంగా ఉన్నప్పుడే అవినీతి అంతమవుతుందని, సమాజం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. విజయవాడలోని ఆంధ్ర లయోలా కాలేజీలో జరిగిన శ్రీధర్స్ సీసీఈ విజయోత్సవ సభకు వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అందరూ మన దేశ ఆహార అలవాట్లకు ప్రాధాన్యతను ఇవ్వాలని వెంకయ్య సూచించారు. పాశ్చాత్య దేశాల ఆహారాలకు అలవాటు పడటం మన ఆరోగ్యాలకు మంచిది కాదని చెప్పారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తుందని తెలిపారు. తాను రాజకీయాల నుంచి తప్పుకున్న తర్వాత వ్యాయామానికి, పుస్తకాలు చదవడానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నానని చెప్పారు. తాను లాయర్ అవ్వాలనుకున్నానని, కానీ రాజకీయ నాయకుడిని అయ్యానని వెంకయ్య తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో తాను జైలుకు వెళ్లానని... అదే తన జీవితాన్ని మార్చేసిందని చెప్పారు. మాతృభాషను, మాతృభూమిని మర్చిపోయేవాడు మనిషే కాదని అన్నారు. ప్రతి వ్యక్తి మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాని సూచించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588